27-09Pg1exHMNWJQEBPRCKLT.qxd OK:27-09Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:20 AM Page 1

Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ • వైజాగ్ • గోపాలపట్నం • విజయనగరం • అనకాపల్లి
గాజువాక • శ్రీకాకుళం • కాకినాడ • భీమవరం • అమలాపురం
రాజమహేంద్రవరం • గుంటూరు • ఒంగోలు • నరసారావుపేట
అనంతపురం • కర్నూలు • కడప • సూళ్లూరుపేట • గూడూరు
నెల్లూరు • చిత్తూరు • తిరుపతి • తుని
హైదరాబాద్ - సోమాజిగూడ • దిల్‌సుఖ్‌నగర్ • కూకట్‌పల్లి • చందానగర్
సుచిత్రా సర్కిల్ • సికింద్రాబాద్ • నిజామాబాద్ • ఖమ్మం
వరంగల్ • మిర్యాలగూడ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

27-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 237 పేజీలు: 16 వెల: 6.50




మరెక్కడ ఊహించలేనంత తక్కువ తరుగు!
Bracelets
V.A. 3%
8%
8%
8%
8%
8%
10%
11%
V.A. 9%
9.5%
10%
12%
14%
Oddiyanam
Haaram
10%
Bangles
7%
8%
8%
8.5%
9%
9%
9%
9%
12%
11%
11%
11%
9%
Bangles
Ring
Haaram
Jhumkas
Necklace
Drops
5.5%
5.5%
8%
8%
Blackbeads
10%
10%
10%
12%
12%
12%
Jhumkas
Haaram
Jhumkas
Haaram
12%
12%
Pendants
8%
11%
ఇండియాలోనే
అతి తక్కువ ధరకు
వజ్రాభరణాలు
రూ. 54000 / క్యారెట్
1 Carat = 200 Milligrams
ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!
నాణ్యత సర్టిఫికెట్ | E-F కలర్‌గ్రేడ్ & VVS క్లారిటి | ఎక్స్ఛేంజ్ పాలసి
తరుగు V.A.
10%
ఇలాంటి వందలాది బ్లాక్ బీడ్స్ డిజైన్లు, కేవలం 10% తరుగుకే మా వద్ద లభిస్తాయి.
Lalithaa
www.lalithaajewellery.com
PLEASE WATCH MY VIDEOS
@M.KIRANKUMAR_TELUGU
MY PERSONAL INSTAGRAM PAGE
విజయవాడ • వైజాగ్ • గోపాలపట్నం • విజయనగరం • అనకాపల్లి • గాజువాక • శ్రీకాకుళం
భీమవరం • అమలాపురం • రాజమహేంద్రవరం • గుంటూరు • ఒంగోలు • నరసారావుపేట
కర్నూలు • కడప • సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • చిత్తూరు • తిరుపతి • తుని
కాకినాడ • అనంతపురం
లక్షలాది డిజైన్లు! | 100% HUID
Customer Care: 90 99 999 916
VIRAL VIDEO
2.5+M
VIEWS

27-09Pg3exHMNWJQEKV.qxd:27-09Pg3exHMNWJQEKV.qxd 1/1/02 7:33 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
fb.com/vaartha Digital
Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
27-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 237 పేజీలు: 16 వెల: 6.50

మరో ఐదు రోజులు వర్షసూచన
అసెంబ్లీలో ఎఐ ఆధారిత హాజరు నమోదు 7లో

## ఎస్కేయులో అక్రమాలపై విచారణ కమిటీ



అసెంబ్లీలో మంత్రి లోకేష్ వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్కేయూలో అక్రమాలపై విచారణ కమిటీ వేశామని మంత్రి లోకేష్ వెల్లడించారు. శుక్రవారం ఎపి శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నిధుల దుర్వినియోగంపై ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు ప్రశ్నించారు. 2019 24 మధ్య యూనివర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారని మండిపడ్డారు. ఎవరైనా ప్రశ్నిస్తే ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ బెదిరించేవారని తెలిపారు. రోస్టర్ విధానం పాటించకుండా 25పోస్టులు భర్తీ చేశారని తెలియజేశారు.గతంలో కుసుమ కుమారి హయాంలో అక్రమ నియామకాలు చేశారని ఆరోపించారు. రిజర్వేషన్లు పాటించని కారణంగా ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగిందనన్నారు. కూటమి ప్రభుత్వంలో సమర్థులకు వీసీ బాధ్యతలు అప్పగించారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కోరారు. ఎస్కేయూలో నియామకాల విషయంలో కనీస నిబంధనలు పాటించలేదని ఎమ్మెల్యే పల్లె సింధూర తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పడిపోయిన ప్రమాణాలు పెంచటం కోసం ఏమైనా చర్యలు తీసుకున్నారా ఎమ్మెల్యే ప్రశ్నించారు.

అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఎస్కేయూలో అక్రమాలపై ఫిర్యాదులు వచ్చాయని దీనిపై విచారణ కమిటీ వేశామని, నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎస్కేయూలో నిన్న ఓ విద్యార్థి ఫిట్స్ వచ్చి చనిపోయారని, కానీ దాన్ని రాజకీయం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో తరగతులకు ఆటంకం కలిగించటం సరికాదన్నారు. అందరం కలిసికట్టుగా ఉన్నత విద్యను బాగు చేసుకోవాలనదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీని ప్రపంచంలో టాప్ 100లో తీర్చి దిద్దాలనేది సీఎం >>7

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

గత 15 నెలల్లో 4,71,574 మందికి ఉపాధికల్పన

మెగా డిఎస్సీ ద్వారా 15941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాలు

యేడాదిలో గత ప్రభుత్వం కంటే మూడురెట్లు అదనంగా పెట్టుబడులు

6 బిలియన్ డాలర్ల వ్యయంతో గూగుల్ డేటా సెంటర్



అసెంబ్లీలోన సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల్లో కాలంలో 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కలిపి మొత్తంగా ఈ ఉద్యోగాలు కల్పించామని, 20 లక్షల ఉద్యోగాల కల్పన సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో ఏడాదిన్నర తమ ప్రభుత్వ పాలనలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కల్పించిన ఉద్యోగాల వివరాలతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా 15941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో మొత్తంగా కలిపి 9093, పోలీస్ శాఖలో 6100 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు,డెవలప్మెంట్ జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి ఉద్యోగాలు వచ్చాయి. వర్క్ ఫ్రం హోం ద్వారా 5500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. మొత్తంగా ప్రైవేట్ రంగంలో మొత్తంగా 3,48,891 మందికి ఉద్యోగాలు కల్పించినట్టు చెప్పిన చంద్రబాబు. ప్రైవేట్ సెక్టారులో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఐటీ, ఎంఎంస్ఎంఈలు, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో మొత్తం 3.48 లక్షల కల్పించాం. తాము కల్పించిన ఉద్యోగాల వివరాలను కూడా పూర్తిగా ఆన్ లైన్లో అందుబాటులో ఉంచుతాం. ఎవరు ఎక్కడ, ఎప్పుడు ఉద్యోగం పొందారు, ఏ జాబ్ చేస్తున్నారు అనే సమస్త వివరాలను పోర్టల్ ద్వారా కూడా వెల్లడిస్తాం. గత పాలకులు ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే 10 రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాలు జరిగాయి. తద్వారా రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 6.29 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే గత ప్రభుత్వం సాధించిన దానికంటే మూడు రెట్ల మేర పెట్టుబడులు సాధించాం. 125 ప్రాజెక్టుల్లో రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ, భారత్ పెట్రోలియం, ఎల్జీ, ఐబీఎం, టీసీఎస్, గూగుల్, ఎన్టీపీసీ, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆటోమొబైల్ రంగంలో కియాలాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఏపీలో కార్లు ఉత్పత్తి చేస్తోంది. 2014 19 మధ్య కియా కార్లను ఉత్పత్తి చేయటంతో పాటు ఓ మోడల్ టౌన్ షిప్ ను కూడా అభివృద్ధి చేసింది. ఇసుజు, హీరోమోటార్స్ లాంటి సంస్థలు కూడా టీడీపీ హయాంలోనే ఏపీకి వచ్చాయి. గత పాలకులు కియా మోటార్స్ అనుబంధ పరిశ్రమలు ఏపీకి వస్తే వాటిని వేధించి పెట్టుబడులు పెట్టకుండా ఇతర రాష్ట్రాలకు పారిపోయేలా చేశారు. జాకీ సంస్థను కూడా రాష్ట్రం నుంచి తరిమేశారు. 201924 మధ్య పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వాతావరణం లేకుండా పోయింది. పీపీఏలు రద్దు చేశారు. గత ప్రభుత్వ వైఖరి దేశ ప్రతిష్ట దెబ్బతింది. ఇదే విషయాన్ని నాడు కేంద్ర ప్రభుత్వం కూడా చెప్పింది.పీపీఏల రద్దు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కేంద్రం చెప్పినా నాటి పాలకులు >>7

## ట్రంప్ మరో సుంకాల బాంబు!

# ఔషధాలపై 100శాతం టారిఫ్

అక్టోబరు 1 నుంచి అమలులోకి

భారత్ ఫార్మా రంగంపై దెబ్బ



**వాషింగ్టన్, సెప్టెంబరు 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. వ్యాపారులు తొలుత విధించిన సుంకాలకు అలవాటు పడతున్న క్రమంలోనే ట్రంప్ కొత్త సుంకాలతో అలజడి సృష్టిస్తున్నారు. అక్టోబర్ 1నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే అన్ని బ్రాండెడ్ లేదా పేటెంట్ ఉన్న ఔషధాలపై 100 శాతం టారిఫ్ విధించనున్నట్లు ఆయన ప్రకటించారు. ట్రంప్ నిర్ణయం భారతీయ కంపెనీలపై తీవ్రమైన ప్రభావం చూపనుంది. అయితే అమెరికాలో తయారీ యూనిట్ల నిర్మాణం చేపట్టిన కంపెనీలకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ట్రంప్ స్పష్టం చేశారు. అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నీచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్' వేదికగా పేర్కొన్నారు.

జాతీయ భద్రతతో పాటు ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు.



## తీవ్ర అల్పపీడనంపై అప్రమత్తం

హోం మంత్రి అనిత

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాత వార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో వాయుగుండంగా బలపడి అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఎటువంటి అత్యవసర పరిస్థితులపైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ వర్షాలు కురుస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. >>7

# రాష్ట్రంలో రైతుల పరిస్థితి వర్ణనాతీతం

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ఆంధ్రరత్న భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

మెడలో ఉల్లిపాయల దండతో రైతులకు న్యాయం చేయాలని డిమాండ్




ట్రాక్టర్‌పై అసెంబ్లీలో చంద్రబాబును కలిసేందుకు మెడలో ఉల్లి దండతో బయలుదేరిన షర్మిల


**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ఇబ్బందులు ఈ కూటమి ప్రభుత్వానికి పట్టడం లేదని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు, రైతుల సమస్యలు,ఉల్లిధరలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు ట్రాక్టర్‌లో ఉల్లిపాయల దండలు ధరించి బయలు షర్మిల బయలు దేరారు. అయితే ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు.ముఖ్యమంత్రిని కలిసేందుకు అవకాశం ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని షర్మిల స్పష్టం చేసారు. ఆంధ్రరత్న భవనం వద్ద షర్మిల బైఠాయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడలో ఉల్లిపాయల దండతో రైతులను న్యాయం చేయాలని డిమాండ్.రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర లేక ప్రాణాలు తీసుకుంటున్నారు.రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో ఉండటం సిగ్గుచేటు, యూరియా వాడితే క్యాన్సర్ వస్తే మరి మీరు పోసే లిక్కర్‌తో క్యాన్సర్ రాదా వైఎస్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. ఒకప్పుడు ఆంధ్రలో రైతు రారాజు, కాంగ్రెస్ హయంలో వ్యవసాయం సువర్ణయుగంగా ఉందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి రాగానే తొలి సంతకం ఉచిత విద్యుత్ మీద చేసారన్నారు.రూ. 12 వందల కోట్లు బకాయిలు మాఫీ చేశారు. రైతులకు రుణమాఫీ చేశారు. రైతులను ఆదుకున్న ముఖ్యమంత్రి వైఎస్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయానికి సాయం లేదన్నారు. అన్ని సబ్సిడి పథకాలు ఎత్తివేశారన్నారు.చంద్రబాబు పాలనలో రైతు మరణాల్లో రాష్ట్రం 3వ స్థానంలో ఉందన్నారు. రైతుకి రాష్ట్రంలో బరోసా లేదన్నారు. పండిన పంటకు గిట్టుబాటు లేదన్నారు.సీఎం చంద్రబాబు రైతులను మోసం చేశారన్నారు. ఎన్నికల్లో పెద్ద పెద్ద మాటలు చెప్పారు. రైతును రాజు అన్నారు. రైతును సుభిక్షంగా చూసుకుంటాం అన్నారు. మద్దతు ధర లేకపోతే గిట్టుబాటు ధర కల్పిస్తాం అంటారు. చెప్పిన మాటలకు చంద్రబాబు చేతలకు సంబంధం లేదని షర్మిల విమర్శించారు. ధరలేక రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. టమాటా ధర రెండు రూపాయలా?,ఉల్లికి ధర క్వింటాలు 50రూపాయలు ఇస్తారా? రాష్ట్రంలో ఏ పంటకు >>7

## జిఎస్టీ సంస్కరణలతో రూ.8వేల కోట్ల లబ్ధి

ఆర్థిక మంత్రి పయ్యావుల



**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాత వార్త ప్రతినిధి:** నూతనంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి చేకూరిందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. జీఎస్టీ సవరణ బిల్లును ఆయన శాసనసభలో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీఎస్టీ వంటి విప్లవాత్మక మార్పు ప్రపంచంలోనే ఎక్కడా జరగలేదని తెలిపారు. ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని పేర్కొన్నారు. జీఎస్టీ లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా >>7




తిరుమల కల్తీనెయ్యి కేసు

# హైకోర్టు ఆదేశాలపై త్రిసభ్య ధర్మాసనం స్టే

సిట్ దర్యాప్తు ఏమైందని ప్రశ్న

**తిరుమల,సెప్టెంబరు26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని లడ్డూలకు కల్తీనెయ్యిసరఫరా కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాజీ పిఎ చిన్నప్పకు శుక్రవారం సుప్రీంకోర్టు త్రిసభ్యధర్మాసనం నోటీసులు జారీచేసింది. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై ఊరట లభించలేదు. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సిబిఐ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఏపి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై త్రిసభ్యధర్మాసనం స్టే ఇచ్చింది. ఈ కేసులో సిట్ దర్యాప్తు ఏమైందనే కోణంలో ప్రశ్నించింది. సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తిరుమల లడ్డూ దర్యాప్తు కేసులో సిట్ వేరొక అధికారికి అధికారాలు బదలాయించడం సరికాదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీచేసింది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితులుగా ఉన్న పోమిల్‌జైన్, విపిన్‌జైన్,అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలకు బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే. అయితే తాజాగా సుప్రీం త్రిసభ్య ధర్మాసనం నోటీసులు జారీచేయడం సంచలనంగా మారింది. మరీ రానున్నరోజుల్లో దేవదేవునికి మోసం చేసిన వారి పరిస్థితి ఏమిటనేది తేలిపోనుంది.

**ఇప్పటికే ఆధారాలు సమర్పించిన సిట్ :** భక్తులు పవిత్రంగా భావించే లడ్డూ >>7

## 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో మరింత ముందుకు

మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ,సెప్టెంబరు 26.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రంగంలో సంస్కరణలు తీసుకుని వచ్చిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.నాలా యాక్ట్ రద్దు బిల్లుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శుక్రవారం చర్చించారు. నాలా యాక్ట్ రద్దు అవసరాన్ని రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. భూమి అభివృద్ధికి ఇప్పటికే వివిధ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థల సంబంధిత చట్టాలతో నియంత్రణ సాధ్యమని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. నాలా యాక్ట్ కారణంగా ఎవరైనా >>7

## నాలా చట్టం రద్దు

ఏడు బిల్లులకు కౌన్సిల్ ఆమోదం

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** నాలా చట్టం రద్దు చేస్తూ ఏపీ శాసనసభ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన బిల్లును రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది. నాలా చట్టం వల్ల స్థానికంగా ఇబ్బందులు వస్తున్నాయని,భూ మార్పిడి చాలా ఇబ్బంది అవుతోందని మంత్రి తెలిపారు. దీనివల్ల పరిశ్రమల స్థాపన, స్థిరాస్థి రంగం అభివృద్ధికి ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అందుకే చట్టాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని సభకు వివరించారు.శాసనసభలో ఆమోదం పొందిన 7 బిల్లులకు మండలి ఆమోదముద్ర వేసింది. సంబంధిత శాఖల మంత్రులు సభలో బిల్లులను ప్రవేశపెట్టి వాటిని ఆమోదించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ సవరణ బిల్లు 2025కు శాసనమండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం సవరణ బిల్లు 2025, >>7

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజాప్రయోజన ప్రకటన
fssai
Eat Right India
ఆహార పరిరక్షణ, ప్రమాణాల అమలు విభాగం
బెల్లం తయారీలో హైడ్రోస్‌ను అధిక మోతాదులో వాడే వారికి చట్టపరమైన హెచ్చరిక
కమర్షియల్‌గా కృత్రిమ రంగులతో బెల్లం తయారుచేసే వారిలో కొందరు బెల్లం బంగారం రంగు రావడానికి హైడ్రోస్, రంగులను అధిక మోతాదులో వాడుతున్నారు. కొంతమంది బెల్లం తయారీలో పంచదారను కలిపి తయారు చేస్తున్నారు.
ఇలా చేయడం చట్టరీత్యా నేరం


నియమాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసిన వారికి ఆహార పరిరక్షణ, ప్రమాణాల చట్టం-2006, సెక్షన్ 59 ప్రకారం మూడేళ్ళ వరకు కఠిన కారాగార శిక్ష, రూ. లక్ష వరకు జరిమానా విధిస్తారు. యావత్తు బెల్లం తయారీదారులు, రైతులు, కమీషన్ ఏజెంట్లు, అమ్మకందారులు, నిల్వదారులు, రవాణాదారులు అంతా తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్‌లు పొందాలి. లేని పక్షంలో ఆహార పరిరక్షణ ప్రమాణాల చట్టం-2006, సెక్షన్ 63 ప్రకారం రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తారు
సలహాలు, ఫిర్యాదుల కోసం సంప్రదించండి
సంచాలకులు 08645 241 0295
జాయింట్ ఫుడ్ కంట్రోలర్ 94403 79755
జారీ చేసినవారు : ఆహారభద్రత కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

27 -9 pg4.qxd OK:27 -9 pg4.qxd 1/1/02 7:18 AM Page 1



వార్త

చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.

-జి.ముర్రే

# స్వదేశీ ఉద్యమ సంకేతం!


స్వాతంత్ర్యోద్యమ సమరంలో విదేశీ వస్త్రల బహిష్కరణకు ఉద్యమకారులు ఎంతగా ఉత్సాహంలో నడుంకట్టారో,ఇప్పుడు విదేశీ తయారీ వస్తువులను మించి స్వదేశీ తయారీని ఆహ్వానించాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్రమోడీ పదేపదే నొక్కి చెబుతున్నారు.అప్పటిలోలా బహిష్కరణ వంటి ఘాటైన పదాలను కాకుండా మన ఉత్పత్తులే మనకు శ్రీరామరక్ష అనే ధోరణిలో తన స్వీయ అభిప్రాయాన్ని భారతీయులకు నచ్చచెబుతున్నట్లుగా ప్రస్తావిస్తున్నారు. ఈపరిస్థితి భారత దేశానికి ఎందుకు అవసరమయ్యిందో అందరికీ తెలిసిందే. విదేశాల నుంచి భారత్‌కు దిగుమతి చేసుకుంటున్న వస్తువుల విషయంలో అమెరికా భిన్న వైఖరి అవలంబిస్తూ విద్వేష భావాలను వెళ్లగక్కుతున్న పరిస్థితులే అందుకు కారణం. నరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి భారతీయులకు అనేక సందర్భాల్లో, వివిధ విషయాల్లో ఎలా ఉండాలో చెబుతూనే ఉన్నారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, స్వచ్ఛభారత్ వంటి అనేక నిర్మాణాత్మక పథకాలను ప్రవేశపెట్టారు. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం కింద చిప్‌ల నుంచి షిప్‌ల వరకు మనమే రూపకల్పన చేసుకోవాలని ప్రధాని భారతీయులను ప్రోత్సహిస్తున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దాదిగా తొలినాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన విధానాలను సైతం ప్రస్తుత కాలమాన పరిస్థితులకుఅనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. దేశ రక్షణ వ్యవస్థకు సంబంధించి అన్ని ఆయుధాల విడిభాగాల మీద 'మేక్ ఇన్ ఇండియా' ముద్ర ఉండేలా నిర్ణయించినట్లు ప్రధాని ఇటీవల సమావేశాల్లో చెప్తున్నారు. ఢిల్లీ గ్రేటర్ నోయిడాలో ఉత్తర్‌ప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ప్రారంభ సభలో మాట్లాడుతూ ప్రధాని ఇటీవల తలెత్తిన పరిస్థితుల రీత్యా స్వదేశీ తయారీపై బాగా దృష్టి సారించాల్సిన పరిస్థితులను వివరించారు. భారత సైనిక వ్యవస్థ దేశీయ ఆయుధాలనే కోరుకుంటోందని ఇతర దేశాల ఆయుధ బేహారులపై ఆధారపడరాదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఉత్తరప్రదేశ్‌లో కేవలం రక్షణఉత్పత్తుల కోసం ప్రత్యేక కారిడార్‌నే ఏర్పాటు చేస్తున్నట్లు, రష్యా భాగస్వామ్యంలో యుపిలోనే ఏకె 203 రైఫిళ్లనుతయారు చేస్తున్నట్లు వివరించారు. దేశంలో 55 శాతం మొబైల్ ఫోన్లను ఉత్తరప్రదేశ్‌లోనే తయారు చేయనున్నట్లు వెల్లడించారు. మొబైళ్ల తయారీలో భారతదేశం ప్రపంచంలోనే ద్వితీయ స్థానంలో ఉండడం గర్వకారణమని ప్రధాని వివరిస్తున్నారు. కొత్తగా తెచ్చిన జిఎస్టీ సంస్కరణలతో స్వదేశీ వస్తువులకు, ఆటోమేటిక్, రవాణా వాహనాలపై సైతం పన్నులు తగ్గినందున ఇక్కడ సమకూర్చుకునేందుకు భారతీయులు ముందుకొస్తున్నారన్నారు. భారత్ స్వయం సమృద్ధిని సాధించాల్సిన ఆవశ్యకత ఉందని, ఇతర దేశాలపై ఆధారపడడం తగదని, దానిని తగ్గించుకోవాలని చూస్తోందన్నది ప్రభుత్వ సంకల్పం.అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వాచాలత,సుంకాల వడ్డింపు తర్వాత భారత్ మరింత దృఢనిశ్చయంతోఉంది.బ్రహ్మోస్ క్షిపణుల తయారీకి ఇప్పుడు భారత్‌పెట్టింది పేరు.సొంత అణ్వాయుధాలతో పాటు, ఆయుధ సంపత్తి కలిగి ఉండ డంలో భారత్ ముందంజలో ఉంది. గత 11ఏళ్లుగా 'మేకిన్ ఇండియా' కార్యక్రమం సాగుతోంది. దేశీయ కంపెనీలను ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తెచ్చిన పథకంగాఘనత కెక్కింది.అయినా ఎందుకో ఈపథకం కింద ప్రారంభించిన ఎన్నోరంగాల స్టార్టప్‌లు ప్రస్తుతం మూసివేతకు గురైనట్లు కొన్ని గణాంకాలు చెబుతున్నాయి. స్వదేశీ మంత్రం దేశ స్వాతంత్ర్యానికి శక్తినిచ్చి ముందుకు నడిపించినట్లే తాజా పరిస్థితులు భారతదేశ శ్రేయస్సుకు ఆలవాలమవుతాయని ప్రధాని ఆదినుంచి చెబుతూనే ఉన్నారు. ట్రంప్ సుంకాల తాకిడి తర్వాత ఈనినాదం మరింత దద్దరిల్లిపోయింది. 11ఏళ్లుగా కొద్దోగొప్పగానో సాగుతున్న మేక్ ఇన్‌ఇండియా ప్రయత్నాలు ఈసారైనా మరింత ముందుకు సాగిపోతాయని ఆశిద్దాం.ప్రస్తుతం తెలిసోతెలియకో విదేశీవస్తువులు మన దైనందిన జీవితంలో భాగమయ్యాయి. కాని ఇక పైనైనా స్వదేశీతయారీ వస్తువుల వినియోగం అవసరమన్న విషయం విస్తృత ప్రాచుర్యంలోకి వినిమయంలోకి రావాలి.ఇకపై భారతీయులంతా దేశంలోతయారైన వస్తువులనే వినియోగించాలి. కొనుగోలు చేయాలి. ప్రతిదుకాణమూ స్వదేశీ వస్తువులనే అలంకరించాలి.స్వదేశీవస్తువులనే కొంటానని గర్వంగా ప్రతినపూనాలని ప్రధాని కోరుతున్నారు.ఈమేరకు అన్ని సందర్భాల్లోనూ విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ఆ మేరకు తయారీ రంగం అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తిచేశారు.ఇతర దేశాలపై ఆధారపడడమన్నది భారత్‌కు అతిపెద్దశత్రువని ఆనాడే ప్రధాని చెప్పారు.140 కోట్లమంది ప్రజల భావితవ్యాన్ని విదేశీ శక్తులపాలు చేయబోమని ఎంతో ఆత్మనిర్భరతతో ప్రకటించారు. 2014 సెప్టెంబరు 25న పెద్దఎత్తున ప్రచారంలోకి వచ్చిన'మేకిన్ ఇండియా' మళ్లీ స్వదేశీ వస్తు తయారీ ఉద్యమానికి పునరంకితం కావడం ఆహ్వానించదగినదే. ఈదేశానికి అవసరం కూడా.ఏడున్నర దశాబ్దాలుగా నెరవేరని ఆశయంకొత్త సంకల్పంతో ముందుకుసాగడం ఎంతోఅవసరం. తయారీ రంగంలోయేటా 12-14శాతం వృద్ధిరేటు,2022 నాటికి జిడిపిలో తయారీరంగం వాటాను 25 శాతానికి పెంచడమనే లక్ష్యంతో తొలిఅడుగులు వేసినాపూర్తి లక్ష్య సాధన జరుగలేదు. ఆనాటికి కనీసం 10కోట్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని కేంద్రప్రభుత్వం అంచనా వేసింది. కానీ ఇప్పుడదే లక్ష్యంతో మేకిన్ ఇండియా పునఃసంకల్పంతో పరుగులుపెట్టాలని జాతిజనులందరూ కోరుకుంటున్నారు.

ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.



ఐ.జాన్సన్

ఎవరైనా మనకు ఇచ్చేది తాత్కాలికమైనది. కృషితో సంపాదించుకునేది శాశ్వతమైనది.



మహాత్మా గాంధీ

# తెలుగుపై ఆర్భాటాలే కానీ ఆచరణేది?

**స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే కాదు అంతకుముందు బ్రిటిష్ కాలంలో కూడా సివిల్ సర్వీస్ అధికారులకు, వారు పనిచేసే ప్రాం తాల్లోని స్థానిక భాష కొంతవరకు వచ్చి ఉండాలని నిబం ధనలను విధించారు. ఆ నిర్ణయం మేరకు 1816లో భారత్ లో అడుగుపెట్టిన సివిల్ సర్వీస్ ఉద్యోగి చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమే కాదు ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. అలాగే మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ తెలుగుకు పుట్టినిల్లు అయిన ఉభయ రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, అవశ్యకత గురించిపెద్దలు పదేపదే చెబుతుంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదని తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడంతో విద్యారూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఇప్పటికే ఎన్నో భాషలు కనుమరుగయ్యాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి అంత ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్సీ, ఉర్దూ,పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రభావాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమవాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే ఇవి. అందులో మరో వాదనకు తావులేదు. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించిఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు ఎవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారిందనే మాట వాస్తవం కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అని పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులిడాల్సిందే. కానీ మాతృభాషపై అభిమానం పెంచుకోవడం, ప్రోత్సహించడం తప్పుకాదు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లోనే మమ్మీడాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థలు దాదాపు మూతపడ్డాయనేచెప్పొచ్చు. అక్కడక్కడ కొద్దిగా మిగిలి ఉన్నా అవికూడా కనుమరుగయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారినిప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు భాష దేశంలోనే ఒక విశిష్ట గుర్తింపు పొందింది. తమిళ, కన్నడ, మలయాళం వంటి వాడుకలో ఉన్న ఇరవైఆరు ద్రవిడ భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలేలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఐరోపాలో గ్రీక్, లాటిన్, భారత్‌లో సంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగే ఉంది. కానీ ఎన్నోదేశాలు తమ మాతృభాషలోనే విద్యాబోధనవైపు అడుగులు వేస్తూ ఆయా భాషల ఉనికిని కాపాడుకోవడమే కాదు ప్రోత్సహించి ఉన్నత స్థానంలో ఉంచేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. జపాన్, సింగపూర్, కాంబోడియా,వియత్నాం, థాయిలాండ్, మలేసియా తదితర దేశాల్లోవిద్యాబోధన పాఠశాలల స్థాయిలోనే మాతృభాషలో జరుగుతుంది. జింబాబ్వే తదితర ఆఫ్రికా దేశాలు పాఠశాల విద్యను మాతృభాషకే పరిమితం చేస్తున్నాయి. ఇక రష్యా, ఫ్రాన్స్,చైనా తదితర దేశాధ్యక్షులు ఆంగ్లభాషలో సరైన పరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో

ఒక్క మాట

తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగులో తమభావాలను స్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడడం, నామోషీగా భావించే రోజులు దాపురించాయి. ఇంకొకపక్క తెలుగు అమలుకు ఎన్నోచట్టాలు చేశారు. మరె న్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అమలుకు నోచుకోవడం లేదు. పేరుకు అధికారభాష సంఘాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు అధికార భాషాసంఘాలు ఏర్పడ్డాయి. ఏదో నామ మాత్రపు అధికారాలు కూడా ఆసంఘాలకు లేకుండాచేశారు. గతంలో పనిచేసిన అధికార భాషసంఘం అధ్యక్షులు జిల్లా ల్లో పర్యటించి ఏమేరకు అమలు చేస్తున్నారో, చేయకపోతే ఎందుకు చేయలేదంటూ సమీక్షలు, సమావేశాలు పెట్టి సంబంధిత అధికారులకు నోటీసులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అవి అలంకారప్రాయంగా తయారయ్యాయి. ఇంతటి సుదీర్ఘచరిత్ర కలిగిన తెలుగును 1966 మే 14న ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో అధికార భాషగా గుర్తించారు. పరిపాలనకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలు, ఫైళ్లు అన్నీ తెలుగులో ఉండాలని నిర్దేశించారు. ప్రాథమిక స్థాయి నుండి తెలుగు బోధనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. కానీ అన్ని పక్కన పెట్టి ఇప్పుడు ఇంగ్లీషుకు అగ్రపీఠం వేస్తున్నారు. ఒకటో తరగతే కాదు,అంతకుముందు రెండేళ్లనుండి ప్రారంభమయ్యే విద్యాభ్యాసంలో నర్సరీ,ఎల్‌కేజి అంటూ ఇంగ్లీషులోనే మొదలు పెడుతున్నారు. జీవిత సారాంశాన్ని వడబోసి రచించిన, సుమతీ, వేమన, దాశరథి, ధర్మపురి లక్ష్మీనర్సింహా లాంటి శతకాలు కనుమరుగైపోతున్నాయి. తెలుగుకు ఆదరణ తగ్గిపోతుందని తెలుగుభాషాభిమానులు పడే ఆవేదన అర్థం చేసుకునేవారే లేకుండాపోయారు. ఇదంతా ఒక ఎత్తైతే ఉభయ రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్ననిర్లక్ష్యం, అశ్రద్ధ సామాన్యులను సైతం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. గతంలో ఒకసారి పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. నేరాల్లో చార్జ్‌షీట్ పకడ్బందీగా తయారుచేసి న్యాయస్థానాల్లో దాఖలు చేయకపోవడం వల్ల కేసులు వీగిపోతున్నాయనే వాదనలు అప్పట్లో బాగా వినిపించాయి. దీనిపై ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ సమగ్ర అధ్యయనం చేసేందుకు క్షేత్రస్థాయిలో ఐదారువేల మందికిపైగా కింది స్థాయి పోలీసు ఉద్యోగులను కలుసుకొని సమాచారాన్ని సేకరించింది. ఆంగ్లభాష అంతగా రాని టైపిస్టులతో అభియోగ పత్రాన్ని తయారు చేయిస్తున్న విషయం ఆ అధ్యయనంలో వెలుగు చూసింది. తాను చెప్పదలుచుకున్నది పూర్తిగా, స్పష్టంగా, వివరంగా బాధితులు తెలుగులో చెప్తున్న విషయాలు ఆంగ్లంలోకి తర్జుమా చేయడంలో అంతగా ప్రావీణ్యత లేని కిందిస్థాయి ఉద్యోగులు తర్జుమా చేయడంలో చాలా మారిపోతున్నాయి. బాధితుల్లో చాలా వరకు ఆంగ్లభాష పరిజ్ఞానం లేకపోవడంతో చార్జ్‌షీట్‌లో ఏమిరాశారో తెలియకుండాపోయి కేసులు వీగిపోతున్నాయి. కంప్యూటర్లు వచ్చిన తరువాత మరింత సులభమైపోయింది. ఇది పోలీసు శాఖకు సంబంధించిన ఉదాహరణ మాత్రమే. ప్రజలతో నేరుగా సంబంధాలుండే రెవెన్యూ, మున్సిపల్, రవాణా వైద్యఆరోగ్యం తదితర అన్ని శాఖల్లోనూ ఇవే ఇబ్బందులు సామాన్యులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే ఎందరో బీదాబిక్కీలకే కాదు మధ్యతరగతి వర్గాలకు కూడా ఎంతోమేలు జరుగుతుంది. ఇది పాలకులకు తెలియంది కాదు.దేశంలో ఎన్నో రాష్ట్రాల్లో కిందిస్థాయి పోలీసు అధికారులతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లోతమ ఉత్తరప్రత్యుత్తరాలను ఆయా స్థానిక భాషల్లోనే జరుపుకుంటున్నారు. తెలుగురాష్ట్రాల్లో అమలు చేయాలంటే పెద్ద కష్టం కాదు. కొత్త చట్టం కూడా చేయాల్సిన పనిలేదు. ఇటీవల కాలంలో కొన్ని జిల్లాల్లో న్యాయాధికారులు తెలుగులో కూడా తీర్పులిస్తున్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పులను దేశంలోని ఆయా భాషల్లోకి తర్జుమా చేసి అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే కాదు అంతకుముందు బ్రిటిష్ కాలంలో కూడా సివిల్ సర్వీస్ అధికారులకు, వారు పనిచేసే ప్రాంతాల్లోని స్థానిక భాష కొంతవరకు వచ్చి ఉండాలని నిబంధనలను విధించారు. ఆ నిర్ణయం మేరకు 1816లో భారత్‌లో అడుగుపెట్టిన సివిల్ సర్వీస్ ఉద్యోగి చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమే కాదు ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. అలాగే మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ తెలుగుకు పుట్టినిల్లు అయిన ఉభయ రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం

# హెచ్-1బి కొత్త విధానంతో ప్రతికూల ప్రభావం?

రామ కిష్టయ్య సంగన భట్ల

అమెరికాలో ఉన్నత నైపుణ్యాలు కలిగిన విదేశీ ఉద్యోగులను నియమించడానికి ఉపయోగించే ప్రధాన వీసా పథకం హెచ్-1బీ. 1990లో యూఎస్ కాంగ్రెస్ ఆమోదించిన ఇమ్మిగ్రేషన్ యాక్ట్ ద్వారా ఈ వీసా ప్రవేశపెట్టబడింది. అప్పటి నుండి ఇది అమెరికా టెక్నాలజీ, ఇంజినీరింగ్,వైద్య, పరిశోధన రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతంప్రతి సంవత్సరం 85,000 హెచ్-1బీ వీసాలను జారీ చేస్తున్నారు. అందులో 65,000 సాధారణ కేటగిరీకి, 20,000 అమెరికా విశ్వవిద్యాలయాల్లో మాస్టర్స్ డిగ్రీ లేదా అంతకంటే పైచదువులు పూర్తిచేసిన వారికి కేటాయిస్తారు. గణాంకాల ప్రకారం ఈవీసాలలో దాదాపు 70శాతం వరకు భారతీయులకే లభిస్తున్నాయి. ఉదాహరణకు, 2022లో జారీ చేసిన మొత్తం హెచ్-1బీ వీసాలలో 72.6 భారతీయులే. 2019లో జారీ చేసిన 188,123 హెచ్-1బీ వీసాలలో 131,549 భారతీయులే పొందారు. ఈ సంఖ్యలు భారతీయ ఐటీ ప్రతిభ ప్రపంచ వ్యాప్తంగా ఎంత ప్రాధాన్యం పొందిందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ వంటి ఐటీ సంస్థలు వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లను అమెరికాలోని ప్రాజెక్టుల కోసం పంపుతున్నాయి.అయితే తాజాగా అమెరికా ప్రభుత్వం ప్రకటించిన కొత్త విధానం ఈ సమీకరణాన్ని పూర్తిగా మార్చే అవకాశం ఉంది. కొత్త మార్పుల ప్రకారం లాటరీ విధానానికి బదులు నైపుణ్యాలు,జీతస్థాయి ఆధారంగా వీసాలను కేటాయించనున్నారు. అంటే, ఎక్కువ జీతం ఇచ్చే ఉద్యోగదారులకు ప్రాధాన్యం లభిస్తుంది.దీనివల్ల తక్కువ జీతాలతో భారతీయులను నియమించే ఔట్‌సోర్సింగ్ కంపెనీలకు గట్టి దెబ్బ తగలవచ్చు. అలాగే వీసా గడువు పొడిగింపు కఠినతరం చేయడం, డాక్యుమెంటేషన్ ప్రక్రియను మరింత కఠినతరం చేయడం వంటి అంశాలు కూడా చేరాయి.ఈ మార్పులు భారతీయ ఐటీ రంగంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. భారతీయ ఐటీ సేవల నుండి అమెరికాకు వచ్చే ఆర్థికలాభం 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 150 బిలియన్ అమెరికన్ డాలర్లు. అమెరికాలో పనిచేస్తున్న భారతీయ ఐటీ నిపుణులు సుమారు 4.5 లక్షల మంది ఉన్నారని అంచనా. వీరి మీద వీసా పరిమితులు విధించడం వల్ల ఆర్థిక లావాదేవీలు మాత్రమే కాదు, వారి కుటుంబాల భవిష్యత్తు పైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది.గ్రీన్ కార్డ్ ప్రక్రియలో భారతీయులకు ఎదురయ్యే ప్రధాన సమస్యలు వేచి చూసే కాల వ్యవధి. ప్రస్తుతం గ్రీన్‌కార్డ్ కోసం సుమారు 10-15 సంవత్సరాలు వేచి ఉండాల్సివస్తోంది. దీనివల్ల భారతీయ కుటుంబాలు అనిశ్చితి, ఆందోళనలో మునిగి పోతున్నాయి.చాలామంది ఇతర దేశాలు కెనడా,ఆస్ట్రేలియా,యూరప్ దేశాలను ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు. భారత ప్రభుత్వం ఈ విషయంపై పలు మార్లు అమెరికా అధికారులతో చర్చలు జరిపింది. 2017లో ప్రధాని నరేంద్రమోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైనప్పుడు కూడా హెచ్-1బీ వీసా సమస్య ప్రస్తావనలోకి వచ్చింది. ఇటీవల ప్రధాని మోడీ-ప్రెసిడెంట్ జో బైడెన్ సమావేశాల్లో కూడా ఇదేఅంశం ప్రస్తావనలోకి వచ్చింది. అమెరికా వీసాపరిమితులు భారతీయ ఐటీరంగాన్ని మాత్రమే కాకుండా అమెరికా టెక్‌రంగాన్నే దెబ్బతీయవచ్చని భారత్ స్పష్టంగా చెబుతోంది.

# ప్రజావాక్కు



## నగరీకరణతో తడబడుతున్న నవీన సమాజం

నగరీకరణ అంటే గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు జనాభా తరలిపోవడం,నగరాల విస్తరణ జరగడం, ఆధునిక జీవనశైలులు ఏర్పడటాన్నిసూచిస్తుంది.ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, విద్యావైద్య సదుపాయాలు, ఆధునిక జీవన సౌకర్యాలు నగరాలవైపు ప్రజలను ఆకర్షించే ప్రధాన కారణాలు. అయితే వేగంగా జరుగుతున్న నగరీకరణ అనేక సమస్యలకు కారణమైంది. అధిక జనాభా ఒత్తిడి, స్లమ్‌లు, మౌలిక వసతులకొరత, ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం వంటి సమస్యలు పెరిగాయి.ఖర్చు జీవన విధానం పెరగడంతో న్యూ రిచ్ పీపుల్'లో కొత్త అలవాట్లు - లగ్జరీ షాపింగ్, వినోదం, రెస్టారెంట్ కల్చర్ విస్తరించాయి. దీని వలన పేద-ధనిక మధ్య అంతరం పెరుగుతోంది. గ్రామీణాభివృద్ధి, డీసెంట్రలైజేషన్, పర్యావరణ పరిరక్షణ, ప్రజల అవగాహనతోనే ఈ సవాళ్లను ఎదుర్కోవాలి.

- వెంకటరమణ, గిలకత్తుల

## విస్తరిస్తున్న కేన్సర్ ముప్పు

ప్రపంచవ్యాప్తంగా ప్రతిసంవత్సరం కోటికిపైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. భారతదేశంలో మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు, పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా ఉన్నాయి.అభివృద్ధి చెందిన దేశాలు ముందస్తు స్క్రీనింగ్, అత్యాధునిక పరిశోధనల ద్వారా ఈ మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. అయితే, భారతదేశంలో వైద్య సౌకర్యాలు, ఆంకాలజిస్టులు, ఆధునిక యంత్రాలు చాలాతక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ మహమ్మారిని ఎదుర్కోవడానికి ఒక సమగ్రవ్యూహం అవసరం. దీనిలో నివారణ, ముందస్తు గుర్తింపు, నాణ్యమైన చికిత్స, మానవ వనరుల పెంపు వంటి అంశాలు ఉండాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## దసరాకు బస్సు చార్జీలు పెంచరాదు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా స్పెషల్ అంటూ ఆకస్మాత్తుగా బస్సు చార్జీలు పెంచరాదు. గతంలో రాఖీ పౌర్ణమికి అధికచార్జీలు వసూలుచేసింది. దీంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. పేద, మధ్యతరగతి వారిపై ఆర్థికభారం పడే అవకాశంఉంది. కావున దీని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## దిగజారిపోతున్న నైతిక విలువలు

రెక్కలొచ్చాక ఎగిరిపోవడం తప్పుకాదు. కానీ,ఆరెక్కలకు ప్రాణం పోసిన కన్నవారిని మరచిపోవడం ముమ్మాటికీ తప్పే! వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఆదరించి, వారి సంరక్షణ కన్నబిడ్డలుతీసుకోవాలి. కాని, నేడు అలాజరగడం లేదు. కన్నబిడ్డలే తల్లిదండ్రులను వీధిపాలు చేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి. కొందరు వృద్ధాశ్రమంలో జీవనం కొనసాగిస్తున్నారు. అందుకే సమాజంలో నైతిక విలువలు,మానవతా విలువలు దిగజారిపోతున్నాయి.దాంతో కుటుంబసంబంధాలు బలహీనపడుతున్నాయి. ధనంవచ్చాక గతాన్ని మర్చిపోవడం,పెళ్ళికాగానే కన్నవారిని వదులుకోవడం మంచిదికాదు.తల్లిదండ్రులను సంరక్షించడం, వారి బాగోగులు చూసుకోవడం కొడుకుల విధి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## విదేశీ దిగుమతులను ఆపాలి

ఈమధ్య మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ విదేశీ వస్తువులను కొనకుండా స్వదేశంలో ఉత్పత్తి అవుతున్న వాటినే కోలుగోలు చేయాలని సందేశాలు ఇస్తున్నారు. స్వాతంత్ర్య సమరం కొనసాగుతున్నసమయంలో గాంధీగారు ఇలాగే సందేశాలను యివ్వగా రోడ్ల మధ్యలో కొన్న విదేశీవస్త్రాలు, ఇతర సామాగ్రిని రాసిగా పోసి తగులబెట్టారు. మోడి గారి ఉపదేశం కార్యాచరణం కావాలంటే ముందుగా విదేశీ వస్తుతులను దిగుమతి చేయడం ఆపాలి.ఆపకపోతే జనాలు వాటికోసమే ఎగబడికొంటారు. కారణం ఏమంటే అవి చవకగా చక్కని పనితనం కలిగి ఉంటాయి. ఎగుమతి దిగుమతులు లేకపోతే దేశాలు అభివృద్ధి పథంలోకి పయనించలేవు. సాధ్యమైనంత వరకు స్వదేశీ తయారీలకు అన్ని రకాలసదుపాయాలు కలుగజేసి ప్రోత్సాహం ఇస్తే చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రతీ మండలంలోనూ నెలకొల్పేందుకు పారిశ్రామిక వేత్తలు ఉత్సాహం చూపించగలరు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## నిధుల కేటాయింపులు జరపాలి

ట్రంప్ మనకు అవకాశము కల్పిస్తున్నారు స్వశక్తితో ఎదగడానికి స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేసుకోవడానికి తద్వారా ఆత్మనిర్భరత సాధించడానికి. ఇప్పుడు భారత్ చేయవలసింది ఏమిటి 8 వ ప్రణాళికలో అమలు చేసిన విధానాన్ని అమలు చేయడం ఇప్పుడు భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం. ప్రపంచం లోనే అత్యుత్తమైన టెక్నో క్రాట్లు భారత్‌లోనే ఉన్నారు కాబట్టి వారి సేవలను భవిష్య తారలను అంతే నిపుణులుగా తయారు చేసుకోవడానికి ఉపయోగించాలి.

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆర్థిక ప్రగతిలో పర్యాటక రంగం కీలకం



డాక్టర్ రామకృష్ణ బండారు

ప్రపంచంలో వ్యాపార రంగాలలో పర్యాటక రంగం ఒక ప్రత్యేకమైనది. పర్యాటక రంగం ద్వారా దేశాలమధ్య సామజిక సాంస్కృతిక సంబంధాలు ఏర్పడతాయి. ఒకప్పుడు పర్యాటక రంగాన్ని దేశాల మధ్య వారధిగా, దేశ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించే ఒక మార్గంగా 'వ్యాపారేతర'దృష్టితో చూసేవారు. కానీ గడచిన కొన్ని దశబ్దాలుగా పర్యాటక రంగాన్ని పక్క వ్యాపార దృక్పథంతో చుస్తున్నారు. తమ దేశ అభివృధికి దోహదం చేసే ఒక 'వ్యాపార సేవ' గా పరిగణించి పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రదేశాలను సుందరీకరించుతున్నారు. ముఖ్యంగా విదేశీ పర్యాటకులను ఆకర్షించుటే ధ్యేయంగా దేశీయవిధానాలను సైతం సరళీకరించుతున్నారు. కారణం, విదేశీ పర్యాటకులతో విలువైన విదేశీ ద్రవ్యం లభించడమే కాకుండా దేశాలకు ఆదాయ వనరుగా ఆర్థిక వ్యవస్థకు ఇంధనంగా మారడమే. ప్రపంచంలో కొన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు పూర్తిగా పర్యాటక రంగం ఆదాయం పైనే ఆధారపడి ఉన్నాయి. ఒకప్పుడు పర్యాటకం ఒక 'విలాసం' కాగా ఇప్పుడు ఇది ఒక 'నిత్యవసరం', ప్రజల జీవన స్థాయిలో వచ్చిన మార్పులే దీనికి కారణంగా చెప్పుకోవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో అయితే ఇది నిత్యకృత్యం. గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక రంగంలో నమోదవుతున్న వృద్ధే దీనికి నిదర్శనం. కరోనా ముందు, కరోనా తరువాత పర్యాటకరంగం ఆకాశమే హద్దుగా దూసుకుపోయింది.వరల్డ్ బ్యాంకు డేటా ప్రకారం, 1995సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకుల సంఖ్య 1.08 బిలియన్ కాగా 2019 సంవత్సరం నాటికి పర్యాటకుల సంఖ్య 2.4 బిలియన్ చేరుకుంది. ఇక ఆదాయ పరంగానుమిగిలిన సేవ రంగాలకంటే పర్యాటక రంగం ముందంజలో ఉన్నది. 1995 సం॥లో ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక ఆదాయం 427.57 బిలియన్ ఉంటే అది 2019 నాటికి 1.47 ట్రిలియన్‌కు చేరుకుంది. ప్రపంచ పర్యాటక మరియు ప్రయాణ మండలి 2020 గణాంకాల ప్రకారం, 1995లో ప్రపంచ 'స్థూల జాతీయోత్పత్తిలో' ట్రావెల్ అండ్ టూరిజం రంగం వాటా సుమారు 1.5 శాతం ఉండగా అది 2019 నాటికి ఆ సంఖ్య 10.3 శాతానికి చేరుకుంది. 2019 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 330 మిలియన్ల మందికి పర్యాటక రంగంలో ఉపాధి లభించింది. ప్రతీ పది మందిలో ఒకరు పర్యాటక రంగంలో ఉపాధి పొందుతున్న వారే. ప్రత్యక్ష ఉద్యోగ కల్పన కన్నా పరోక్ష ఉపాధి కల్పన ఈ రంగం ప్రత్యేకత. ఇక పెట్టుబడుల విషయానికి వస్తే 2010లో ఈ రంగంలో సుమారు 754. 6 బిలియన్ డాలర్ల పెట్టుబడుల ప్రవాహం జరిగితే అది 2019 నాటికి 1.1 ట్రిలియన్‌కు చేరుకుంది. ఇది మొత్తం ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల పెట్టుబడుల ప్రవాహంలో 4.5 శాతం.



ఈ గణాంకాలు చాలు పర్యాటక రంగం ప్రాముఖ్యతను ప్రపంచ స్థాయిలో అర్థం చేసుకోవడానికి. ఇక, మనదేశంలోను పర్యాటక రంగం చాలా కీలకమైనది. దేశ జిడిపిలో సుమారు 9 శాతం ఈ రంగం నుండే వస్తుంది. 2001 సంవత్సరంలో విదేశీ పర్యాటకుల రాక కేవలం 2.54 మిలియన్ ఉండగా అది 2019 కి 10.93 మిలియన్ కు చేరుకుంది. అదేవిధంగా, విదేశీ మారక ద్రవ్యం 2001లో 3,198 మిలియన్ ఉండగా అది 2019 కి సుమారు 30,058 మిలియన్‌కు చేరుకుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా ఈ రంగంలో ఎక్కువే. 2019 వరకు ఇలా దేశ ఆర్థిక వ్యవస్థకే కాక ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సైతం ఇంధనంలా దోహదపడిన పర్యాటక రంగం కరోనా మహమ్మారి కారణంగా దారుణంగా దెబ్బతిన్నది.వరల్డ్ టూరిజం బారోమీటర్ 2025 నివేదిక ప్రకారం, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య 2020 సంవత్సరంలో 407 మిలియన్, 2021లో 457 మిలియన్, 2022 లో 960 మిలియన్ 2023 లో 1286 మిలియన్ కాగా 2024 నాటికి 1400 మిలియన్‌కు చేరుకుంది. గత నాలుగేళ్లలో పర్యాటక రంగం ఎంతగానో పుంజుకుంది. ఇక అంతర్జాతీయ పర్యాటక ఆదాయం కూడా 2020లో 558 బిలియన్, 2021లో 638 బిలియన్, 2022 లో 1120 బిలియన్, 2023 లో 1380 బిలియన్, 2024 లో 1,900 బిలియన్ డాలర్‌కు చేరుకుంది. అటు ఉద్యోగ అవకాశాలు కూడా పర్యాటక రంగంలో రోజురోజుకు పెరుగుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచ జిడిపి పర్యాటక రంగంవాటా సుమారు 10 శాతం. కరోనా తరువాత ఇండియాలో పర్యాటక రంగం గాడినపడటానికి అటు రాష్ట్ర ప్రభుత్వాల చొరవతోపాటు,ఇటు కేంద్ర ప్రభుత్వం కూడా తగు చర్యలు తీసుకుంటున్నాయి. స్వదేశ్ దర్శన్ స్కీమ్ క్రింద, 71 ప్రాజెక్ట్స్ అభివ్రుది కోసం 2022 సంవత్సరంలోలో సుమారు రూ.5500 కోట్లు కేటాయించింది కేంద్రప్రభుత్వం.అలాగే,500 కంటే ఎక్కువ పర్యాటక ప్రదేశాలలో పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసింది.ఏప్రిల్ 2022లో, హెరిటేజ్ సర్క్యూట్ థీమ్ కింద మంత్రిత్వశాఖ 10కొత్త ప్రాజెక్టులను మంజూరు చేసింది.కేవలం సాంప్రదాయ టూరిజం ప్రొడక్ట్స్ కాకుండా, నిచ్ టూరిజం ప్రొడక్ట్స్‌లను డెవలప్ చేసి ఎక్స్పీరియన్స్ టూరిజంను పర్యాటకులకు అందించే విధంగా నిర్ణయాలను తీసుకుంటుంది కేంద్ర ప్రభుత్వం.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హెల్త్ టూరిజంలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. 2023లో దేశ హెల్త్ టూరిజం మార్కెట్ 6.79 బిలియన్ డాలర్లకు చేరుకుంది.గణాంకాల ప్రకారం, ఇండియా నుండి విదేశాలు చూడ్డానికి వెళ్లే పర్యాటకుల సంఖ్య ఎక్కువ.అందుకే డొమెస్టిక్ పర్యాటక ప్రాంతాలను అభివ్రుది చేసి 'ఇన్ బౌండ్ టూరిజం'ను పెంచేలా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటుంది. కేవలం పాలసీల రూపకల్పన, కేటాయింపులతో సరిపెట్టకుండా, స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ సైతం తన పర్యటనల ద్వారా దేశంలోని వివిధ పర్యాటక ప్రదేశాలను ప్రమోట్ చేస్తున్నాడు. గత ఏడాది ప్రధానిమోడీ లక్షద్వీప్ను ఎందుకు సందర్శించారో, అందులోనిలక్ష ్యమేంటో తెలియనిది కాదు!భారతీయ పర్యాటక ప్రాంతాల ప్రమోషన్ లో భాగంగానే లక్షద్వీప్ స్నార్కెలింగ్, గుజరాత్ పంచకుయ్ బీచ్ లో స్కూబా డైవింగ్ చేశారు ప్రధాని మోదీ. తద్వారా, ఆయాప్రాంతాలలో పర్యాటకుల తాకిడి పెరిగింది. అంతే కాదు, వచ్చే ఐదేళ్లలో స్విట్జర్లాండ్ను మరిపించేలా కశ్మీర్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు ప్రధాని. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలవలన కశ్మీర్ ప్రాంతం పర్యాటకంగా కొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఇలా పర్యాటక రంగం అభివృద్ధి వలన ఆర్థిక వ్యవస్థ బలపడడంతో పాటు సామాజిక, సాంస్కృతిక సంబంధాలు బలపడతాయి. పర్యాటక రంగం

27-09Pg5exHMNWJQEBR.qxd:27-09Pg5exHMNWJQEBR.qxd 1/1/02 7:01 AM Page 1





## ఎమ్మెల్యే బాలకృష్ణ పోస్టర్ ప్రదర్శనతో
# తిరుపతిలో భూమన ఇంటివద్ద ఉద్రిక్తత

**తిరుపతి,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం ,వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై హిందూపురం ఎమ్మెల్యే,సినీనటుడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై వైసిపి నేతలు మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఆయన అలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని పెద్దఎత్తున నిరసిస్తూ వైసిపి నేతలు శుక్రవారం ఉదయం తిరుపతిలోని భూమన కరుణాకర్‌రెడ్డి ఇంటివద్ద ఆందోళన చేశారు. బాలకృష్ణ డిసిబిలిటీ పోస్టర్‌ను ప్రదర్శించడంతో సమాచారం అందుకున్న తిరుపతి పోలీసులు అక్కడకు చేరుకున్నారు. దీంతో పోలీసులకు వైసిపి నేతలకు మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది.వైసిపి నేతల చేతుల్లో ఉన్న బాలకృష్ణ పేరుతో ఉన్న డిసిబిలిటీ పోస్టర్‌ను,అప్పట్లోని వార్త ప్రచురించిన ఓ పత్రిక నులాక్కునే ప్రయత్నంతో ఇరువర్గాలకు తోపులాట జరిగింది.

పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బాలకృష్ణను అరెస్ట్ చేయాలని వైసిపి నేతలు మల్లం రవిచంద్రారెడ్డి, సురేష్, రాజేంద్ర, ఉదయ్‌వంశీ, అజయ్, ఇమామ్ , మహి తదితరులు డిమాండ్ చేశారు. వైసిపి నేతలను పోలీసులు బలవంతంగా అదుపుచేశారు.

## డయేరియా, జిఐ వ్యాప్తి కాకుండా కలెక్టర్లు
# పటిష్టమైన చర్యలు తీసుకోవాలి
## సిఎస్ విజయానంద్



సీజనల్ వ్యాధులపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష చేస్తున్న సిఎస్ విజయానంద్

**సచివాలయం,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా డయేరియా,జిఐ వంటి సీజనల్ గా వచ్చే వ్యాధులు వ్యాప్తి కాకుండా జిల్లా కలెక్టర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సీజనల్ కండిషన్స్ అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం జరిపారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఎక్కడైనా డయేరియా,జిఐ వంటి కేసులు వస్తే వెంటనే ఆయా ప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ చేసి వివిధ ఫుడ్ స్టాల్స్ ను పూర్తిగా నిలిపివేయడంతోపాటు మంచినీటి పైపులైన్ల లీకేజిలను పూర్తిగా నియంత్రించాని చెప్పారు.ఇటీవల విజయవాడ, గుంటూరు నగరాల్లో డయేరియా వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అలాంటి సమయాల్లో అధికార యంత్రాంగం తక్షణం స్పందించి వైద్య శిబిరాలను ఏరా ్పటు చేయడంతోపాటు ఫుడ్ స్టాల్స్‌ను పూర్తిగా మూసి వేయాలన్నారు. డ్రైన్ల వెంబడి ఉండే మంచినీటి పైపులైన్లు లీకేజి లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.గోదావరి,కృష్ణా నదులకు వరత ప్రవాహం పెరుగు తున్నం దున ఆయా నదుల పరి వాహక ప్రాంతాల జిల్లా కలెక్టర్లు పూర్తి అప్రమత్తంగా ఉండి ఎప్పటి కప్పుడు ప్రజ లను అప్ర మత్తం చేయాలని సిఎస్ విజయా నంద్ ఆదే శించా రు. రానున్న 3రోజుల వర్షా లు, భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి,ఆర్టీజిఎస్ సిఈఓ మరియు ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివిధ నదుల్లో ప్రస్తుతం వరదనీటి ప్రవాహం,వివిధ రిజర్వాయర్లతో నీటి ప్రవాహం రానున్న రెండుమూడు రోజులకు సంబంధించిన వాతావరణ ముందస్తు సమాచారం వివరాలను సిఎస్‌కు వివరించారు.

# స్వదేశీ పరిజ్ఞానంతో బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్క్
## - నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ



మీడియాకు వివరాలు తెలుపుతున్న బిఎస్ఎన్ఎల్ అధికారులు

**విజయవాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** భారతదేశవ్యాప్తంగా శనివారం నాడు బిఎస్ఎన్ఎల్ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 4జి నెట్వర్క్ ను భారత ప్రధాని మోదీ ప్రారంభిస్తారని బిఎస్ఎన్ఎల్ అధికారులు తెలిపారు. దీనిని త్వరలో సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడేషన్ ద్వారా 5జిగా మార్చవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్ కింద బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు దేశవ్యాప్తంగా 92,600 సరికొత్త 4జి సైట్స్ మరియు డిబిఎన్ ఆర్థిక మద్దతు ద్వారా నిర్మితమై 26,707 మారుమూల గ్రామాలకు 4జి సేవలు అందించే 14,180 సైట్స్‌ను అక్టోబర్ 27న ప్రధానమంత్రి ప్రారంభిస్తారన్నారు. హిమాలయాల నుండి ద్వీప భూభాగముల వరకు అత్యంత భద్రత, అందుబాటు ధరలతో పటిష్టమైన కనెక్టివిటీని అందిస్తున్నామన్నారు. 2024-25లో ఏపి సర్కిల్‌లో రు.1086 కోట్లు ఆర్జించిందన్నారు. అలాగే పలు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేసి లోన్‌ఫ్రీ సంస్థగా బిఎస్ఎన్ఎల్ ఏర్పడుతుందన్నారు. దీంతో పాటు ప్రకృతి విపత్తులైన హుద్‌హుద్, తిత్లి సమయాల్లో, పుష్కరాల సమయంలో నిరంతరాయ సేవలందించామన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రౌండ్ ఆప్టికల్ ఫైబర్‌ను నిర్మించుకుని వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తున్నామన్నారు. దేశంలోనే అతిపెద్ద లాండ్‌లైన్ నెట్వర్క్ ఉన్న తమ సంస్థ టెలికాం పరిశ్రమలో సాంకేతిక వృద్ధి, టారిఫ్ వంటి సవాళ్ళను అధిగమించి మారుమూల గ్రామాలకు సైతం బిఎస్ఎన్ విస్తరించి సేవలందిస్తోందన్నారు. లాండ్‌లైన్ సాంకేతికత సిల్వర్ జుబ్లీ ఉత్సవాలకు సిద్ధమయిందన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తులకు
# నృత్యాల నయనానందం



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాత వార్తప్రతినిధి:** సప్తగిరులపై మొదలైన శ్రీవేంకటేశ్వర స్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాల్లో స్వామి వారి వాహనసేవల ముందు పలు రకాల కళారూపాలు అటు మలయప్పకు ఇటు భక్తులకు నయనానందంగా మారాయి. బ్రహ్మోత్స వాల్లో మొత్తం 28 రాష్ట్రాల నుండి కళాకారులు తమ సాంప్రదాయ కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. ఆద్యంతం ఆకర్షణీయంగా మారింది. భక్తులను ఉత్సాహపరిచేలా అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం సింహవాహనసేవలో 9రాష్ట్రాలకు చెందిన 20 కళాబృందాలు తమ వైభవాన్ని మరింతగా చాటారు. తెలంగాణ,గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, ఝార్ఖండ్ ,అస్సాం ,పశ్చిమబెంగాల్ ఇలా అనేక రాష్ట్రాల కళాప్రదర్శనలు భక్తులకు అనుభూతిని కలిగించాయి.

## బ్రహ్మోత్సవాల వేళ గోవిందుని సేవలో బంగారుభక్తుడు - భారీగా ఆభరణాలధారణ

**తిరుమల,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఒంటిపై ఏకంగా ఆరుకిలోల బంగారు ఆభరణాలు ధరించి ఓ భక్తుడు స్వామివారి బ్రహ్మోత్సవాల వేళ తిరుమలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. హైదరాబాద్‌కు చెందిన హోప్ ఫౌండేషన్ ఛైర్మన్ విజయకుమార్ శుక్రవారం ఉదయం ఇలా బంగారు ఆభరణాలు ధరించి రావడంతో ఆలయం వెలుపల ఆయన్ను చూసేందుకు ,ఫోటోలు తీసుకునేందుకు భక్తులు ఎగబడ్డారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీతో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. ఆయన మెడలో భారీ బంగారు గొలుసులు, చేతులకు కడియాలు, ఉంగరాలతో స్వామివారి సేవలోపాల్గొన్నారు. ఆలయమాఢవీధుల్లో కనిపించాడు. భక్తులు ఒకింత ఆశ్చర్యం చెందారు.

## సాయిబాబా శతజయంతి సందర్భంగా ధర్మవరం ఎక్స్ ప్రెస్ హిందూపురం వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 26, ప్రభాత వార్త:** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ మచిలీపట్నంధర్మవరంమచిలీపట్నం మధ్య నడుపు తున్న ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను హిందూపురం వరకు పొడిగించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పుట్ట పర్తిలో నవంబర్ 23న జరిగే సత్యసాయి శతజయంతి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈనేపథ్యంలో యాత్రికుల సౌకర్యార్థం దక్షి ణ మధ్య రైల్వే ప్రస్తుతం మచిలీపట్నం నుండి ధర్మవరం వెళ్ళే నెంబర్ 17215 రైలును నవంబర్ 20 నుంచి 26 వరకు,

అలాగే ప్రస్తుతం ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్ళే నెంబర్ 17216 రైలును నవంబర్ 21 నుంచి 27 వరకు హిందూపురం వరకు పొడిగించింది.

# రెండు రోజులుగా పలుచగానే మాడవీధుల గ్యాలరీలు
## - వాహనసేవల వీక్షణకు తగ్గిన భక్తులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో రోజూ స్వామివారికి సేవలు, కైంకర్యాలు, ఉత్సవాలు జరిగినా ఏడాదిలో తొమ్మిది రోజులు జరిగే బ్రహ్మోత్సవాలకు అశేష సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. స్వామివారి వాహనసేవలు మొదలైనరోజు నుండి ఐదవరోజు గరుడవాహనసేవ,ఏడవరోజు ఉదయం రథోత్సవం, చివరిరోజు చక్రస్నానం మహోత్సవ వేడుకలకు భారీగానే భక్తులు ఉంటారు. తిరుమల ఆలయ నాలుగుమాఢవీధుల్లో గ్యాలరీల్లో దాదాపు 1.80లక్షలమంది భక్తులు వాహనసేవలు వీక్షించే ఏర్పాట్లు ,అవకాశం ఉంది. అయితే గత రెండురోజులుగా మాఢవీధుల్లోని గ్యాలరీలు పలుచగా మారాయి. తిరుమలకు వచ్చే భక్తులు సంఖ్య కూడా సాధారణరోజుల్లాగే 80వేలమంది వరకు ఉంది. బ్రహ్మోత్సవాలు మొదలైన 24వతేదీ భక్తుల సంఖ్య గమనిస్తే 58,628మంది, 25వతేదీ 67వేలమంది, 26వతేదీ సాయంత్రం వరకు 36వేలమంది భక్తులు మూలవిరాట్టును దర్శనం చేసుకోగలిగారు. గ్యాలరీల్లో ఉండే భక్తులే స్వామివారిని దర్శించుకోవడం విశేషం. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వీక్షణకు భక్తులు తగ్గడంపై టిటిడి అధికారులు కూడా పునరాలోచనలో పడ్డారు. ఓ వైపు దసరా సెలవులు కూడా కొనసాగుతున్నాయి. మరో వైపు ఈ ఏడాది సుమారు 18.50కోట్ల రూపాయలు వ్యయంచేసి బ్రహ్మోత్సవ భక్తులను ఆకట్టుకునే విధంగా ఏడుకొండలపై 9.50కోట్ల రూపాయలతో సివిల్ ఇంజనీరింగ్ పనులు, ఇది వరకు ఎన్నడూలేనంతగా భారీ ఎత్తున ,సర్వాంగసుందరంగా 5.50కోట్ల రూపాయలతో విద్యుద్దీపాలంకరణలు, దాతల విరాళాలతో 3.50కోట్ల ంతో పుష్పాలంకరణలు చేపట్టారు. ఇవంతా అద్భుతంగా కనువిందుచేస్తున్నాయి. అయినా భక్తులు ఉత్సాహం చూపకపోవడం వెనుక టిటిడి భద్రత అధికారులఅత్యుత్సాహం తీరు పై విసిగిపోయారా?లేక సకల సౌకర్యాలు కల్పించినా ...జనవరిలో జరిగిన తొక్కిసలాట ఘటనతో భయపడ్డారా?అనేది మాత్రం సమాధానాలు లేనివే. మరీ ఈ ఏడాది తిరుమలఅంతటా కన్నులపండువగా శోభాయమానంగా అలంకరించారు. గ్యాలరీల్లో సకల సౌకర్యాలు కల్పించారు. శుక్రవారం ఉదయం సింహవాహనసేవకు స్వామివారి రాకముందు ఉత్తరమాఢవీధి గ్యాలరీలు పూర్తిగా భక్తులు లేక ఖాళీగా కనిపించడం,

పడమర మాఢవీధిలోని గ్యాలరీల్లో అంతంతమాత్రంగా భక్తులు ఉండటం కనిపించింది.

తూర్పుమాఢవీధి, దక్షిణమాఢవీధి గ్యాలరీల్లో భక్తులు అంతంతమాత్రంగానే వాహనసేవ వీక్షించారు. మరీ నేడు (శనివారం)పెరటాసి మాసం రెండవవారం, రేపు(ఆదివారం) రాత్రికి గరుడ వాహనసేవకు భక్తులు తరలి వస్తారని టిటిడి వర్గాలు భావిస్తున్నాయి.

# సినీ రంగంలో దిగ్గజం చిరంజీవిపై అహంకార వ్యాఖ్యలు తగవు
## బాలకృష్ణ వ్యాఖ్యలపై తోట త్రిమూర్తులు మండిపాటు

**కోనసీమ బ్యూరో సెప్టెంబర్ 26 (ప్రభాత వార్త):** సినీరంగం లో దిగ్గజం లాంటి చిరంజీవి పై బాలకృష్ణ అహంకార పూరిత వ్యాఖ్యలు సిగ్గుచేటని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మెన్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండిపడ్డారు. శాసన సభ సాక్షి గా సినీనటుడు బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, చిరంజీవి లపై చేసి న వ్యాఖ్యలను ఖండించారు. ఆయన మాట్లా డుతూ బాలకృష్ణ మాటలు ఈ రాష్ట్రం అంతా చూసారన్నారు. అహంకార పూరిత వ్యాఖ్యలు బాలకృష్ణ చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. బాలకృష్ణ అధికార మదంతో ఈ వ్యాఖ్యలు చేశారని మండి పడ్డారు.చిరంజీవి తత్వం ఏమిటో తెలిసి కూడా ఇలా వ్యవహరించడం సబబు కాదని పేర్కొన్నారు.మూడు సార్లు ఎమ్మెల్యే గా ఎన్నికైన బాలకృష్ణ కు సభా మర్యాదలు తెలియదా అంటూ ప్రశ్నించారు. సభలో లేని, అసలు సంబంధమే లేని చిరంజీవి పేరు ఎలా ఎత్తారని ధ్వజమెత్తారు. చిరంజీవి చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరిని ఎంతో మర్యాద తో మాట్లాడతారని పేర్కొన్నారు. చిరంజీవిని ఆనాడు జగన్ అవమానించారని చంద్రబాబు సైతం విమర్శించారని ఈ రోజు చిరంజీవి విడుదల చేసిన లేఖ చూస్తే ఆనాడు ఏం జరిగిందో ఇట్టే అర్థమోతుందని వివరించారు. సినీరంగ దిగ్గజం చిరంజీవిని వీడూ వాడు అనడం ఎంత మాత్రం సరి కాదన్నారు. దీనికి వంత పాడినట్లు కామినేని శ్రీనివాస్ వ్యవహరించడం సబబు కాదని పేర్కొన్నారు.బాలకృష్ణ జగన్ ను సైకో అన్నారని సైకో ఎవరో అందరికి తెలుసన్నారు. బాలకృష్ణ కంటే పెద్ద సైకో ఎవరని ప్రశ్నించారు.అప్పట్లో నిర్మాత బెల్లంకొండ పై తుపాకి తో కాల్పులు జరిపి అనంతరం పిచ్చి వాడినని సర్టిఫికెట్ ఎవరు తెచ్చుకున్నారో తెలుసుకొని మాట్లాడాలని ఆ కేసు నుండి బయట పడేందుకు ఆయన ఏమి చేశారో గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఈ వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు.అధికారం శాశ్వతమని భావించి విర్రవీగొద్దని హెచ్చరించారు. సమయం వచ్చినపుడు రాష్ట్ర ప్రజలు దీనికి సరైన సమాధానం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. చిరంజీవి వ్యాఖ్యలకు తీవ్ర పరిణామలు ఉంటాయని హెచ్చరించారు.

ఇవి తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు.ఈ చర్చ జరిగే సమయంలో స్పీకర్ వాటిని రికార్డుల నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించి ఉంటే సమంజసంగా ఉండేదన్నారు. స్పీకర్ గౌరవం పెరిగేదన్నారు. ఇటు వంటి దురదృష్టకర ఘటనలు పునరా వృత్తం కాకూడదని కోరుకుంటున్నానని చెప్పారు. చిరంజీవికి బాలకృష్ణ బహిరంగ క్షమాపణలు చెప్పాలని దీంతో బాలకృష్ణ గౌరవం మరింత పెరుగుతుందని త్రిమూర్తులు పేర్కొన్నారు.

# మండలిలో ప్రోటోకాల్ రగడ


**సచివాలయం,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** శాసన మండలిలో గందరగోళం నెలకొంది. మండలి చైర్మన్ మోషేన్ రాజు ని కూటమి ప్రభుత్వం అవమానించిందంటూ వైసీపీ సభ్యులు నిరసన వ్యక్తంచేశారు.చైర్మన్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విపక్షనేత బొత్స సత్య నారాయణ మాట్లాడుతూ మండలి చైర్మన్ ను తరచు అగౌరవ పరుస్తున్నారని మండి పడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలో క్యాంటిన్ భవనం ప్రారంభోత్సవంలో మండలి చైర్మన్ పేరు పెట్టలేదని విమర్శించారు. ప్రారంభోత్సవానికి రావాలని మండలి చైర్మన్‌ను కనీసం పిలువ లేదని ఆరోపించారు. ఇక్కడ వ్యవస్థ ముఖ్యం వ్యక్తులు కాదన్నారు. తిరుపతిలో జరిగిన మహిళా సదస్సుకు మండలి చైర్మన్‌ను ఆహ్వానించలేదన్నారు. సభా నాయకుడైన సీఎం సభకు వచ్చి జరిగిన పరిణామాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ తాను చైర్మన్ సీట్లో ఉండగా తనపై చర్చ జరగడం ఇష్టంలేదన్నారు.చైర్మన్ స్థానంలో ప్యానల్ స్పీకర్‌ను కూర్చొబెడతానని అన్నారు.వైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో ఈ అంశంపై స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ చట్టసభలపై మాకు అపారగౌరవం ఉందని,మండలి చైర్మన్‌ను అవమానించారనడం సరైంది కాదన్నారు.ఆహ్వాన పత్రికలో మండలి చైర్మన్ పేరు లేకపోవడానికి కారణాలు తెలుసుకుంటామని సభలో జరిగే అంశాలకు సీఎం చంద్రబాబుకు సంబంధం లేదన్నారు. మోషన్ రాజు తిరుపతి సభకు రానన్నారని, అధికారులు ఈ విషయం చెప్పారన్నారు. దీనిపై చైర్మన్ మోషన్ రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. సభను తప్పుదోవ పట్టించకండి అంటూ చైర్మన్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ధర్మవరం ఎక్స్‌ప్రెస్ హిందూపురం దాకా పొడిగింపు
## సత్యసాయి జయంతి స్పెషల్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పనిచేస్తున్న అర్హులైన నాన్‌గెజిటెడ్ సిబ్బందికి శనివారం బోనస్ చెల్లించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్ లో పనిచేస్తున్న 13 వేల మందికి పైగా రైల్వే ఉద్యోగులకు గత 202425 ఆర్థిక సంవత్సరానికి రూ.24.13 కోట్ల రూపాయల బోనస్ ను చెల్లించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రతిఏటా దసరా పండుగ సమయంలో రైల్వేలో పనిచేసే నాన్‌గెజిటెడ్ సిబ్బందికి ఉత్పాదకతతో కూడిన బోనస్ చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. దసరా పండుగ సందర్భంగా రైల్వే సిబ్బందికి బోనస్ ను మంజూరు చేస్తూ కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదముద్ర వేయడంతో, రైల్వేబోర్డు డిప్యూటీ డైరెక్టర్ మనోజ్ కుమార్ బోనస్ చెల్లింపులకు సంబంధించిన ఆదేశాలను ( ఆర్ బి ఇ నెంబర్. 101/2024, తేదీ 2409 2025) జారీచేసారు. దీంతో జోనల్ అధికారులు, గుంతకల్లు డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం యు.సుధాకర్ ల ఆదేశాల మేరకు డి పి ఓ కోఆర్డినేషన్ హెచ్ ఎల్ ఎన్ ప్రసాద్, సీనియర్ డి ఎఫ్ ఎం వై.సందీప్ ల అధ్వర్యంలో బోనస్ చెల్లింపులకై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభాగాల సిబ్బంది రైల్వేలోని వివిధ విభాగాలకు చెందిన 151 బిల్ యూనిట్ లలో పనిచేస్తున్న దాదాపు 13 వేల 783 మంది సిబ్బందికి, ఒక్కొక్కరికి రూ.17,951ల చొప్పున మొత్తం 24 కోట్ల,13 లక్షల,65 వేల, 629 రూపాయల బోనస్ చెల్లించేందుకు పర్సనల్, అకౌంట్స్ విభాగాల ప్రత్యేక సెల్స్ సిబ్బంది రేయింబవళ్ళు పని చేస్తున్నారు.


# తిరుమల సమాచారం

## ముత్యపువాహనంలో మలయప్ప



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తులపాలిట కొంగుబంగారంగా ,కొలిచిన వారిని చల్లగా చూసే భగవంతుడుగా కీర్తింపబడుతున్నాడు. దేవదేవుడు శ్రీవారికి జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి మలయప్ప స్వామి విశేషఅలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగి భక్తులనుకటాక్షించారు. శుక్రవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత రాత్రి వాహనమండపంవద్ద ముత్యపుపందిరిపై వేంచేపుచేశారు. ఇక్కడ అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. అనంతరం స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢ వీధుల్లో విహరిస్తూ భక్తులనుకటాక్షించారు. ముత్యాలు విలువైనవి.చల్లదనాన్ని ప్రసాదిస్తాయి. తెల్లనికాంతులీనుతుంటాయి. ఏడుకొండలవాడా గోవిందా అంటూ భక్తులు నామస్మరణలుచేశారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు ,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

## సింహవాహనంపై యోగ నరసింహుడు



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** యోగనరసింహస్వామి అలంకారంలో అనంతతేజోమూర్తి ఏడుకొండల వేంకటేశ్వరుడు సింహవాహనాన్ని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. సప్తగిరులపై జరుగుతున్న గోవిందుని సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు శుక్రవారం ఉదయం మలయప్పస్వామి యోగనరసింహుడు అలంకారంలో భక్తులనుబ్రోవడానికి వచ్చానంటూ దర్శనభాగ్యమిచ్చారు. ఉదయం 8గంటలకు వాహనమండపం వద్ద కర్పూర హారతు అందుకున్న యోగనరసింహుడు ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించాడు.దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహవాహనంపై కూర్చుని ఊరేగారు. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను,నా వాహనంసమానప్రయత్నంలో వుంటామని ఈ సింహోత్సవం ద్వారా శ్రీనివాసుడు నిరూపించారు. ఆలయంలో యోగనరసింహుడు యోగముద్రలో వున్నాడు. తిరుమలదారిలో లక్ష్మీనరసింహుడై వున్నాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి,సుప్రీంకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ ఎన్‌వి రమణ దంపతులు, మాజీ సిఎస్ ఎల్వీ సుబ్రమణ్యం, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు బోర్డుసభ్యులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి దర్శనం సకలశుభకరం
### - సుప్రీంకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ రమణ



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని బ్రహ్మోత్సవాల వేళ దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రార్థించినట్లు చెప్పారు. జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు శుక్ర వారం ఉదయం నైవేద్యాల విరామ సమయంలో ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ స్వాగతం పలికారు. తొలుత ఆలయంలో ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు. అనంతరం ఆయన సింహవానసేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## కరెన్సీనోట్లతో శ్రీమహాలక్ష్మీ దేవి అలంకారం



**తిరుపతి,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** దేవీ నవరాత్రుల్లో భాగంగా మొగిలిచెర్లలోని దత్త మందిరంలో కొలువైన దుర్గామాత శుక్రవారం ఉదయం శ్రీమహాలక్ష్మిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. అమ్మవారిని పూర్తిగా కరెన్సీ నోట్లతో అలంకరించారు. జగన్మాత మహాలక్ష్మి అవతారంలో దుష్టసంహారం చేసి లోకాలను కాపాడారు. ధన,ధాన్య, ధైర్య, విజయ,విద్య, సౌభాగ్య, సంతాన,గజలక్ష్మిరూపాల్లో అష్టలక్ష్ములుగా అమ్మవారు దర్శనమిస్తారు. నెల్లూరుజిల్లా లింగసముద్రం మొగిలిచెర్లలోని దత్తాత్రేయ మందిరంలో దుర్గామాతకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్, పవని విష్ణుకౌశిక్, అర్చకులు ప్రత్యేక నివేదనలు సమర్పించి భక్తులకు పంపిణీచేశారు.

## బ్రహ్మోత్సవ ఏర్పాట్లు అభినందనీయం
### : మాజీ సిఎస్ ఎల్వీసుబ్రమణ్యం



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు బావున్నాయని, టిటిడి అధికారులు చక్కగా భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారని మాజీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎల్‌వి సుబ్రమణ్యం తెలిపారు. స్వామివారి వాహనసేవల్లో పాల్గొంటున్న భక్తులకు సకల శుభాలు కలగాలని, భక్తులు ప్రశాంతంగా శ్రీవారిని దర్శించుకోవాలని ఆయన కోరారు. శుక్రవారం ఉదయం నైవేద్యాల విరామసమయంలో ఎల్‌వి సుబ్రమణ్యం ఆలయంలోనికి చేరుకున్నారు .ఆలయ అధికారులు స్వాగతం పలికి వేంకటేశ్వరస్వామి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అందించి ,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేటి రాత్రి నుండి ఘాట్‌లో - ద్విచక్రవాహనాలు బంద్

**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు...పెరటాసిమాసంతో బాటు ఆదివారం రాత్రికి బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ జరగనుండటంతో తిరుమలకు పెద్దసంఖ్యలో భక్తులు చేరుకుంటారని టిటిడి అంచనావేస్తోంది. ఈ కారణంగా నేటి రాత్రి 8గంటల నుండి సోమవారం ఉదయం 6గంటల వరకు తిరుమల-తిరుపతి,తిరుపతి-తిరుమల ఘాట్‌రోడ్లపై ద్విచక్రవాహనాలను పూర్తిగా నిషేధించారు. స్థానికులేగాక ఇతర ప్రాంతాలనుండి భక్తులు ద్విచక్రవాహనాలను తిరుపతిలోనే పార్కింగ్‌చేసేలా చూడాలని కోరారు. ఆదివారం సాయంత్రం జరగనున్న బ్రహ్మోత్సవ గరుడసేవలో పెద్దసంఖ్యలో విచ్చేసి దర్శించుకోవడం పరిపాటి.

ఇందుకు తగ్గట్లు టిటిడి అధికారులు కూడా ముందస్తు ఏర్పాట్లు, చర్యలు తీసుకుంటున్నారు. రేపు సాయంత్రం 6.30గంటలకు గరుడవాహనసేవ ప్రారంభమవుతుంది.

27-09pg6exHMNWJQEP.qxd OK:27-09pg6exHMNWJQEP.qxd 1/1/02 7:58 AM Page 1



## స్కేటింగ్ క్రీడాకారిణికి అభినందనలు



చైత్రదీపికకు ప్రశంసాపత్రం అందిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** నర్సీపట్నంకు చెందిన స్కేటింగ్ క్రీడా కారిణి పి.చైత్రదీపిక శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడును ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసింది. ఇటీవల ఆస్ట్రేలియా లోని మోంట్ వారెన్‌లో జరిగిన 2025 వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్‌లో చైత్రదీపిక భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీల్లో పేర్ స్కేటింగ్, ఇన్‌లైన్, కపుల్ డాన్స్ విభాగాల్లో బంగారు పతకం సాధించి, మూడు బంగారు పతకాలు గెలుచుకుంది. ఈ విజయాలతో దేశానికి అంతరా ్జతీయ స్థాయిలో గౌరవం తీసుకొచ్చింది. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు అంతర్జాతీయ స్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించి దేశానికి పేరుప్రతిష్టలు తెచ్చినందుకు చైత్రదీపికను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరెన్నో పతకాలు సాధించి భారతదేశాన్ని గర్వపడేలా చేయాలని ఆకాంక్షించారు. చైత్రదీపికకు ప్రశంసా పత్రం అందజేసారు.



## వేడి పాల పాత్రలో పడి
# చిన్నారి మృతి

**- బుడి బుడి అడుగులతో సందడి చేసేచిన్నారి**

**- బాలిక మృతిని జీర్ణించుకోలేని కుటుంబ సభ్యులు**

**బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** బుడి బుడి అడుగులు వేస్తూ ఇళ్లంతా తిరుగూ సందడిచేసే చిన్నారి మృతిచెందడం బాధాకరం. నీకు అప్పుడే నిండు నూర్లే నిండాయా అంటూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెల్లితే అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామ సమీపంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సేవా సుప్రీం ఏజెన్సీ కింద సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కృష్ణవేణి కుమార్తె అక్షిత (17 నెలలు) గురుకుల పాఠశాలలో ఆడుకుంటూ కిచెన్‌లోకి వెళ్లి విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధం చేసిన వేడిపాల పాత్రలో పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. తల్లి కృష్ణవేణి గమనించి చిన్నారిని బయటకు తీసి అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చిన్నారికి మెరుగైయిన చికిత్సకొరకు కర్నూల్‌కు రెఫర్ చేయగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. చిన్నారి మృతికి కారణమైన గురుకుల సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# వర్శిటీల్లో రాజకీయాలొద్దు!

● అలా చేస్తే కఠిన చర్యలు ● ఏయూలో విద్యార్థుల ఆందోళన సరికాదు
● క్లాస్‌లు జరుగకుండా అడ్డుకోవడమేంటి? ● విద్యాశాఖ మంత్రి లోకేష్ మండిపాటు



**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థి మృతి చెందడంతో ఉద్రిక్తత నెలకొంది... నిన్నటి నుండి విద్యార్థులు ఆందోళన కొనసాగిస్తున్నారు... వీసీ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థి మృతిపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. వర్సిటీలో రాజకీయాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. నిన్న ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్ వచ్చి చనిపోయారని తెలిపారు. అయితే, అంబులెన్స్‌లో తీసుకెళ్ళినా కాపాడలేక పోయారని అన్నారు. కానీ, కొందరు ఉద్దేశ్యపూర్వకంగా క్లాస్‌లు జరుగకుండా అడ్డుకోవడం సరికాదని హితవు చెప్పారు. విద్యాలయాల్లో రాజకీయ జోక్యం ఉండకూడన్నారు. ఆంధ్రా యూనివర్సిటిని టాప్- 100లో ఉంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు లోకేష్. ప్రభుత్వం ఎలాంటి చర్చలకైనా సిద్ధంగా ఉందని, అంతేకానీ వైస్ ఛాన్సిలర్‌లను ఇబ్బంది పెట్టడం, ఆటంకాలు సృష్టించడం సరికాదన్నారు. అలా కాకుండా రాజకీయం చేస్తామంటే కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. కొన్ని విశ్వవిద్యాలయాల్లో జరిగిన అవకతవకలపై కమిటీ వేస్తాం. 100 రోజుల్లోపు రిపోర్ట్ తెప్పించి యాక్షన్ తీసుకుంటామని మంత్రి లోకేష్ ప్రకటించారు. కాగా బిఇడి సెకండ్ ఇయర్ విద్యార్థి మణికంఠ మృతి పట్ల విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు గురువారం రాత్రి వీసీ చాంబర్‌లోకి చొచ్చుకొని పోయి రచ్చరచ్చ చేశారు. శుక్రవారం రోజు యూనివర్సిటీ బంద్‌కు విద్యార్థి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. అందులో ఈ రోజు పరీక్షలు, క్లాస్‌లు బహిష్కరించి ఆందోళనకు దిగారు. అయితే, విజయనగరానికి చెందిన వింజమూరి వెంకటసాయి మణికంఠ అనే 25 ఏళ్ళ విద్యార్థి యూనివర్సిటీలో బీఈడీ రెండో సంవత్సరం చదువుతూ క్యాంపస్‌లోని శాతవాహన హాస్టల్‌లో ఉంటున్నారు. గురువారం ఉదయం వాష్‌రూంలో జారిపడ్డారు. విద్యార్థులు వెంటనే వర్సిటీ ఆవరణలో ఉన్న డిస్పెన్సరీకి ఫోన్ చేసి అంబులెన్స్‌ను రప్పించినా ప్రాణాలు కాపాడలేకపోయారు. తనకు ఊపిరి అందడం లేదని, ఆక్సిజన్ పెట్టాలని మణికంఠ కోరారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడంతో ఆ తర్వాత కేజీహెచ్‌కు తీసుకువెళ్ళారు. కానీ, అప్పటికే అతను మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థులు అప్పటి నుంచి ఆందోళన చేస్తున్నారు.

## శ్రీకాళహస్తిలో పరిశ్రమలు మస్తు... ఉపాధి శూన్యం



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్ర నియోజకవర్గంలో పరిశ్రమలు లెక్కలేనన్ని ఉన్నాయని అయితే స్థానికులకు ఉపాధి అవకాశాలు అంతంత మాత్రంగా ఉన్నాయని శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శుక్రవారం శాసనసభ ప్రశ్నల సమయంలో ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో సుమారు 100 పరిశ్రమలకు పైగా పెద్ద, మధ్యతరహా పరిశ్రమలు వచ్చాయన్నారు. ఇదో పారిశ్రామిక హబ్‌గా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అయితే ఇక్కడి పరిశ్రమల్లో పొరుగు రాష్ట్రాలకు చెందిన వారికి అవకాశాలు వస్తున్నాయని, కానీ స్థానికులకు ఉపాధి రావటం లేదని దాంతో ప్రజలు తనను నిలదీస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. అపాచి లాంటి పరిశ్రమలు ఎందుకో పునాది రాళ్ళకే పరిమితమయ్యాయని సుధీర్‌రెడ్డి వివరించారు. రూ.6 వేల కోట్లతో చేపట్టిన మన్నవరం భెల్ ప్రాజెక్టు మూతపడిందన్నారు. ఆ స్థలాన్ని ఇతర పరిశ్రమలకు కేటాయిస్తే కొత్త పరిశ్రమలు వస్తాయని సుధీర్‌రెడ్డి ప్రస్తావించారు.

అలాగే నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ప్రస్తావించారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పారిశుధ్య కార్మికుల కొరత, గ్రీన్ అంబాసిడర్లకు 6నెలల జీతాలు ఇవ్వటం లేదని, రైతులకు అవసరమైన యూరియా అందించటంలో కొందరు డీలర్లు కాంప్లెక్సు ఎరువుల పేచీ పెడుతున్నారని ప్రస్తావించారు.





## మహాలక్ష్మీ అలంకారంలో ముత్యాలమ్మ తల్లి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని మహాలక్ష్మీ అలంకారంలో కరెన్సీ నోట్లతో ముస్తాబు చేసారు. ఈ అలంకారాలు చూడటానికి ఇట్టే ఆకట్టుకునే రీతిలో ఉన్నాయి. కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో మూలవిరాట్టుకు అమ్మవారి మూలవిరాట్టుకు మహాలక్ష్మీ అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం మహిళా భక్తులను ఆకట్టుకుంది. ముత్యాలమ్మ ఆలయం, ముత్యాలమ్మ గుడి వీధిలోని ఏడుగంగమ్మల ఆలయం, కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో రెండేళ్ల తరువాత భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలకు మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. వీరికి తగ్గట్లు ఆలయాధికారులు ఏర్పాట్లు చేసారు.


## 28న మెగా కార్నివాల్ వాక్

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా ఈ నెల 28న మెగా కార్నివాల్ వాక్‌తో పాటు దుర్గమ్మ ఉత్సవ రథయాత్రకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో మూడు వేల మంది కళాకారులు 30 రకాల ప్రదర్శనలిస్తారు. 28నసాయంత్రం 4.30 గంటల నుంచి 6.30 గంటల వరకు బందరు రోడ్డు లోని ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు సుమారు 2.8 కిలోమీటర్ల మేర రథయాత్ర సాగనుంది. రహదారి పొడవునా 30 కళారూపాలతో 250 వరకు ప్రదర్శనలిస్తారు. ఈ సమయంలో హెలికాప్టర్‌తో పూలు జల్లుతారు. దారి పొడవునా లేజర్ లైటింగ్, బాణసంచా వెలుగులు ఆకట్టుకోనున్నాయి. ఇంత మంది కళాకారులు కళారూపాలతో రథయాత్ర జరగనుండటం విజయవాడ చరిత్రలో మొదటిసారి. ఒకే కార్యక్రమంలో వెయ్యి మంది డప్పు కళాకారుల విన్యాసాల ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాక దాదాపు ఖరారైంది. మరుగున పడుతున్న మన కళలకు జవసత్వాలు తీసుకురావడమే విజయవాడ ఉత్సవ్ ధ్యేయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, విజయవాడ ఉత్సవ్ నిర్వాహక సభ్యుడు పట్టాభిరాం తెలిపారు.

# దేవుడి సొమ్మును దోచినోళ్లను శిక్షించండి

● టిటిడి పరకామణణలో వేల కోట్ల దొంగతనం ● రవికుమార్ నుండి టిటిడి మాజీ ఛైర్మన్ భూమన, తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు ● సిట్‌తో దర్యాప్తు చేయించాలి ● ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భారీగా దోచుకున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో సంచలన ఆరోపణలు చేశారు. పరకామణిలో సివి రవికుమార్ 29 ఏప్రిల్ 2023న దొంగిలించిన ఘటన సీసీ ఫుటేజీ ద్వారా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారని, విచారణలో రూ.200 కోట్ల మేర భారతీయ కరెన్సీ ఇదేవిధంగా దొంగిలించాడు అన్నది నిర్ధారణ అయిందని జ్యోతుల నెహ్రూ అన్నారు. 29 ఏప్రిల్ 2023లో పరకామణి కాంప్లెక్స్‌లో జరిగిన దొంగతనం 100 యూఎస్ డాలర్లు కంప్లైంట్‌లో వైవి సతీష్ కుమార్ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ దొంగతనం జరిగిన రోజే తిరుపతి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. కానీ వైసిపి ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని అదే కంప్లైంట్ 9 సెప్టెంబర్ 2023న లోక్ అదాలత్‌లో రాజీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక దొంగతనం కేసులో రాజీ చేయడం తానెక్కడా చూడ



లేదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. స్వామి వారి హుండీని వైసిపిలోని కీలక నేతలు దోచుకున్నారని వివరించారు. టిటిడిలో దోచుకున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కు కూడా ఇందులో వాటాలు చేరాయని ఆరోపించారు. వైసీపీ పాలనలో శ్రీవారి పరకామణిలో జరిగిన దొంగతనం కేసును సిట్ విచారణకు ఆదేశించాలని కోరారు. జగన్ ప్రభుత్వంలో టిటిడిలో సివి రవికుమార్ దగ్గరనుండి భూమన కరుణాకర్ రెడ్డికి ఉన్నతాధికారులుగా పనిచేసిన వారికి కూడా ఇందులో వాటాలు ఉన్నాయని ఆరోపణలు గుప్పించారు. సీబీసీఐడీ నివేదికలో టిటిడిలో గత వైసిపి పాలనలో వేలాది కోట్లు కొట్టేశారని, ఐదు సంవత్సరాలు దోచుకున్నారని ఆరోపించారు. లెక్కలేనన్ని ఆస్తులు కొన్నారని, దాదాపు 200 కోట్ల రూపాయలు ఆస్తులను సివి రవికుమార్ ఒక్కడే సంపాదించారని ఇంకా ఇలాంటి వారు ఎందరో ఉన్నారని పేర్కొన్నారు. పరకామణిలో గత వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా అవకతవకలు చేసినట్టు వారే ఒప్పుకుని స్టేట్‌మెంట్లు ఇచ్చారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. దేవుడు సొమ్మును దోచేసిన వారందరినీ సిట్ విచారణలో దోషులుగా నిలబెట్టి కఠినంగా శిక్షి ంచాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వాన్ని కోరారు.

# బాలయ్య వ్యాఖ్యలపై రగడ

● రాజకీయ నేతల మాటల యుద్ధం ● హీరోల అభిమానుల నిరసనలు ● వివాదానికి కేంద్ర బిందువుగా హిందూపురం ఎమ్మెల్యే వ్యాఖ్యలు



**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. జగన్‌ను ఉద్దేశించి సైకోగాడు అనడం, చిరంజీవిని అవమానించారనడం ఈ కూటమి ప్రభుత్వంలో కూడా తనకు గౌరవం ఇవ్వలేదనడం ఇప్పుడు సంచలనం కలిగిస్తున్నాయి.

జగన్ అధికారంలో ఉన్నప్పుడు సినిమా వాళ్లను అవమానపరిచారనే దానిపై మొదలైన రగడ ఇప్పుడు కూటమిలో కుంపట్లకు కారణమవుతోంది. సినిమా ఇండస్ట్రీలో విభేదాలకు మరింత ఆజ్యం పోసినట్లయింది. దీంతో వీటిని చక్కబెట్టుకోవాల్సిన పరిస్థితి ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ఏర్పడింది. సినిమా వాళ్లు జగన్‌ను కలిసేందుకు వెళ్లినప్పుడు మొదట ఆయన సుముఖత వ్యక్తం చేయలేదని, చిరంజీవి గట్టిగా అడగడంతో ఆయన దిగి వచ్చారని అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రస్తావించారు. అయితే బాలకృష్ణ ఈ విషయాన్ని ఖండించారు. అప్పుడెవరూ గట్టిగా అడగలేదన్నారు. అయితే చిరంజీవికి అవమానం జరిగిన మాట మాత్రం వాస్తవం అన్నారు. అయితే చిరంజీవిని అంతమాట అంటావా.. అని ఇప్పుడు మెగాస్టార్ ఫ్యాన్స్ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. బాలకృష్ణ మానసికస్థితి సరిగ్గా లేదంటూ వారు కొన్ని ధ్రువీకరణ పత్రాలు సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారు. బాలకృష్ణ వ్యాఖ్యలపై చిరంజీవి తమ్ముడు నాగబాబు కుడా మనస్తాపానికి గురైనట్లు జనసేన వర్గాల సమాచారం. సినిమా ఇండస్ట్రీలో చిరంజీవి, బాలకృష్ణ మధ్య పోటీ దశాబ్దాలుగా ఉంది. ఇప్పుడు కూడా అది కనిపించింది. కూటమి ప్రభుత్వంలో ఎఫ్‌డీసీ సమావేశానికి రూపొందించిన జాబితాలో తనను 9వ స్థానంలో ఉంచడంపైన కూడా బాలకృష్ణ అగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి ఎలా మర్యాద ఇవ్వాలో తెలీదా అని బాలయ్య ప్రశ్నించారు. ఈ లిస్ట్ ఎవడు రెడీ చేశాడంటూ మంత్రి కందుల దుర్గేశ్‌ను అడిగినట్లు కూడా ఆయన చెప్పారు. ఇది కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టింది. ప్రస్తుత సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ జనసేనకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఇది టిడిపి, జనసేన మధ్య విభేదాలకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

కూటమి ప్రభుత్వం మరో 10-15 ఏళ్లు కొనసాగాలని అటు పవన్ కల్యాణ్, ఇటు చంద్రబాబు కోరుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాలకృష్ణ కామెంట్స్ సహజంగానే ఆ రెండు పార్టీల మధ్య విభేదాలకు కారణమయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వంలో చిరంజీవి భాగస్వామి కాకపోయినా ఆయన సోదరులు పవన్ కల్యాణ్, నాగబాబు కీలకంగా ఉన్నారు. కందుల దుర్గేశ్ కూడా ఆ పార్టీకి చెందిన వ్యక్తే. ఇప్పుడు వీళ్లందరినీ బాలకృష్ణ చిక్కుల్లో పడేశారు. ఈ చిక్కుముడులను విప్పాల్సిన బాధ్యత ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుపై పడింది. ఈ క్రమంలో తాజాగా బాలకృష్ణ మానసిక స్థితిపై అనుమానం ఉందని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. సినిమా ఫంక్షన్‌లకు 'పుచ్చుకొని' వెళ్ళినట్లు అసెంబ్లీకి వచ్చావా? అని విమర్శించారు. అసెంబ్లీలో ఆయన మాట తీరు, వ్యవహార శైలి దారుణంగా ఉందన్నారు. నెత్తి మీద విగ్గు, దానిమీద గాగుల్స్, జేబులో చేతులు పెట్టుకుని మాట్లాడతారా? అని ప్రశ్నించారు. మీ స్థాయి ఏంటో జనసేన వారే తేల్చి చెప్పారు. బాలకృష్ణకు బ్రీత్ ఎనలైజర్‌తో చెక్ చేయించాలన్నారు. ఆయన మాట తడబడుతూ మాట్లాడుతున్నారని చెప్పారు. ఇదిలా ఉండగా... ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సోషల్ మీడియా కార్యకర్తలపై వేధింపులకు గురు చేస్తున్నారని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రిగా హెలికాప్టర్లలో తిరుగుతుండటం బాలకృష్ణ చూడలేకపోతున్నాడు. తన బావ చంద్రబాబుతో సమానంగా పవన్ కల్యాణ్ జామర్ కార్లలో తిరుగుతుంటే తట్టుకోలేకపోతున్నాడు. పవన్‌కు చంద్రబాబు ఒంగిఒంగి సలామ్ కొడుతుంటే కుతకుతలాడిపోతున్నాడు. బాలకృష్ణ వల్ల అసెంబ్లీ గేటు దగ్గర కూడా బ్రీత్ ఎనలైజర్లు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆయన తప్పతాగి కళ్లునెత్తికెక్కి మాట్లాడుతున్నాడు. అసలు సైకో బాలకృష్ణ. పవన్ కల్యాణ్‌ను చూసి తట్టుకోలేని సైకో బాలకృష్ణ అంటూ పేర్నినాని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలకృష్ణ స్వయంగా నాతో ఫోన్లో మాట్లాడారు. నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులపై ప్రమాణం చేసి చెబుతున్నా. దమ్ముంటే నువ్వు నీ తల్లిదండ్రులపై ప్రమాణం చెయ్యి.. అంటూ బాలకృష్ణకు పేర్నినాని సవాల్ చేశారు. నందమూరి తారకరామారావు, బసవతారకం ఎంత గొప్ప వ్యక్తులు. అలాంటి వారి కడుపున పుట్టిన నువ్వు ఇంతలా దిగజారిపోవడం సిగ్గుచేటు. అఖండ సినిమా కోసం బాలకృష్ణ నాకు స్వయంగా ఫోన్ చేశాడు. జగన్ మోహన్ రెడ్డితో అపాయింట్ మెంట్ ఇప్పించండి అని అడిగారు. బాలకృష్ణ ఫోన్ చేస్తే నేనే జగన్ మోహన్ రెడ్డికి విషయం చెప్పాను. వాళ్లు ఏ సాయం అడిగితే అది చేసిపెట్టమని చెప్పిన గొప్ప వ్యక్తి జగన్‌మోహన్ రెడ్డి అని పేర్ని నాని అన్నారు. వైఎస్సార్ ఎంత సాయం చేశాడో మర్చిపోయావా బాలకృష్ణ..? యావజ్జీవ శిక్ష నుంచి తప్పించుకున్న విషయం గుర్తు లేదా.. మనిషి జన్మ ఎత్తినవాడెవడైనా చేసిన సాయం మర్చిపోతాడా. జగన్‌మోహన్ రెడ్డిని కలవడం ఇష్టం లేకపోతే రావడం మానేయండి, అంతేకానీ ఎందుకు ఈ సైకో మాటలు అంటూ బాలకృష్ణపై పేర్నినాని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో పక్క వైకాంగ్రెస్‌పార్టీ నేతల విమర్శలను టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో తిప్పికొడుతున్నారు. కొందరు బాలకృష్ణ అభిమానులు చిరంజీవి అభిమానులపై సామాజిక మాధ్యమాల్లో ఎదురుదాడి చేస్తున్నారు. రాజకీయంగాను, చలనచిత్ర రంగంలో బాలకృష్ణ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసాయి.



బీసీ ఉద్యోగుల సంఘాల నాయకులతో మంత్రి సవిత

## సివిల్ సర్వీసెస్‌కు ఉచిత కోచింగ్

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీ స్టడీ సర్కిల్ ద్వారా త్వరలో సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్‌లో మంత్రి సవితను ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వచ్చినందుకు మంత్రిని వారు సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో వివిధ పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా త్వరలో సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అమరావతిలో అయిదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి సవితకు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# నకిలీ పోలీస్ అరెస్ట్

**- ఉద్యోగాలిప్పిస్తామంటూ రూ.లక్షల్లో మోసం**



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** విజయవాడలో క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ అని చెప్పి తన పలుకుబడితో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురిని మోసం చేసి లక్షల్లో నగదుగా కాజేసిన నిందితుడిని, అతనికి సహకరించిన అతని తండ్రిని వేదాయపాలెం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు... న్యూ మిలటరీ కాలనీకి చెందిన తూపిలి వినోద్ కుమార్‌ను స్థానిక తెలుగు గంగ కాలనీ ఎదురుగా ఉన్న రాయల్ రెసిడెన్సిలో నివసించే దేవళ్ల సాయికృష్ణ అనే వ్యక్తి తాను విజయవాడ క్రైమ్ బ్రాంచ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు పరిచయం చేసుకున్నాడు. బీటెక్ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉన్న వినోద్ కుమార్‌కు తన పలుకుబడితో అటవీ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. అతని మాటలు నమ్మిన వినోద్ కుమార్ పలు దఫాలుగా రూ.10 లక్షలకు పైబడి నగదు అందజేశాడు. ఎంతకీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో సాయికృష్ణ గురించి వాకబు చేయగా అతను పోలీస్ డిపార్ట్మెంట్‌కు చెందిన వ్యక్తి కాదని తెలియడంతో మోసపోయానని గ్రహించి వేదాయపాలెం పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు ఈ నెల 24వ తేదీ ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన వేదయపాలెం స్టేషన్ సీఐ కే శ్రీనివాసరావు విచారణలో ఇదే తరహాలో సాయికృష్ణ పలువురిని ఉద్యోగాల పేరుతో మోసం చేసి రూ.51 లక్షలు నగదు తీసుకున్నట్లు వెల్లడైంది. సాయికృష్ణ తండ్రి తూపిలి పోలయ్య సహకారంతోనే సాయికృష్ణ ఇటువంటి మోసాలకు పాల్పడ్డాడని, మోసం ద్వారా సంపాదించిన నగదును పోలయ్య బ్యాంకు ఖాతాలో ఉంచుతూ స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితులిద్దరిని అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుండి డూప్లికేట్ పోలీస్ ఐడి కార్డు, వైద్యుడి పేరుతో డూప్లికేట్ ఐడి కార్డు, పోలీస్ అధికారులు ధరించే యూనిఫామ్, సాక్సులు బ్యాడ్జీలు, బీఎండబ్ల్యూ కారు, ఒక స్కూటీ, రెండు ఖరీదైన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తక్కువ సమయంలో పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన వేదయపాలెం సిఐ కె శ్రీనివాసరావు, ఎస్సై శ్రీనివాసరావు ఇతర స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, నగర డి.ఎస్.పి సింధుప్రియలు అభినందించారు.

# యోగా కోసం ప్రత్యేక పరిషత్ ఏర్పాటు

**విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలో ప్రచార కేంద్రాలు**

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో యోగ ప్రచార పరిషత్ (ఏపీవైపీపీ) ఏర్పాటు కాబోతుంది. ఈ దిశలో ఆరోగ్యశాఖలో దేశీయ వైద్య విభాగం (ఆయుష్ శాఖ) ప్రణాళికను సిద్ధం చేసింది. యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనలు ప్రోత్సహించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలకు ఉపక్రమించింది. దీని ఏర్పాటుకు సుమారు రూ.10 కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా వేశారు పరిషత్ ఏర్పాటుకు అనుగుణంగా రాష్ట్రంలో విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతి కేంద్రాలుగా ప్రచార కేంద్రాలు ఏర్పాటవుతాయి. పరిషత్ ఛైర్మన్‌గా వైద్యారోగ్య శాఖ మంత్రి వ్యవహరిస్తారు. ఇందులో పలువురు నిష్ణాతులు సభ్యులుగా ఉంటారు. యోగా, ప్రకృతి వైద్యం, ప్రజారోగ్యం రంగాలకు చెందిన నిపుణులతో విడిగా ప్యానళ్ల కమిటీలు ఏర్పాటవుతాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌లోని యోగాధ్యయన పరిషత్‌ను ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం -2014లోని పదో షెడ్యూలులో చేర్చారు. పర్యవసానంగా, భౌగోళికంగా హైదరాబాదులో ఉన్న 4 యూనిట్లు తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి వెళ్లాయి. దీంతో రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనల్ని ప్రోత్సహించేందుకు యూనిట్లు లేవు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు 2025 రాష్ట్రంలో విజయవంతంగా జరిగాయి.



యోగాంధ్ర 2025 ప్రచార సమీక్ష సమావేశాల సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ప్రకృతి వైద్యం, యోగా ప్రయోజనాలు, పాఠశాల విద్యలో యోగాను సిలబస్‌గా ప్రవేశపెట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా యోగా పరిషత్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ మేరకు ఆయుష్ అధికారులతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయుష్ అధికారులతో విపులంగా చర్చించారు. అనంతరం పరిషత్ ఏర్పాటు, కార్యకలాపాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు ఎలా ఉండాలన్న దానిపై ఆయుష్ శాఖ ప్రణాళికను సిద్ధం చేసింది. వార్షిక వ్యయం కింద రూ.5 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేసింది. సుమారు 70 మంది వరకు సిబ్బంది. నిపుణులు అవసరమవుతారని అంచనా. సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం కింద పరిషత్ ఏర్పాటవుతుంది. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి అదనంగా గ్రాంట్లు పొందే వీలుంది. ఈ పరిషత్ ద్వారా ఆరోగ్య సంరక్షణ నిపుణులు, అభ్యాసకులకు యోగా, ప్రకృతి వైద్యంపై శిక్షణ తరగతులు, పరిశోధలు జరుగుతాయి. రాష్ట్ర ప్రజల్లో యోగా, ప్రకృతి వైద్యం ప్రాధాన్యతపై అవగాహన పెంచడమే ధ్యేయంగా పరిషత్ కార్యకలా పాలుంటాయి. ఆరోగ్య సంరక్షణ, జీవనశైలి విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలో 26 జిల్లాలకు కలిపి విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలలో అధ్యయన, ప్రచార కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. విశాఖపట్నం ప్రచార కేంద్రం పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలున్నాయి. విజయవాడ కేంద్రం పరిధిలో కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలున్నాయి. ఒంగోలు కేంద్రం పరిధిలో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలున్నాయి. తిరుపతి కేంద్రం పరిధిలోని రాయలసీమలోని జిల్లాలున్నాయి.

27-09pg7exHMNWJQE.qxdO/P:27-09pg7exHMNWJQE.qxd 1/1/02 7:58 AM Page 1





మిస్ ఇండియా పోటీల్లో మూడవ స్థానంలో నిలిచిన అమూల్య ప్రియదర్శిని

## 'మిస్ ఇండియా' పోటీల్లో సత్తెనపల్లి సుందరికి తృతీయ స్థానం

**సత్తెనపల్లి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణానికి చెందిన అమూల్య ప్రియదర్శిని మిస్ ఇండియాగా పోటీల్లో మూడవస్థానంలో నిలిచారు. గోవాలో జరిగిన ఈ అందాల పోటీల్లో ఆమె పాల్గొన్నారు. ప్రపంచ మిస్ యూనివర్స్ పోటీల్లో ఇండియా నుండి ఆమె పాల్గొననున్నారు. గతంలో 'మిస్ హైదరాబాద్'గా ఆమె ఎంపికయ్యారు. ఆమె తాతయ్య చిలుకా రమేష్ సహాయ లేబర్ ఆఫీసర్‌గా పని చేశారు.

## 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో మరింత ముందుకు

>> వ్యవసాయేతర భూమికి అనుమతి తెచ్చుకోవడం పెద్ద సమస్యగా మారిందని వివరించారు. నాలా యాక్ట్ వల్ల భూ యజమానులు కార్యాల యాల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు. సంబంధిత అధికారులు ఇతర పనుల్లో నిమగ్నమై ఉండటంతో అనుమతులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతోందని వెల్లడించారు నాలా యాక్ట్ వల్ల బిల్డింగ్స్, ఇండస్ట్రీస్ నిర్మాణంలో జాప్యం జరుగుతోందని తెలిపారు. మొత్తంగా ఏపీ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. నాలా యాక్ట్‌ను రద్దుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో కూడా ప్రకటించారని గుర్తుచేశారు. సీఎం ఆదేశాల మేరకు ఈ చట్టాన్ని రద్దు చేస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టత ఇచ్చారు.

## మరో ఐదు రోజులు వర్షసూచన

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:**బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం బలపడుతుందని భారత వాతావరణ విభాగం తెలిపింది. ఈ అల్పపీడనం కొన్ని గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. అది శనివారం ఉదయానికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశముందని అంచనా వేశారు. దీని ప్రభావంతో 5 రోజులపాటు మోస్తరు వర్షాల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం,తుపాను హెచ్చరికల కేంద్రాలు తెలిపాయి.ఇక వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరంలో అల్పపీడనం కొనసాగుతుండగా, మరోవైపు తూర్పుమధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది పశ్చిమ దిశగా కదులుతూ, నేడు వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే 5 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురవనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అల్లూరి, కాకినాడ, ప.గో., కోనసీమ, కర్నూలు ఎల్లో అలెర్ట్ ఇచ్చారు.ఇదిలా ఉండగా ఇవాళ నంద్యాల, అనంతపురం, కడప జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురస్తాయని తెలిపింది. కోస్తా తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ఐ సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. కృష్ణపట్నం మినహా మిగతా ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎవ్వరి మొబైల్ లోనైనా దామిని యాప్ ఉంటే పిడుగుల సమాచారాన్నివారే తెలుసుకోవచ్చు. ఇది ఆండ్రాయిడ్, ఐఫోన్ రెండింటిలోనూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సులభంగా పొందవచ్చు. మనకు దగ్గరలో 20 నుంచి 20 కిలోమీటర్లు పరిధిలో పిడుగులు పడే అవకాశాలు ఉంటే గనక ఈ యాప్ మనల్ని ముందుగానే అప్రమత్తం చేస్తుంది. అలాగే కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్లు ఈ యాప్‌లో నమోదు చేయవచ్చు. దాంతో వారిని అప్రమత్తం చేసే వీలుంటుంది.

## పదిస్థానాల్లో పోటీచేసేందుకు ఎంఎన్ఎం కసరత్తులు

### డిఎంకెపై ఒత్తిడి పెంచాలని కమల్‌హాసన్‌కు నేతల సూచన

**చెన్నై, సెప్టెంబరు 26:** డీఎంకే కూటమిలోని 'మక్కల్ నీదిమయ్యం' (ఎంఎన్ఎం) ఈ సారి ఎన్నికలకోసం మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. 'ఇండియా' కూటమిలో వున్న ఆ పార్టీ.. ఇప్పటికే తమకు మెరుగైన అవకాశాలున్న నియోజకవర్గాలను గుర్తించడంతో పాటు ఆ స్థానాలను డీఎంకే తమకు కేటాయించేలా ఒత్తిడి పెంచాలని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పది స్థానాల్లో ఎంఎన్ఎం పోటీచేయాలని పార్టీ సమావేశంలో నేతల సూచించారు. డీఎంకే 'ఇండియా' కూటమిలో వున్న ఆ పార్టీ.. ఇప్పటికే తమకు మెరుగైన అవకాశాలున్న నియోజకవర్గాలను గుర్తించడంతో పాటు ఆ స్థానాలను డీఎంకే తమకు కేటాయించేలా ఒత్తిడి పెంచాలని భావిస్తోంది. ప్రస్తుతం అన్ని పార్టీలూ అసెంబ్లీ ఎన్నికల వైపే దృష్టిసారిస్తున్నాయి. ఆ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహారచనలు రూపొందించుకుంటున్నాయి. ఆ కోవలోనే ప్రముఖ సినీ నటుడు కమల్‌హాసన్ నేతృత్వంలోని ఎంఎన్ఎం గత నాలుగు రోజులుగా పార్టీ నాయకుల సమావేశాలు జరిపి అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపింది. 2018లో పార్టీని ప్రారంభించిన కమల్ మరుసటి సంవత్సరమే జరిగిన లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగారు. పార్టీకంటూ ప్రత్యేక ఓటు బ్యాంక్ సంపాదించుకున్నారు. 2021లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేసింది. పలువురు అభ్యర్థులు ప్రత్యర్థులకు గట్టిపోటీ ఇచ్చి అత్యధికంగా ఓట్లు సంపాదించుకున్నారు. కోవైలో పోటీ చేసిన కమల్ స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. ఆ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు 39 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 9 శాతం ఓట్లు, ఎనిమిది నియోజకవర్గాలలో 10 శాతం ఓట్లు పొందారు. అదే విధంగా 71 నియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులు 5 వేలకు పైగా ఓట్లు సాధించారు. ఆ తరువాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే కూటమికి మద్దతు పలికారు. అయితే ముందస్తు ఒడంబడిక మేరకు డీఎంకే పార్టీ కమల్ రాజ్యసభ స్థానం ఇచ్చింది. ప్రస్తుతం జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ గురించి వారి అభిప్రాయాలను కమల్ తెలుసుకున్నారు. పార్టీ నిర్వాహకులందరూ అసెంబ్లీ ఎన్నికల్లో 10కి పైగా సీట్లలో పోటీ చేయాలని, ఆ దిశగా డీఎంకే కూటమి నుండి సీట్లు పొందాలని సూచించారు. చివరగా కమల్‌హాసన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నాయకులు ఆశించినంత సీట్లు పొందటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

>> వినలేదు. విద్యుత్ వినియోగించుకోకపోయినా ఆ కంపెనీలకు ఉత్తి పుణ్యాన చెల్లించాల్సి వచ్చింది. ప్రజాధనం దుర్వినియోగమైంది. సింగపూర్ వాళ్లను కూడా ఇబ్బంది పెట్టారు. ఏపీ బ్రాండ్ దెబ్బతింది. ఏపీపై నమ్మకం పోయేలా గత పాలకులు వ్యవహరించారు. ఇక యువతకు ఉద్యో గాలు కల్పిస్తున్నా, అదే విధంగా అడ్డుకునే ప్రయత్నం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి ఉద్యోగాలు ఇస్తూ నియామక ఉత్తర్వులు ఇచ్చాం. మెగా డీఎస్సీని ఆపడానికి 150 పిటిషన్లను వేసి అడ్డంకులు సృష్టించారు. మొత్తం పారదర్శకంగా ఈ నియామకాలు జరిగాయి. ఇప్పటికి 14 సార్లు డీఎస్సీ నిర్వహించాం. ప్రతీ మూడు నెలలకు ఓసారి ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాల ద్వారా ఉద్యోగాలు కూడా యువత పొందుతున్నారు.ఇప్పటి వరకూ 1304 జాబ్ మేళాలు జరిగాయి. ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీల్లో చదువుకున్న వారికి 94 శాతం మందికి ప్లేస్మెంట్లు దక్కాయి. రాష్ట్రంలో 3.50 కోట్ల మందికి నైపుణ్యాలపై అధ్యయనం చేస్తున్నాం. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు దీనిపై శ్రద్ధ పెట్టాలి. నాలెడ్జి ఎకానమీ ద్వారానే అభివృద్ధి సాధ్యం అవుతుంది." అని సీఎం వివరించారు. విశాఖలో రూ.1కి భూమి ఇస్తామంటే కొందరు వ్యతిరేకించారు. ఏడాదిలోనే టాప్ రేటెడ్ కంపెనీలు వస్తున్నాయి. 6బిలియన్ డాలర్ల వ్యయంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. టీసీఎస్, యాక్సెంచర్, కాగ్నిజెంట్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు వస్తున్నాయి. పోర్టు సిటీ, స్టీల్ సిటీ నుంచి నాలెడ్జ్ ఎకానమీ సిటిగా విశాఖ రూపు రేఖలు మారబోతున్నాయి. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ కారిడార్లలో ఆయా రంగాలకు చెందిన పెట్టు బడులు రాబోతున్నాయి. టూరిజానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా విధానం రూపొందించాం. కారావాన్, హోంస్టేల ద్వారా పర్యాటకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 వేల హోటల్ రూముల నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపట్టాం. దసరా అంటే కలకత్తా, మైసూరు లాంటి పట్టణాలు మాత్రమే గుర్తుకు వచ్చేవి. ఇప్పుడు ఆ నగరాల సరసన విజయవాడను చేర్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రివర్ టూరిజం, ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, డెస్టినేషన్ వెడ్డింగ్‌లను ఏర్పాటు చేయబోతున్నాం. ఎకో టూరిజంతో పాటు బీచ్ టూరిజం, టెంట్ సిటీల కోసం ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టాం. రాష్ట్రంలో 100 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను అభివృద్ధి చేస్తున్నాం.

21 ప్రసిద్ధ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. శ్రీశైలం దేవస్థానానికి త్వరలోనే ప్రధాని మోదీ రాబో తున్నారు. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. 202930 నాటికి 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.

ఈ రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఓ మంత్రుల కమిటీని నియమించాం. స్ట్రాటజిక్ క్లస్టర్ల ద్వారా వివిధ రంగాల పరిశ్రమల్ని ఆకట్టుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

## అప్రమత్తం

>> ముఖ్యంగా కోస్తాంధ్ర,కర్నూలు,నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. సహాయక చర్యల కోసం ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, పోలీస్,ఫైర్ సిబ్బందిని సిద్దంగా ఉంచాలని హోంమంత్రి ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళకుండా ఉండాలని స్పష్టం చేశారు.వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,పొంగిపొర్లే కాలువలు, రహదారులుదాటే ప్రయత్నాలు చేయరాదని, ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, లేదా శిథిల భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వసూచనలు పాటించి అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా కంట్రోల్ రూంలను సంప్రదించాలన్నారు.

## నాలా చట్టం రద్దు

>> ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల సవరణ బిల్లు-2025కుశాసనమండలి ఆమోదముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల రెండో సవరణ బిల్లు 2025కు శాసనమండలి ఆమోదముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల రెండో సవరణ బిల్లు-2025, ఆంధ్ర ప్రదేశ్ పురపాలక శాసనాల మూడో సవరణ బిల్లు-2025,ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల నాలుగో సవరణ బిల్లు-2025, ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీల సవరణబిల్లు- 2025కు శాసన మండలి ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది.

## వర్ణనాతీతం

>> గిట్టు బాటు అందలేదు. మిర్చికి 12 వేలు ఇస్తామని 6 వేలు కూడా ఇవ్వలేదు. జొన్నలకు 3300 ఉంటే 2 వేలు ధర దక్కలేదని విమర్శించారు.పొగాకు రైతులకు 18 వేలు దక్కాల్సిన చోట 3 వేలు కూడా ఇవ్వలేక పోయ్యారనీ, అరటి రైతులకు 30 వేలు ఇవ్వాల్సి ఉండగా టన్నుకు 15వేలు కూడా పలకలేదని పేర్కొన్నారు. పెసర,మినుము,వేరు సెనగ, ఇలా ఏ పంటకు గిట్టుబాటు లేదు. పత్తి పంట రైతుల తిత్తి తీసింది. ఉల్లి రైతులకు 12 వందలు ఇస్తామని మోసం చేశారు. టమాటా రైతులకు ధర తగ్గితే 8 రూపాయలు ఇస్తాం అన్నారు. ఇప్పుడు మార్కెట్ కిలో ధర 2 రూపాయలు ధర లేదు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక టమోటాలను, ఉల్లిగడ్డలు పార బోస్తున్నారు. చంద్రబాబు ను కలవాలి అనుకున్నాం, కలిసి రైతుల సమస్యలను విన్నవించాలి అనుకున్నాం, కానీ పోలీసులు అడ్డుకోవడం అన్యాయమన్నారు. వచ్చిన యూరియా ఎక్కడ పోయిందో తెలియదు. యూరియా మీద కనీసం మోడిని నిలదీసే దమ్ము చంద్రబాబుకి లేదు. ప్రజల పక్షాన కాంగ్రెస్ నిలబడింది అని మమ్మల్ని అడ్డుకుంటున్నారని షర్మిల ఘాటుగా విమర్శించారు.



## అసెంబ్లీలో ఎఐ ఆధారిత హాజరు నమోదు

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో ఏఐ ఆధారిత హాజరు నమోదు విధానం అమలుకు ప్రభుత్వం సంసిద్ధమవుతుంది. ఇకపై అసెంబ్లీలో సభ్యుల హాజరు నమోదుకు సంతకాల విధానానికి స్వస్తి పలకనుంది. దీన్ని ప్రస్తుత సమావేశాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. సభ్యులు వారి స్థానాల్లో ఉన్నప్పుడే ఫేస్ రికగ్నిషన్ ద్వారా ఆటోమేటిక్‌గా హాజరు నమోదుకానుంది. సభకు హాజరైన, గైర్హాజరైన సభ్యుల సమాచారం నిర్దిష్ట కాలవ్యవధిలో సీఎం డ్యాష్ బోర్డుకు చేరనుంది.అసెంబ్లీలో సభ్యుల హాజరు నమోదుకు సంతకాలు చేసే విధానానికి స్వస్తి పలికే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అసెంబ్లీలో ఆటోమేటిక్ హాజరు నమోదు వ్యవస్థ ఏర్పాటు బాధ్యతను హైదరాబాద్‌కు చెందిన డ్యురాంక్ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థకు అప్పగించింది. ప్రస్తుత సమావేశాల్లో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రస్తుతానికి నిర్దిష్ట సమయంలో సభలో సభ్యుల వీడియో రికార్డింగ్ తీసుకుని, దాన్ని డేటాలోని సభ్యుల ఫొటోలతో సరిపోల్చి జాబితా సిద్ధం చేస్తున్నారు. దీన్ని పూర్తిస్థాయిల్లో అమల్లోకి తెచ్చాక సభలో పాన్, టిల్ట్, జూమ్ కెమెరాను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి సభ్యుడి ముఖ లక్షణాల్ని డేటాలో నిక్షిప్తం చేస్తారు. ప్రతి సభ్యుడికి 175 వెక్టార్ పాయింట్స్ నమోదు చేస్తారు. పీటీజెడ్ కెమెరా 180 డిగ్రీల్లో తిరుగుతూ ప్రతి గంటకూ ఓ సారి సభ్యుల ఫొటోలు తీసి సర్వర్‌కి పంపిస్తుంది. అక్కడ ముందే నిక్షిప్తం చేసిన సభ్యుల వెక్టార్ ప్యాయింట్స్‌ని, కెమెరా పంపిన ఫొటోలతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా సరిపోల్చి హాజరైన, హాజరు కాని సభ్యుల జాబితా రూపొందిస్తారు. ప్రస్తుతం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు కొందరు శాసనసభ సమావేశాలకు హాజరుకాకుండానే రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లిపోతున్నారు. ఆటోమేటిక్ విధానం అమల్లోకి వస్తే దీనికి అడ్డుకట్ట పడనుంది. శాసనసభ సమావేశాలకు కొందరు ఎమ్మెల్యేలు ఆలస్యంగా రావడం, కీలకమైన అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు గైర్హాజరవడం, సమావేశం ముగియడానికి చాలా ముందే వెళ్లిపోవడంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల సీఎం మాట్లాడుతున్నప్పుడు సభలో సుమారు 50 మంది సభ్యులే ఉండటంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. సభ్యులంతా విధిగా సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయుల్ని సీఎం ఆదేశించారు. సీఎం ఆదేశాలతో చీఫ్ విప్, విప్‌లు సభ్యులతో మాట్లాడి, సమయపాలన పాటించాలని గట్టిగా సూచించారు.

## పదేళ్లలోపున్న చిన్నారుల్లో అత్యధికంగా ట్రైగ్లిజరైడ్స్

### పిన్నవయసులోనే గుండెపోటు మరణాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** దేశంలో 5 నుంచి 9 ఏళ్ల మధ్య వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టులో వెల్లడైంది. బెంగాల్‌లోని 67 శాతం, సిక్కింలోని 64 శాతం, నాగాలాండ్‌లోని 55 శాతం, అస్సాంలోని 57 శాతం, జమ్మూకశ్మీర్‌లోని 50 శాతం పిల్లల్లో అత్యధిక స్థాయిలో ట్రైగ్లిజరాయిడ్స్ ఉన్నట్లు వైద్యఆరోగ్యశాఖ సర్వేల్లో తేలింది. రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండెసంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. కేరళ, మహారాష్ట్ర పిల్లల్లో మాత్రం అత్యల్పంగా ట్రైగ్లిజరైడ్స్ ఉన్నట్లు తేల్చారు. కేరళలో 16.6 శాతం, మహారాష్ట్రలో 19.1శాతంగా ఉంది. కేంద్ర అర్థగణాంక పథక అమలు మంత్రిత్వశాఖ విడుదలచేసిన భారత్‌లోచిన్నారులు 2025 బుక్‌లో ఈ నివేదిక ఇచ్చారు. చండీఘడ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ నివేదిక విడుదల చేశారు. ప్రభుత్వ మంత్రిత్వ కార్యాలయాలు, శాఖలు సేకరించిన డేటా ద్వారా అంచనా వేశారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 201921, నేషనల్ న్యూట్రిషన్ సర్వే 2016-18 రిపోర్టులను ప్రచురించిన తరహాలో డేటాను సేకరించారు. ప్రి మెచ్యూరిటీ, తక్కువ బరువు ఉన్న పిల్లల్లో ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. అఫిక్సియాఅంటే ఆక్సిజన్ అందకపోవడం, గాయాలు, న్యూమోనియా వల్ల కూడా శిశువుల్లో మరణాలు చోటుచేసుకుంటున్నాయి. దేశంలో ఉన్న టీనేజర్లలో అయిదు శాతం మంది హైపర్‌టెన్సివ్‌గా ఉన్నట్లు గుర్తించారు. ఢిల్లీలో అత్యధికంగా హైపర్ పిల్లల సంఖ్య 10శాతంగా ఉంది. ఆ తర్వాత యూపీ8.6, మణిపూర్8.3, చత్తీస్‌ఘడ్7 శాతం రాష్ట్రాలు ఉన్నాయి. భారత్‌లో ఉన్న 16శాతం మంది టీనేజీ యువతలో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు.

## జిఎస్టీ సంస్కరణలతో రూ.8వేల కోట్ల లబ్ధి

>> ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. 'పల్నాడు జిల్లా గుండ్లపల్లికి చెందిన టిడిపి కార్యకర్త తోట చంద్రయ్యను అత్యంత దారుణంగా హత్య చేశారు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఆ గ్రామానికి వెళ్ళి భాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం చేయడంతో పాటు పాడె మోశారు. రాజకీయ ప్రేరేపిత హింసకు బలైపోయిన వారికి అండగా నిలబడేందుకు ప్రభుత్వ ఉద్యోగం హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ దిశగా చర్యలు తీసుకున్నాం. తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజనేయులుకు ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించాం. సిఎంతో పాటు మంత్రి నారా లోకేష్ ఈ విషయంలో చొరవ చూపారు. తీవ్రవాదుల హింసకు బలైపోయిన వారికి ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర గతంలో ఉంది. అదే క్రమంలో ఇప్పుడు రాజకీయ హింసకు బలైపోయిన వారికి ఉద్యోగం ఇస్తున్నారు'అని పయ్యావుల కేశవ్ తెలిపారు.

## విచారణ కమిటీ

>>లక్ష్యమని వెల్లడించారు. డిగ్రీ కళాశాలలో సంప్రదాయ కోర్సులకు ఆదరణ తగ్గిందన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులు ప్రభుత్వ కాలేజీల్లో ప్రారంభిస్తామని తెలిపారు. కాలేజీల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని,న్యాయపరమైన ఇబ్బందులుఅధిగమించి తదుపరి చర్యలుతీసుకుంటామని మంత్రి లోకేష్ అన్నారు.

## త్రిసభ్య ధర్మాసనం స్టే

>>ప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో నూనె కల్తీచేసిన నెయ్యివినియోగించారనే ఆరోపణలపై 15నెలల్లో సిబిఐ సిట్ బృందం అధికారులు లోతుగా సమగ్ర దర్యాప్తు చేపట్టారు. 2019 నుండి 2024వరకు ఐదేళ్లలో టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసి రకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది ప్రధాన అరోపణలు.ఇప్పటికే లడ్డూల తయా రీలో జంతువుల కొవ్వునూనె కల్తీచేసి వాడారనే దుమారం రేపిన నేపథ్యంలో కల్తీనెయ్యిసరఫరా చేసిన తమిళనాడులోని ఏఆర్ డైరీపై తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. 10లక్షల కిలోల నెయ్యిసరఫరాకు ఏఆర్ డైరీకి 2024మే 15న ఆర్డర్ఇచ్చామని, జూన్ 12,20, 25తేదీలతో బాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సర ఫరా చేసిందనేది టిటిడి ఫిర్యాదులో పేర్కొంది.

### వారం - వర్జ్యం

27-09-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
పంచమి మ.12.03
అనూరాధ రా.1.07
వర్జ్యం : ఉ.7.22-9.09
దు.తె.5.58-ఉ.7.34
శుభసమయం: ఉ.5.30-6.30, సా.6.30-7.30
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృషభం :** పాత బాకీలు వసూలవుతాయి. ఓర్పుతో ముందుకు సాగుతారు.

**మిథునం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**సింహం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** కోపతాపాలకు దూరంగా ఉండండి. నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** ఎదుటి వారి విషయాలలో జోక్యం వద్దు. ఆర్థికాభివృద్ధి కొరకు ఎంతో కృషి చేస్తారు.

**వృశ్చికం:** ఇంటి యందు శుభకార్యాల గురించి సన్నిహితులతో చర్చిస్తారు. వస్తులాభం.

**ధనుస్సు:** పురాతన వస్తు సేకరణ చేస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** స్త్రీ మూలంగా ధనలాభం పొందుతారు. కోర్టు కేసులు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**కుంభం:** ఊహించని విధంగా ఉద్యోగావకాశాలు దరికి చేరుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పారిశ్రామికరంగంలో రాష్ట్రం బలోపేతం

### లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధిపై అసెంబ్లీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ పారిశ్రామిక రంగంలో అనుహ్యాంగా బలపడుతుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.రాష్ట్రం అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు.. ఏడాదిలోనే గత ప్రభుత్వం సాధించిన దానికంటే మూడు రెట్ల మేర పెట్టుబడులు సాధించాం.. 125 ప్రాజెక్టుల్లో రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ, భారత్ పెట్రోలియం, ఎల్జీ, ఐబీఎం, టీసీఎస్, గూగుల్, ఎన్టీపీసీ, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ. 24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుందని వెల్లడించారు. ఇది ఉత్పత్తి దారులకు, వినియోగదారులకూ ఇలా అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. వస్తు రవాణా తూర్పు, కోస్తా తీరంలో ఉన్న ఏపీ ఓ కీలకమైన ప్రాంతమని వివరించారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టంలో రైలు, రోడ్డు, జల రవాణాతో పాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందన్నారు.. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టం ద్వారా హైవ్యాయర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టంలో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని సీఎం చంద్రబాబు.స్పష్టం చేశారు .భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను.తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి.. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగు, అయిదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలో మీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి.వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే, హైస్పీడ్ రైల్వే కారిడార్‌కు కూడా కేంద్రం అంగీకరించింద్ధి అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. హైదరాబాద్ బెంగళూరు కారిడార్, హైదరాబాద్ చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీతో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులను మాత్రమే.. ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హార్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోంది. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్ పోర్టుల ఆపరేషన్ జరుగుతున్నాయి. ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్టు ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగింద్ధి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు ఏవియేషన్ రంగంలోనూ ఒక యూనివర్సిటీనీ విశాఖలో ఏర్పాటు చేయలని భావిస్తున్నామన్నారు. ఏరో స్పేస్, డిఫెన్స్, ఆటోమొబైల్, ఎనర్జీ, అగ్రో ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఐటీ లైఫ్ సైన్సెస్ తదితర రంగాలపై దృష్టి కేంద్రీకరించాం. ఆటోమొబైల్ రంగంలో కియాలాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఏపీలో ఉత్పత్తి చేస్తోంది. 2014-19 మధ్య కియా కార్లను ఉత్పత్తి చేయటంతో పాటు ఓ మోడల్ టౌన్ షిప్ ను కూడా అభివృద్ధి చేసింది.ఇసుజు, హీరోమోటార్స్ లాంటి సంస్థలు కూడా మా హయాంలోనే ఏపీకి వచ్చాయి. గత పాలకులు కియా మోటార్స్ యాంక్సిలరీ యూనిట్లను వేధిస్తే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టకుండా ఇతర రాష్ట్రాలకు పారిపోయారు. 2.4 ట్రిలియన్ ఎకానమీ, 450 బిలియన్ ఎగుమతులు, తలసరి ఆదాయం లాంటి లక్ష్యాలను పెట్టుకున్నాం.. అలాగే వందశాతం అక్షరాస్యత, 95 శాతం నైపుణ్యం కలిగిన మానవ వనరులను సాధించటం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం.

కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకూ 10 రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాలు జరిగాయి.. తద్వారా రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 6.29 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి .. గత పాలకులు ఐదేళ్ల కాలంలో నిర్వహించిన సమావేశాలు కేవలం 13 మాత్రమే అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రులు

**గాయత్రీదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు -మహిళా భక్తులచే కోటి కుంకుమార్చన -బాలాలయంలో అమ్మవారికి భక్తులచే స్వయంగా క్షీరాభిషేకం**

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

కురుపాం మార్కెట్ ప్రాంతంలో కొలువైయున్న 148 సంవత్సరాల చరిత్ర కలిగిన కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఐదవవ రోజైన శుక్రవారం అమ్మవారు గాయత్రిదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయంలో తెల్లవారుఝామున మూలవిరాట్‌కు పాలు, పెరుగు, గంధం, పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యములు, వివిధ రకాల పండ్ల రసములతో కలిసి మొత్తం 10వ పేజీలో

# జీవీఎంసీలో 'ప్లానింగ్' పరాకాష్ట!

**దసరా దందాకు తెరలేపిన సిబ్బంది -అన్నీ జోన్లలోనూ వసూళ్ల పర్వమే**



(ప్రభాతవార్త- విశాఖపట్నం)

దసరా వస్తుందంటే.. 'గ్రేటర్ ' టౌన్ ప్లానింగ్ కి పండగే. ఈ విభాగంలో పై స్థాయి నుంచి కింద స్థాయి సిబ్బంది వరకు ఒకటే యాతన.. అదే 'వసూళ్ల దందా' యాతన. అయితే.. ఆక్రమణల తొలగింపులు కారణంగా మామూళ్లు కాస్త వెనకబడినా.. ఆ ఆక్రమణల వసూళ్లకు విరామం ప్రకటించడంతో... శుక్రవారం నుంచి దసరా పేరిట వసూళ్ల దందాకు తెర లేపారు. చిన్నస్థాయి నిర్మాణదారుడు నుంచి బడా బిల్డర్ వరకు టార్గెట్లు ఇస్తూ.. లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వసూళ్ల పర్వంలో అధికారుల సైతం బరితెగిస్తున్నట్టు కనిపిస్తుంది. మాకూ ఖర్చులు ఉంటాయంటూ చెప్పుకొని వస్తుండడం టౌన్ ప్లానింగ్ విభాగంలో పరిపాటిగా మారిపోయింది. ఆ జోను.. ఈ జోను అనే తేడా లేకుండా.. అన్ని జోన్లలో కూడా దసరా పేరిట వసూళ్లు దందా బాగానే కొనసాగిస్తున్నారు. మరోపక్క నిర్మాణదారులకు వార్నింగ్ ఇవ్వడం కూడా కనిపిస్తుంది. మీకు మాతో పని ఉంటాది... ఇప్పుడు దసరా పండుగ సందర్భంగా సొమ్ములు ఇవ్వక పోతే.. భవనం నిబంధనల విరుద్ధంగా నిర్మిస్తే మాత్రం కొట్టేస్తాం అంటూ భయాందోళనకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ పక్క ప్లాను అప్రూవల్ కి సొమ్ములు తీసుకుంటుండగా.. మరోపక్క దసరా పండగ చెప్పుకొని మామూళ్లకు డిమాండ్ చేస్తుండడం పట్ల నిర్మాణదారులు, బిల్డర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### గస్తీ వాహనాలతోనే...

జీవీఎంసీ కమిషనర్ కేటాయించిన గస్తీ వాహనంలో తిరుగుతూ దసరా మామూళ్లు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక చైర్మన్, ఒక స్క్వాడ్ కి చెందిన వ్యక్తి, డ్రైవర్లు కలిసి నేరుగా పుస్తకం పట్టుకొని దసరా మామూ ళ్ల కోసం బిల్డర్ల కార్యాలయాలకు వెళ్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్క్వాడ్ వాహనంలో వెళ్లి చేతులతో పుస్తకాలు పట్టుకొని మరీ దసరా మామూళ్లు డిమాండ్ చేసినట్లు తెలుస్తుంది. జీవీఎంసీ స్క్వాడ్ వాహనంలో దసరా మామూళ్లకు తిరగడం ఎంత వరకు సమంజసమో జోన్-5, 8 ప్లానింగ్ అధికారులకే తెలియాల్సి ఉంది. ఇదే విషయాన్ని కొందరు జీవీఎంసీ కమిషనర్ దృష్టికి తెచ్చినట్టు తెలుస్తుంది.

# చర్చలు సఫలం..!





**ఆందోళన విరమించిన ఏయూ విద్యార్థులు**

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థులు-అధికారులు మధ్య చర్చలు సఫలం అయ్యాయి. దీంతో ఏయూ విద్యార్థులు నిరసనను విరమించారు. ఆంధ్ర యూనివర్సిటీ వీసీ విద్యార్థుల హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. జిల్లా అధికారుల 10వ పేజీలో

10లో

## నేడు స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ప్రక్రియ కోసం

# ప్రజాభిప్రాయ సేకరణ

**ఏర్పాట్లు పూర్తి.. భారీ బందోబస్తు.. ప్రజలు సహకరించాలి : డీఎస్పీ శ్రీనివాస్**



10లో

# ఇనాం భూ సమస్య పరిష్కరించాలి

**అసెంబ్లీలో ప్రస్తావించిన గంటా**



భీమిలి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ఇనాం గ్రామాల భూ సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ముచ్చర్ల, శిర్లపాలెం, నారాయణరాజు పేట, బి.ఆర్.తాళ్లవలస తదితర ఏడు గ్రామాల్లో తరాలుగా నెలకొన్న భూ సమస్య కారణంగా రుణాలు తెచ్చుకోవాలన్నా.. భూములు అమ్ముకోవాలన్నా.. సాధ్యం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గతంలో ఇదే విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించినప్పుడు రెవెన్యూ సదస్సుల్లో ఇనాం భూ సమస్య పరిష్కరిస్తామని రెవెన్యూ మంత్రి చెప్పారన్నారు. పిల్లల పెళ్లిళ్లు.. చదువుల కోసం ఈ భూములు రైతులకు అక్కరకు రాకుండా పోతున్నాయని తెలిపారు.

## పలు సమస్యలపై

# అసెంబ్లీలో 'వంశీ' గళం

**మత్స్యకారుల ఎదుర్కొంటున్న పలు సమస్యలతో పాటు కేజీహెచ్, ఘోషాస్పత్రుల్లో సదుపాయాలకల్పనపై ప్రస్తావన -13 బోట్లకు రావాల్సిన నష్టపరిహారం అందజేయాలని కోరిన ఎమ్మెల్యే -డీజిల్ సబ్సిడీని 9 నుంచి 15 శాతం పెంచాలి**



విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మత్స్యకారులతోపాటు, కేజీహెచ్, ఘోషాస్పత్రుల్లో పలు సమస్యలు ఉన్నాయని, తక్షణమే వాటిపై దృష్టి సారించాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శుక్రవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. ముఖ్యంగా మూడు సంవత్సరాల నుంచి 13 బోట్లు సముద్రంలో మునిగిపోవడం, మరికొన్ని కాలిపోవడంతో దానికి సంబంధించిన నష్టపరహారం అంశంపై ఫిషరిష్ డిపార్ట్మెంట్‌ని అడిగితే విపత్తు శాఖ పరిధిలోని అంశమని, విపత్తు శాఖను అడిగితే ఫిషరీస్ డిపార్ట్మెంట్‌కి సంబంధించిన అంశం అని ఇప్పటివరకు పరిష్కారానికి నోచుకోలేదని ఎమ్మెల్యే వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ద్వారా సంబంధిత మంత్రికి తెలియజేసారు. అదేవిధంగా మత్స్యకారులు అధిక శాతం పేదరికంలో ఉన్నారని, వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి వచ్చే వరకు కూడా వారి జీవితాల్లో వెలుగులు ఉండవని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు వలన 2 కోట్ల 80 లక్షల రూపాయలు బకాయిలు మిగిలిపోయినవని, వాటిని త్వరగా మంజూరు చేసి మత్స్యకారులను ఆదుకోవాలని ఆయన కోరారు. డీజిల్ సబ్సిడీని 9 శాతం నుంచి 15% పెంచాలని అసెంబ్లీలో ప్రస్తావించారు. కేజీహెచ్, ఘోషాస్పత్రుల్లో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని, పాత భవనాలను ఆధునీకరించాలని కోరారు. ఆంధ్ర మెడికల్ కళాశాలలో అదనంగా క్లాస్ రూమ్‌లో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, నర్సింగ్ పోస్టుల భర్తీ చేయాలని, కెజిహెచ్‌లో పూర్తి స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గుండె విభాగంలో 1998లో గుండెకు సంబంధించిన మిషనరీ 10వ పేజీలో

# విశాఖలో దారుణం

**అర్ధరాత్రి ఆటో డ్రైవర్ దారుణ హత్య -మద్యం మత్తులో తమ్ముడ్ని కొట్టాడని ఘాతుకం -పోలీసుల అదుపులో నిందితుడు?**



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

చిన్నపాటి వివాదం ఆటో డ్రైవర్ హత్యకు దారి తీసింది. మద్యం మత్తులో తమ్ముడిని కొట్టాడని నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి కంచరపాలెం పరిధిలోని తిక్కవానిపాలెంలో నివాసముంటున్న నాగలి గణేష్ కుమార్, ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. గురువారం అర్ధరాత్రి తిక్కవానిపాలెం సమీపంలోని శివాలయం ఎదురుగా గల రైల్వే ఖాళీ స్థలంలో గణేష్, రౌడీ షీటర్ తరుణ్ తమ్ముడు రాజు మరో ఇద్దరితో కలిసి మద్యం సేవించారు. అర్ధరాత్రి సమయంలో మద్యం మత్తులో వీరి మధ్య గొడవ జరిగింది. రాజు సేవిస్తున్న మద్యాన్ని బలవంతంగా తీసుకొని గణేష్ సేవించాడు. దీంతో వీరిద్దరి మధ్య గొడవ రావడంతో గణేష్, రాజుని కొట్టాడు. అనంతరం ఇరువురు ఇంటికి వెళ్ళిపోయారు. ఇంటికి చేరుకున్న తమ్ముడు రాజు ఒంటి మీద ఉన్న గాయాలు చూసి ఏమి జరిగిందని సోదరుడు రౌడీ షీటర్ తరుణ్ అడిగాడు. జరిగిన విషయాన్ని రాజు, సోదరుడు తరుణ్ కి చెప్పాడు. వెంటనే కోపంతో తరుణ్ తమ్ముడుని తీసుకొని రైల్వే గ్రౌండ్ లో మద్యం సేవిస్తున్న గణేష్ వద్దకు వెళ్లాడు. తమ్ముడు రాజును ఎందుకు కొట్టావని గణేష్ తో తరుణ్ గొడవపడ్డాడు. ఈ గొడవలో అక్కడ ఉన్న రాడ్ బైండింగ్ కర్రతో రౌడీ షీటర్ తరుణ్, గణేష్ తల వెనుక భాగంపై కొట్టడంతో తీవ్రంగా గాయమై రక్తస్రావం జరిగి అక్కడికక్కడే గణేష్ మృతి చెందాడు. ఇదే సమయంలో నైట్ రౌండ్స్ లో ఉన్న పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే వారు అక్కడికి చేరుకుని

# సృష్టి ఫెర్టిలిటీలో ఈడీ సోదాలు




**డాక్టర్ నమ్రత ఆస్తులు స్వాధీనం**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సరోగసి పేరుతో డాక్టర్ నమత్ర గత పదేళ్లుగా మోసాలకు పాల్పడినట్లు ఈడీ అధికారులు నిర్ధారించారు. యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ రీసెర్చ్ సెంటర్లో రెండు రోజులుగా ఈడీ అధికారులు చేపట్టిన సోదాలు శుక్రవారం ముగిశాయి. హైదరాబాద్, విజయవాడ విశాఖపట్నం లలోని తొమ్మిది ప్రదేశాలలో

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా




10లో

## మహాలక్ష్మిగా దుర్గమ్మ



మాధవధార, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సీతన్న గార్డెన్స్‌లో వెలసిన కనకమహాలక్ష్మి, గాయత్రీ దేవి, దుర్గాదేవి ఆలయంలో శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా ఐదవ రోజు అమ్మవారిని మహాలక్ష్మి దేవి అలంకరణలో అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కుమార్తె దీపిక, అల్లుడు సందర్శించుకున్నారు. డిఎంహెచ్ఓ డాక్టర్ పి.జగదీష్ దంపతులు ప్రత్యేక హోమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ ప్రతినిధులు ససపల వరప్రసాద్, తమ్మినేని పద్మావతి, కోన వెంకట్రావు, ససపల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. భక్తులకు కావాల్సిన సౌకర్యాలు అన్నీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కీర్తి తెలిపారు. ఈనెల 30వ తారీకున మధ్యాహ్నం 12 గంటల నుంచి సుమారు 5000 భక్తులకు భారీ అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## మహాలక్ష్మి దేవిగా దుర్గమ్మ



ఆరిలోవ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పెదగదిలి గ్రామంలో జనసేన యువ నాయకులు దూళి రఘు సౌజన్య దంపతులు ఆధ్వర్యంలో దసరా నవరాత్రులు వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం శ్రీ లక్ష్మి దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు శుక్రవారం పర్వదినం కావడంతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. దుర్గామాతను ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంలో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలను జరుపుతున్నట్లు దూళి రఘు సౌజన్య దంపతులు వెల్లడించారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో మాజీ మేయర్ దంపతులు

ఆరిలోవ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



స్థానిక 11వ వార్డు గాంధీ నగర్‌లో అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఐదవ రోజు శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారికి అభిషేకం తో ప్రత్యేక పూజలు మహా విశాఖ నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్ దంపతులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం విశాఖ నగర ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న, సంతోష్, సత్తిబాబు, శివ, అర్జున్, పారిపిల్లి, గోవింద్, సతీష్, అలగేయ్ కమిటీ సభ్యులు, మహిళలు, యువత, పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 నుండి 12 వరకు సంఘ్ శతాబ్ది విజయదశమి ఉత్సవాలు



గాజువాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

పాతకర్నవానిపాలెం భాజపా కార్యాలయంలో భాజపా వివిధ క్షేత్రాల ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విశాఖ విభాగ్ ప్రచారక్ వెంకటరమణ పాల్గొన్నారు. బాజపా గాజువాక ఇంచార్జ్ డా.కరణంరెడ్డి నరసింగరావు (కెఎన్ఆర్) అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భం గా వెంకటరమణ మాట్లాడుతూ ఆర్.ఎస్.ఎస్ కేశవ్ బలీరాం హెగ్దేవార్ (డాక్టర్ జీ) మహారాష్ట్ర నాగపూర్లో 1925లో విజయదశమి రోజున ప్రారంభించారని అన్నారు. ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో వచ్చే విజయ దశమి రోజుకి వందేళ్లు పూర్తి అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా స్వయం సేవకులు అక్టోబర్ 2 నుండి 12 వరకు సంఘ్ శతాబ్ది విజయదశమి ఉత్సవాలను పండుగ వాతావరణంలో జరుపు కోవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా సంఘ్ వివిధ క్షేత్రాలైన బియంఎస్, విశ్వహిందూ పరిషత్, బాజపా ముఖ్య నాయకులతో సమాయత్త సమావేశం ఏర్పాటు చేసామని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం పని చేసే ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వంటి గొప్ప నాయకులను దేశాని అందించిన ఘనత ఆర్.ఎస్.ఎస్ కే దక్కుతుందని అన్నారు. కేఎన్ఆర్ డాక్టర్ శేషుప్రసాద్ మాట్లాడుతూ గాజువాక అసెంబ్లీలో ముప్పై ఏడు చోట్ల శతాబ్ది ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి శరన్న నవరాత్రుల సందర్భంగా భారీ అన్న సమారాధన



గాజువాక సెప్టెంబర్ 26 ప్రభాతావార్త

జీవీఎంసీ 87వ వార్డు కణితి కాలనీలో దసరా ఉత్సవాలు పూస్కరిం చుకొని శ్రీ శ్రీ శ్రీ రథాలమ్మ రదాలమ్మ శెట్టి బలిజి సేవా సంఘం ఆధ్వర్యంలో దుర్గదేవీ శరన్న నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి అమ్మవారు 5 ఈరోజు శుక్రవారం దుర్గాదేవి అమ్మవారి శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం అలంకారంలో దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్న సమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు బొడ్డ గోవిందా, కణితి గ్రామదేవతల కమిటీ చైర్మన్ ప్రగడ శ్రీనివాస్, గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ, దుగ్గపు దానప్పలు, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.


## కళాజాత వారిచే డెంగ్యూ మలేరియా వ్యాధులపై యూత్ నృత్య ప్రదర్శనతో ప్రజలకు అవగాహన

గాజువాక,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త



జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి గాంధీ బొమ్మ జంక్షన్లో జీవీఎంసీ వారి ఆధ్వర్యంలో డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వ్యాధు లపై ప్రజలకు అవగాహన చేసేటట్టు కళాజాత కళాబృందం వారిచే సంస్కృత కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అవగాహన చేస్తూ దోమల నివారణపై పరిశుభ్రల శుభ్రంగా ఉండుటకు కాలువల శుభ్రంగా ఉంచాలని, పూల కుండీలు కొబ్బరి బొండాలు నేల కుండీలు, టైర్లలో దోమలు ఎక్కువగా ఉంటాయని వాటి వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు వాటి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించేటట్టు చూపించారు ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది సచివాలయం సిబ్బంది మలేరియా సిబ్బంది పాల్గొన్నవారు 87 వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు దుగ్గపు దానప్పలు,సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ప్రక్రియ కోసం



(నక్కపల్లి -ప్రభాతవార్త)

స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం శనివారం మండలంలోని చందనాడకు దగ్గర్లో నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశారు. అత్యధికంగా రైతులు, ప్రజలు, మేధావులు వస్తారని అంచనా లతో ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను సంస్థ ప్రతినిధులతో కలిసి నర్సీపట్నం డీ ఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు, సిఐ కే.కుమార్ స్వామిలు కలసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ప్రజా భిప్రాయ సేకరణకు సంబంధించి సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఏర్పాట్లను పర్యవేక్షిం చడం జరిగిం దని తెలిపారు. ఈ మేరకు చేసిన ఏర్పాట్లపై నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ కుమారస్వామి మాట్లాడుతూ ప్రజాభి ప్రాయ సేకరణకు సంబంధించి ఎటువంటి అవాంఛనీయమైన సంఘట నలు జరగకుండా ఉండేటట్లు ఎస్పీ ఆదేశాల మేరకు సుమారు 500 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు. ప్రజాభి ప్రాయ సేకరణకు వచ్చిన బందోబస్తుకు నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాసరావు పలు సూచనలు చేశారు. వారితోపాటు ఎస్సై సన్నీ బాబు ఉన్నారు.



## భక్తి శ్రద్ధలతో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సారె

పద్మనాభం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త




పద్మనాభం గ్రామంలో కొలువు దీరిన వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శుక్రవారం మండలం లో కోరాడ, మజ్జిపేట వాసవీ క్లబ్ సభ్యులు భక్తి శ్రద్ధలతో సారె కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మనాభం గ్రామంలో మహిలలు వాసవీ మాత భక్తి గీతాలు ఆలపిస్తూ సారిని ఊరేగించి ఆలయానికి చేరుకొని అమ్మవారి పాదాలు వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేసారు. అలాగే పలువురు పేదలకు బియ్యం, దుప్పట్లు, తువ్వాలలు, పప్పులు వారు అందజేసారు. అయితే ఆలయం నిర్మించి అమ్మవారికి సారిపెట్టడం ఇదే మొదటిసారని నిర్వాహుకులు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు బంగారబాబు, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాదికారి వెంకటరమణ,గవర్నర్ వెంకటరావు,నానాజీశ్రీను, శ్రీరామమూర్తి, సుందరరావు పాల్గొన్నారు.

## పి4 అవగాహన కార్యక్రమానికి అరకొరగా హాజరైన గ్రామ సచివాలయ సిబ్బంది



పద్మనాభం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త

మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల అధికారులు శుక్రవారం పి 4పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి గ్రామ సచివాలయ సిబ్బంది అరకొరగా హాజరు కావడంపై అధికారులు అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఎసి ఎండిఒ వి నగేష్ ఎఒ జయ ఉమ మాట్లాడుతూ వర్షంలోనైనా విశాఖపట్నం నుండి సివిఎపిలు బాధ్యతా యుతంగా హాజరైనా, గ్రామాల నుండి సచివాలయ సిబ్బంది రాకపోవడం సమంజసంగా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పి 4 సర్వేపై గత మూడు వారాలు నుండి వివరాలు అడిగినా ఇవ్వలేదని వారు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పి 4 కార్యక్రమంపై అలసత్వం వహిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. అనంతరం సివిఎపిలు ఉషాపద్మ, ప్రజ్వల, ఉషారాణి, నవ్యలు పి 4 కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

## దాడి కేసులో రౌడీ షీటర్‌కు 6 ఏళ్ల జైలు శిక్ష



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఒక వ్యక్తిపై కత్తితో దాడి చేసి గాయ పరిచిన ఘటనలో రౌడీ షీటర్‌కు 6 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ 8వ ఏడీజే కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2021లో న్యూ పోర్టు పరిధిలో జరిగిన ఘటనపై ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం 16.04.2021 తేదీన రాత్రి 9 గంటలకు తన స్నేహితులతో కలిసి మరో స్నేహితుని ఇంట్లో మాట్లాడు తుండగా, నిందితుడు ములకులపల్లి నూకరాజు అనే వ్యక్తి వారి వద్దకు వచ్చి, అసభ్య పదజాలంతో దూషించడం ప్రారంభించి, “మీ సంగతి చూస్తాను” అని బెదిరించి, వారిని చేతులతో కొట్టాడు. (గతంలో అతనికి ఫిర్యాదుదారుడి తండ్రితో గొడవలు ఉన్నాయి. అప్పటి నుండి అతను ఏదో విధంగా గొడవ పడుతూనే ఉన్నాడు). ఈ విధంగా ఉండగా, అదే రోజు 16.04.2021న రాత్రి 10:30 గంటలకు ఫిర్యాదుదారుడు తన స్నేహితులతో కలిసి బస్సు కాంప్లెక్స్ పక్కన మాట్లాడుతుండగా, ఇంతలో నిందితుడు ములకులపల్లి నూకరాజు కత్తితో అతని వద్దకు వచ్చి దాడి చేసి, నుదిటిపై కత్తితో కోశాడు. బాధితుడు భయంతో అక్కడి నుంచి పారిపోతుండగా, నిందితుడు “ఈసారి నువ్వు తప్పించుకున్నావు, నీ మొత్తం కుటుంబాన్ని చంపేస్తాను” అని తీవ్రంగా బెదిరించి, అక్కడి నుండి పారిపోయాడు. ఈ దాడిలో బాధితుడైన ఫిర్యాదుదారుడి నుదిటిపై తీవ్ర గాయం కావడంతో, అతని స్నేహితులు వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ మేరకు శుక్రవారం విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో 8వఏ డీజె కోర్టు న్యాయమూర్తి ఎస్.కవిత నిందితుడు రౌడీ షీటర్ ములకులపల్లి నూకరాజు(45)కు 6 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

## పద్మనాభం ఎఫ్ఎసి ఎండిఒగా నగేష్ బాధ్యతలు స్వీకరణ



పద్మనాభం,సెప్టెంబరు26, ప్రభాతవార్త

భీమునిపట్నం మండల పరిషత్ ఎఒగా ఉన్న వి.నగేష్ పద్మనాభం మండల పరిషత్ ఎఫ్ఎసి ఎండిఒగా శుక్రవారం పదవీ భాధ్యతలు చేపట్టారు. గతంలో ఏజెన్సీ ప్రాంతంలో పలు మండలాలలో ఇనచార్జి ఎండిఒగా పనిచేసినట్లు చెప్పారు. అయితే మండల అభివృద్ధికి ప్రజాప్రతి నిధులు, అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అనకాపల్లి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం బెల్లం మార్కెట్ యార్డ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రాంతీయ మేనేజర్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, ప్రాంతీయ కార్యాలయం సిబ్బంది స్థానిక శాఖల సిబ్బంది, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రాంతీయ మేనేజర్ సతీష్‌చంద్ర మాట్లాడుతూ నేటి సమాజంలో పరిశుభ్రత అత్యంత కీలకమని ఆరోగ్యకరమైన వాతావరణం కొసం ప్రతి ఒక్కరూ శుభ్రతను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆయన పరిశుభ్రత అనేది కేవలం బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి నైతిక కర్తవ్యమని తెలిపారు. అనంతరం సిబ్బంది అందరూ కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. మన పరిసరాలు కార్యాలయాలు సమాజం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా కృషి చేస్తామని అంగీకరించారు. ఈకార్యక్రమంలో ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడం, పరిశుభ్రమైన భారతదేశ నిర్మాణంలో అందరి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## జీఎస్టీ 2.0 లబ్ధిని ప్రజలకు అందించేందుకు అక్టోబర్‌లో షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణ : జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నాలుగు వారాల ప్రణాళికను సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. శుక్రవారం సెక్రటేరియట్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ “సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్” పై నెలరోజుల పాటు నిర్వహించాల్సిన కార్యక్రమం, సీజనల్ కండిషన్స్, పీఎం కుసుమ్, బయోగ్యాస్ ప్లాంట్లు, సోలార్ విండ్ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జియస్టీ రేటు ప్రభుత్వం తగ్గించడం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలు వివరించడానికి 4 వారాల షెడ్యూల్ రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నాలుగు వారాల ప్రణాళికను వివరిస్తూ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై కార్యక్రమం ఈ నెల 22వ తేదీన ప్రారంభమైందని, 25 నుంచి 29 వరకు జరిగే సేవింగ్స్ పై ఇంటింటికి వెళ్లి చెప్పడంబీ సెప్టెంబర్ 30 నుండి అక్టోబరు 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులుబీ అక్టోబరు 7 నుండి 13 వరకు విద్య, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఎలక్ట్రానిక్స్, తదితరమైనవి, అక్టోబర్ 14 నుండి 18 వరకు టూరిజం, సేవా రంగం రెన్యుబుల్ ఎనర్జీ, ఆటో మొబైల్స్,తదితర వాటి గురించి, షాపింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తామని కలెక్టర్ వివరించారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 12 వినతులు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం సెప్టెంబరు 26, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌లో 12 వినతులు వచ్చాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకార రావుతో కలసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్స్ కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 12 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 04, 3వ జోన్ కు 04, 5వ జోన్‌కు 03, 6వ జోన్‌కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. సిటీ ప్లానర్లు కె.ధనుంజయరెడ్డి, మీనాకుమారి, డీసీపీలు, ఏసీపీలు, టిపిఒ లు, ఎస్టేట్ ఆఫీసరు సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ‘గ్రేటర్ ’ కమిషనర్



విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన 3వ జోన్ 18వ వార్డు పరిధిలోని ఏఎస్ రాజా గ్రౌండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. 18వ వార్డు ఎ.ఎస్ రాజా గ్రౌండ్ పరిసరాలలో తొలగించిన ఆక్రమణలను పరిశీలించి, వాటిని తొలగించిన ప్రాంతంలో వ్యర్థాలను వెంటనే తొలగించి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్‌ను ఆదేశించారు. నగరంలో విరివిగా వర్షాలు పడుతున్నందున దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున, ఎప్పటికప్పుడు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని, నిత్యం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కాలువలలో వ్యర్థాలు లేకుండా శుభ్రపరిచి ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలని శానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ ను కమిషనరు ఆదేశించారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రులు

9వ పేజీ తరువాయి ..

108 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా గాయత్రిదేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కలిగించారు. ఆలయ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవికి దాతలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్లు శ్రీయుతులు పూసర్ల సురేష్ కుమార్, సుగ్గుశివ, కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. విశాఖ నగరం వన్ టౌన్ ప్రాంతంలో రోడ్డు విస్తరణలో భాగంగా దేవాలయానికి సంబంధించిన ముఖద్వారం, ధ్వజ స్తంభం, నవగ్రహ మండపం పూర్తిగా కోల్పోయిన సందర్భంలో దేవాలయం పునర్నిర్మించవలసి ఉంటుందని, ఆ కారణంగా బాలాలయం క్రొత్తగా నిర్మించి అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు, భక్తులచే స్వయంగా క్షిరాభిషేకం నిర్వహించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ప్రత్యక్షంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలతో పాటు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలు ముందుగా నమోదు చేసుకున్న భక్తుల పేరిట పూజాదికాలు నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు. దేవాలయ మండపంలో ఆస్థాన పురోహితులు ఆర్‌బిబి కుమార్ శర్మ నేతృత్వంలో ఐదవ రోజు సుమారు 500 మంది మహిళలచే ఉదయం మరియు సాయంత్రం విడతల వారీగా కోటి కుంకుమార్చన నిహించినట్లు తెలిపారు. దేవాలయ మహిళా కమిటి సభ్యులు కుంకుమపూజల నిర్వహణలో సేవలందించారని ఉత్సవ కమిటి చైర్మెన్ కంకటాల సతీష్ తెలిపారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థాన సంఘ కోశాధికారి దోమ వెంకట బాలాజీ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన వాసవి కనకదుర్గాదేవికి ప్రత్యేక కుంకుమ పూజలు, హెూమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శ్రీ వాసవి స్నేహాలయం కొల్లూరు విశాల, గరుడ విజయలక్ష్మి బృందం వారిచే మణిద్వీప వర్ణన పారాయణం కదురమ్యంగా నిర్వహించారు. శనివారం కన్యకాపరమేశ్వరి అమ్మవారుని శ్రీబాలాజీ రూపంలో అలంకరణ జేస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

## చర్చలు సఫలం..!

9వ పేజీ తరువాయి ..

బృందం దసరా సెలవులులోగా విద్యార్థుల డిమాండ్లను పూర్తి చేస్తామని చెప్పడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. ఇక ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం త్రీమెన్ కమిటీ నియమించింది. డిఎంహెచ్వో, కేజీహెచ్ సూపరింటెండెంట్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. మరోవైపు మేనేజ్మెంట్ ఆంధ్రా యూనివర్సిటీకి సెలవులు ప్రకటించింది. నేటి నుంచి అక్టోబర్ 5 వరకు దసరా సెలవులు ఇవ్వనున్నారు.. యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళనలనేపథ్యంలో ఒక రోజు ముందే నుండే హాలిడేస్ ప్రకటించారు. కాగా, ఆంధ్రా యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్ని విషయం విదితమే.. కనీస వైద్య సదుపాయాలు, ఆక్సిజన్ కల్పించక పోవడం వల్లే బిఈడి విద్యార్థి మణికంఠ మృతి చెందాడని తీవ్ర ఆగ్రహ జ్వలలు వెల్లు వెత్తుతున్నాయి. ఉదయం నుండి కూడా ఏయూ వీసీ ఛాంబర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. స్టూడెంట్ మృతికి బాధ్యత వహిస్తూ వీసి రాజీనామా చేయాలనీ విద్యార్థులంతా డిమాండ్ చేశారు. పరిస్థితులు చేయి దాటి పోవడంతో భారీగా పోలీసులు మొహరించారు. అయినప్పటికీ విద్యార్థులు ఆందోళనలో వెనక్కి తగ్గలేదు.. వీసీ ఛాంబర్‌ను ముట్టడించి న్యాయం కోసం డిమాండ్ చేశారు. దీంతో ఆంధ్ర యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు, అసెంబ్లీలో ఏయూ ఇష్యూపై స్పందించిన మంత్రి నారా లోకేష్.. గురువారం ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్ వచ్చి చనిపోయారని తెలిపారు. అయితే, అంబులెన్స్‌లో తీసుకెళ్లినా కాపాడలేకపోయాం అన్నారు. కానీ, కొందరు ఉద్దేశపూర్వకంగా క్లాస్‌లు జరగకుండా అడ్డుకోవడం సరికాదని హితవు చెప్పారు. విద్యాలయాల్లో రాజకీయ జోక్యం ఉండకూడదన్నారు. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ 100లో ఉంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. లోకేష్ ప్రభుత్వం ఎలాంటి చర్చలకైనా సిద్ధంగా ఉందని అంతేకానీ వైస్ ఛాన్సలర్‌లను ఇబ్బంది పెట్టడం, ఆటంకాలు సృష్టించడం సరికాదన్నారు. అలా కాకుండా రాజకీయం చేస్తామంటే కఠిన చర్యలకు వెనకడబోమని హెచ్చరించారు. ఇక, ఈ పరిణామాల తర్వాత విద్యార్థులతో వీసీ, జిల్లా అధికారులు జరిపిన చర్చలు సఫలం కావడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

## పలు సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

9వ పేజీ తరువాయి ..

హిందుస్థాన్ షిప్ ఇయర్ సహకారంతో అందజేశారని అది పనిచేయకపోయినా తర్వాత కదా ప్రభుత్వం అద్దెకు మిషనరీ తీసుకువచ్చారని చెప్పారు. గత ప్రభుత్వం మెడికల్ కాలేజీలు తెచ్చామని గొప్పలు చెప్పుకుంటుందని గుండెకు సంబంధించిన మిషనరీ పూర్తిస్థాయిలో లేకపోయారని ఆయన పెద్దవా చేశారు. 33 హెడ్ నర్స్ పోస్టులు 300 నర్సింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని తెలిపారు.

## విశాఖలో దారుణం

9వ పేజీ తరువాయి ..

ప్రస్తుతం విచారిస్తున్నారు. ప్రధాన నిందితుడితో పాటు మరో ఇద్దరినీ పోలీసుల అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. సీఐ కే రవికుమార్ ఆధ్వర్యంలో కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సృష్టి ఫెర్టిలిటీలో ఈడీ సోదాలు

9వ పేజీ తరువాయి ..

మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్), 2002 నిబంధనల ప్రకారం సోదాలు నిర్వహించినట్లు ఈడీ అధికారులు పేర్కొన్నారు. సోదాలు వివరాలను శుక్రవారం ప్రకటించారు. సోదాల్లో ఆమె వద్ద ఉన్న ఆస్తులతో, సరోగసి రాకెట్కు సంబంధించిన నేరారోపణ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గోపాలపురం పోలీసు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. పిల్లలులేని దంపతుల ను టార్గెట్గా ఐవీఎఫ్‌కు బదులుగా సరోగసీ పద్ధతిని ఎంచుకోవాలని ప్రోత్సహించారని తన ఉద్యోగులు ఏజెంట్లతో మోసాలకు పాల్పడినట్లు గుర్తించినట్లు తెలిపారు. సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని చెప్పి మోసానికి పాల్పడి నమోదైన కేసు ద్వారా మోసాలు బహిర్గతం అయినట్లు వెల్లడించారు. డీఎన్ఏ పరీక్ష ద్వారా మోసం బయట పడటంతో సరోగసి ద్వారా జరగలేదని గ్రహించిన బాధితులు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. వారి నుంచి డాక్టర్ నమ్రత రూ.30 లక్షలు వసూలు చేశారని పేర్కొన్నారు రూ.15 లక్షలు చెక్ ద్వారా, రూ.15 లక్షలు నగదు రూపంలో తీసుకున్నారని తెలిపారు. సరోగసీ పేరుతో డబ్బులు వసూలు చేసి సోంత ప్రయోజనాలు వాడుకున్నారని దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపారు. ఈడీ నిర్వహించిన సోదాల్లో డాక్టర్ నమ్రత దేశ వ్యాప్తంగా హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, కోల్కతా మొదలైన వివిధ కేంద్రాలలో జంటలకు ఇటువంటి సేవలను అందిస్తున్నట్లు వెల్లడైందని పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు తెలిపారు. ఇది ఇలా ఉండగా ఈడి అధికారులు డాక్టర్ నమ్రత ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్
డి నెం.9-13-45/2/91, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, వివిపి రోడ్డు, విశాఖపట్నం-530003, ఇ-మెయిల్ : CS8333@pnb.co.in

**ఉద్దేశించిన అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)

వీరికి :
1) M/s Kaytee బ్యూటీ ప్రోడక్ట్స్, ప్రొప్రయిట్రిక్స్ : శ్రీమతి ప్రియా తివారీ, టోనీ & గ్రె, డి నెం. 55-8-32-16, APSEB కాలనీ, H B కాలనీ, A S రాజు విగ్రహం దగ్గర, P & T కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. 2) శ్రీమతి ప్రియా తివారీ, డి నెం.24/4/168, LIG VUDA కాలనీ, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044. 3) శ్రీమతి ప్రియా తివారీ, ఫ్లాట్ నెం 201, సాయి కాంప్లెక్స్, సునోర్ రైస్ మిల్ జావా, పాటిల్ నగర్, నషింద్ ఈస్ట్ దహగావ్, థానే MS 421301. 4) శ్రీమతి ప్రియా తివారీ, గాలి నెం.5, రామ్మోహన్ పక్కన, నాగ్ నగర్, భూసర్తహ్, ధన్‌బాద్, జార్ఖండ్-826004. 5) శ్రీ సుశీల్ బినంబర్నాథ్ తివారీ (హామీదారు) - (మరణించినారు) (చట్టపరమైన వారసులు : శ్రీమతి పుష్పా తివారీ, శ్రీ అమన్ కుమార్ తివారీ & శ్రీ విభో సుశీల్ తివారీ), డి నెం.18-51-11, MIG-406, A P హౌసింగ్ బోర్డ్ కాలనీ, పెదగంట్యాడ, గాజువాక-530044. 6) శ్రీ సుశీల్ బినంబర్నాథ్ తివారీ (హామీదారు) - (మరణించినారు) (చట్టపరమైన వారసులు: శ్రీమతి పుష్పా తివారీ, శ్రీ అమన్ కుమార్ తివారీ & శ్రీ విభో సుశీల్ తివారీ), డి నెం. 18-51-11, MIG-408, A P హౌసింగ్ బోర్డ్ కాలనీ పెదగంట్యాడ, గాజువాక-530044.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూర్డు ఆస్తుల అమ్మకం గురించి

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు / సర్కిల్ ఆఫీస్ - విశాఖపట్నం వారు జారీ చేసిన **తేది.03.09.2024** నాటి నోటీసు మరియు **తేది.19.11.2024** న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన **తేది.19.11.2024** నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు

లేటు శ్రీ సుశీల్ బినంబర్నాథ్ తివారీ (హామీదారు) పేరున ఉన్న ఆస్తి:

విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ మండలం, జివిఎమ్‌సి ఏరియా పరిధి, పెదగంట్యాడ గ్రామం, ఎ.పి. హౌసింగ్ బోర్డు కాలనీ, ఎస్.నెం.102, డి.నెం.18-51-11, అసెస్‌మెంట్ నెం. 1088017880, మొత్తం బ్లాక్ ఏరియా 624.64 చ॥గ॥ లేదా 522.24 చ॥మీ॥లో 1/8వ అవిభాజ్యపు వాటా భూమి 78.08 చ॥గ॥ లేదా 65.28 చ॥మీ॥తో ఫ్లాట్ విస్తీర్ణం 541.22 చ॥అ॥ లేదా 50.28 చ॥మీ॥ కలిగిన రెసిడెన్షియల్ MIG ఫ్లాట్ నెం. 406 (క్రింది అంతస్తు) శ్రీ. సుశీల్ బినంబర్‌నాథ్ తివారి (హామీదారు) పేరున గలదు. **క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం. 406 హద్దులు: తూర్పు:** అపార్ట్‌మెంట్ భూమి, **దక్షిణం:** అపార్ట్‌మెంట్ భూమి, **పడమర:** అపార్ట్‌మెంట్ భూమి, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. MIG-405.

&

లేటు శ్రీ సుశీల్ బినంబర్నాథ్ తివారీ (హామీదారు) పేరున ఉన్న ఆస్తి:

విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ మండలం, జివిఎమ్‌సి ఏరియా పరిధి, పెదగంట్యాడ గ్రామం, ఎ.పి. హౌసింగ్ బోర్డు కాలనీ, ఎస్.నెం.102, డి.నెం.18-51-9,, అసెస్‌మెంట్ నెం. 1088017910, మొత్తం బ్లాక్ ఏరియా 624.64 చ॥గ॥ లేదా 522.24 చ॥మీ॥లో 1/8వ అవిభాజ్యపు వాటా భూమి 78.08 చ॥గ॥ లేదా 65.28 చ॥మీ॥తో ఫ్లాట్ విస్తీర్ణం 541.22 చ॥అ॥ లేదా 50.28 చ॥మీ॥ కలిగిన రెసిడెన్షియల్ MIG ఫ్లాట్ నెం. 408 (మొదటి అంతస్తు) శ్రీ. సుశీల్ బినంబర్‌నాథ్ తివారి (హామీదారు) పేరున గలదు. **మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 408 హద్దులు: తూర్పు:** శూన్యాకాశం, **దక్షిణం:** శూన్యాకాశం, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. MIG-407.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా **రూ.38,63,030.12/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల అరవై మూడు వేల ముప్పై రూపాయలు మరియు పన్నెండు పైసలు మాత్రమే)** బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోవలని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 24.09.2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## స్టీల్‌ప్లాంట్‌కు భూములిచ్చిన రైతన్నల త్యాగం చిరస్మరణీయం

- జనసేన పార్టీ సీనియర్ నాయకులు గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్
- పట్టణంలో కూటమి అది నేతల చిత్ర పటాలకు క్షీరాభిషేకం

**పాయకరావుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



జిల్లాలోని నక్కపల్లిలో 1.57 లక్షల కోట్ల రూపాయలతో అర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూములిచ్చిన రైన్నల త్యాగం చిరస్మరణీయమని జనసేన పార్టీ సీనియర్ నాయకులు గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు) ఆధ్వర్యంలో పట్టణం లోని మంగవరం జంక్షన్ వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కీలక భూమిక పోషించిన ఎన్డిఏ కూటమి ఆధి నేతల చిత్రపటాలకు మండ లకూటమి నేతలు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన సీనియర్ నాయకులు తోట నగేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నక్కపల్లిలో భారీ పెట్టుబడులతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కీలక భూమికి పోషించిన ఎన్డిఏ కూటమి నేతల చిత్రపటాలకు పాలాభిషేకం హర్షనీయమన్నారు. ఎన్డీఏ కూటమి అధినాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యా శాఖల మంత్రి లోకేష్ లతో పాటు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. దేశంలోనే ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొనున్న నిపాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపక్షాలు సహకరించాలని నగేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యాప్తంగా కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కూటమి నేతల చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఆ తర్వాత ఇక్కడకు విచ్చేసిన అభిమాన కూటమి శ్రేణులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణశాఖ అధ్యక్షులు యాల్ల వరహాలు బాబు, మండల మాజీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, శ్రీరాంపురం పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, రాష్ట్రవ్ నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్ ఎం. రామకుమారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, పట్టణ మాజీ అధ్యక్షులు మజ్జూరి నారాయణ రావు, పెద్దిరెడ్డి శ్రీను, దేవవరపు ఆనంద్, పార్టీ ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, లెక్కల గోవింద్, రాజాన ఆది, వేములపూడి అప్పారావు, అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి నాయకులు శ్రీరంగం రమేష్, మండల జనసేనపార్టీ నాయకులు జగ్గన్న దొర సహా కూటమి పార్టీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొప్పిశెట్టికి శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి జన్మదిన వేడుకలు ఉపమాక గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగ సుధాకర్, వైబోయిన వెంకటరమణ, మునిషా బేగం, మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మెళ శివరామకృష్ణరాజు, ఎలమంచిలి బుజ్జి మన బాలకొండ బాబు, గణేష్ ,పాము గణేశ్వరరావు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

## ఉత్తరాంధ్రలో ప్రధమ స్థానంలో నిలిచిన నాగులాపల్లి సొసైటీ

**అనకాపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



లాభాలు, డివిడెండ్ల పంపిణీ, సంక్షేమ పథకాలలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాగులాపల్లి సొసైటీ ప్రధమ స్థానంలో నిలిచిందని నాగులాపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ యల్లపు వెంకట భాస్కర్ అన్నారు. శుక్రవారం సొసైటీ ఆవరణలో జరిగిన మహాజన సభలో ఆయన మాట్లాడుతూ 202425 లో 36 కోట్ల టర్నోవర్ జరిపి ఆడిట్ నివేదిక ప్రకారము రూ. 56 లక్షల 12 వేలు నిఖర లాభము వచ్చిందని అన్నారు. సభ్యులు షేరు ధనము పై 15 బోనస్ పంపణీ చేసామని తెలిపారు. అనంతరం సొసైటీని అత్యుత్తమ సహకార సంఘముగా తీర్చిదిద్దిన మాజీ అధ్యక్షులు వేగి సోమేశ్వరరావు, మళ్ల ఉమామహేశ్వరరావులను సన్మానించారు. బంగారు నగల హామీ ఋణములపై తులానికి రూ.65,000ల వరకు ఇచ్చుటకు వసూలుచేస్తున్న వడ్డీని 9, 2 అపరాధపు వడ్డీ వసూలు చేయుటకు ఆమోదించారు.

## అజయ్‌ను సత్కరించిన జనసేన నేత "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జార్ఖండ్ రాష్ట్రమునకు చెందిన అజయ్ విశ్వకర్మ అనే వ్యక్తి సనాతన ధర్మం కోసం ఆగస్టు 23న భారతదేశ స్కేటింగ్ యాత్ర ప్రారంభించాడు. శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ లో మన ప్రాంతంలో అడుగు పెట్టిన సందర్భంగా రాష్ట్ర చివరి సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ పాయకరావుపేట జాతీయ రహదారిపై కలసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయాన్ని శివ దత్ అందజేశారు.

## అక్రమఆయిల్ స్థావరంపై పోలీసులు దాడి

**ఎలమంచిలి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



మండలంలోని సోమన్నపాలెం సమీపంలోని అక్రమంగా నిల్వ చేస్తున్న ఆయిల్ స్థావరంపై పోలీసులు దాడి చేసి నట్లు పట్టణ ఎస్ఐ సావిత్రి తెలిపారు. పట్టణ ఎస్ఐ సావిత్రి తెలిపిన వివరాలు ప్రకారం సోమన్న పాలెం గ్రామం సమీపంలో ఒక ఆయిల్ ట్యాంకర్ లారీ నుండి డీజిల్ పెట్రోల్ సమాచారం అందడంతో సిబ్బందితో ఆ ప్రాంతానికి వెళ్ళగా ఆయిల్ ట్యాంకర్ లారీ నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని, వారి వద్ద నుండి 20 లీటర్ల డీజిల్, 50 లీటర్ల పెట్రోలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇస్తా వరం సోమవారం గ్రామానికి చెందిన షేక్ జానీ ఆధీనంలో ఉన్న షెడ్డు వద్ద ఆయిల్ ట్యాంకర్ లారీ నీ నలుగురు వ్యక్తుల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రామాలు బాగున్నాయి ఆరెండు సమస్యలు పరిష్కరించండి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే వేడుకోలు

**చోడవరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



చోడవరం నియోజవర్గంలో గత కొంతకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన రెండు సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం తక్షన చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు కోరారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన చోడవరం నియోజకవర్గం గురించి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో గ్రామాలు బాగానే ఉన్నాయని కానీ ప్రధానంగా బి ఎన్ రోడ్డు పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని సభ దృష్టికి తీసుకెళ్లారు ఈ నేపథ్యంలో సబ్బవరం నుంచి నర్సీపట్నం వరకు రహదారి నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మరి ముఖ్యంగా నియోజకవర్గంలో చోడవరం వడ్డాది మధ్యలో గల విజయరామరాజుపేట వద్ద తాచెరు నదిపై బ్రిడ్జి కూలిపోయిందని తదుపరి నిర్మించిన కాజ్వే కూడా ఇటీవల వర్షాలకు కూలిపోవడంతో ఉమ్మడి జిల్లాలో రాకపోకల సమస్య ఏర్పడింది అన్నారు. నేపథ్యంలో ఈ నేపథ్యంలో ఇటీవల ఆ కాజ్వే వద్ద ఒక బాలుడు, ఒక రైతు మృతి చెందారని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఈ రెండు సమస్యలపై తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని కాబట్టి ప్రభుత్వం తక్షణం రహదారి బ్రిడ్జిలు సమస్యలు పరిష్కరించాలన్నారు. అలాగే మాడుగుల చోడవరం నియోజవర్గ రైతులకు ప్రధానమైన గోవాడ షుగర్ ఫ్యాక్టరీ సమస్య నెలకొందని, ఫ్యాక్టరీ నష్టాల్లో పడి రైతులకు కార్మికులకు బకాయిలు చెల్లించాల్సి ఉందని కాబట్టి ఆ విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఫ్యాక్టరీలో ఇతనాల్ కర్మాగారం ఏర్పాటు చేయాలని కోరారు ఈ ప్రాంతంలో అందరూ చిన్న సన్న కారు రైతుల ఉన్నారని అందరూ వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని కాబట్టి ఫ్యాక్టరీ విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళల ఆరోగ్యం కుటుంబానికి మహాభాగ్యం

**గొలుగొండ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

కుటుంబంలో ప్రతీ మహిళ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రవేశపెట్టిందని డాక్టర్లు శ్యాం కుమార్ కీర్తి హోమియో వైద్యాధికారి హేమలత అన్నారు. జోగుంపేట, లింగంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో శక్తివంతమైన మహిళ ఆరోగ్యవంతమైన కుటుంబం అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ మహిళల్లో తరచుగా ఎదురవుతున్న సమస్యలపై తెలియజేశారు.

## గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యానికి అటవీశాఖ అభ్యంతరాలు

- ఎంపీపీ కోరాబు అనూష దేవి

**చింతపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**




ఏజెన్సీ గిరిజన ప్రాంత గ్రామాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రహదారుల నిర్మించుకోవాలంటే అటవీశాఖ అనుమతులు అడ్డంకిగా మారాయని అటవీ శాఖ అధికారులు అనుమతులు జారీ చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత వివిధ ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు వివరించారు. పంచాయితీరాజ్ శాఖ పై జరిగిన చర్చలు బలపం పంచాయతీ సర్పంచ్ రమేష్ నాయుడు లోతు గడ్డ జంక్షన్ నుంచి రాళ్లగడ్డ వరకు రహదారి అధ్వానంగా ఉందని రహదారి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. లంబసింగి సర్పంచ్ కుర్ర శాంతికుమారి పర్యాటక ప్రాంతమైన చెరువుల వేనం గ్రామానికి ఈ ఏడాది జనవరిలో పీఎం జన్మన్ పథకంలో 2.5 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని నేటికీ ఆ నిధులను ఖర్చు చేయకుండా రహదారి పనులు ఎందుకు ప్రారంభించలేదని ఆమె ప్రశ్నించారు. మరో నెల వ్యవధిలో పర్యాటక సీజన్ ప్రారంభం కానుందని ఈ రహదారి అధ్వానంగా తయారైందని ప్రజలు పర్యాటకులు చెరువుల వేనం అవస్థలు పడాల్సిన పరిస్థితి ఉందని భయపడుతున్నారు అన్నారు. దీనిపై పి ఆర్. పి ఐ యు వెంకటేష్ సమాధానం ఇస్తూ రాళ్లగడ్డ లోతు గడ్డ రహదారి నిర్మాణాలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు రహదారి నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు రాలేదని వచ్చిన వెంటనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రెవెన్యూ శాఖపై జరిగిన చర్చలు జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య మాట్లాడుతూ చింతపల్లిలో గిరిజనేతరులు భూ బదలాయింపు చట్టాన్ని ఉల్లంఘించి బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారని రెవెన్యూ శాఖకు కనీసం చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. అసలు పట్టించుకున్న దాఖలాలే కనిపించడం లేదన్నారు. తహసీల్దార్ జి ఆనందరావు మాట్లాడుతూ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు గిరిజనులు న్యూట్రిషన్లు చేసుకోకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలను పొందలేకపోతున్నారని వారసులు భూములను న్యూట్రిషన్ చేయించుకోవాలన్నారు. పంచాయతీ మండల పరిషత్ నుంచి నిధులు కేటాయించకపోతే నీటి సమస్యను పరిష్కరించలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కిలో ఊర్మిళ వైస్ చైర్మన్ గోపీనాయక్ శారద సాగిన వెంకటరావు ఎంపీడీవో సీతామహాలక్ష్మీ పాల్గొన్నారు.

## చిలకలగెడ్డలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

**అనంతగిరి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**



మండలంలోని చిలకలగెడ్డ పంచాయితీ సబ్ సెంటర్ వద్ద శుక్రవారం భీమవరం పిహెచ్సి వైద్యాధికారి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్తనారీ సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మహిళల కు దంత, చెవి, గర్భాశయం క్యాన్సర్, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళ ఆరోగ్యంపై కేంద్రప్రభుత్వం ప్రత్యేక చొరవతో మహిళలు ఆరోగ్యంగా ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించాలని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.. పరీక్షల అనంతరం సంబధిత వ్యాధులనుబట్టి మహిళలు ఆరోగ్య సేవలను అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పారావు, హెచ్వీ. మహాలక్ష్మి సెక్రటరీ లావణ్య దాలన్నదొర, నందయ్య, సింహాచలం, హరి ఎఎన్ఎం రత్నకుమారి, సూరీడమ్మ, రాజేశ్వరి ఎం ఎల్ చ్ పి రాము హేమలత ప్రేమ ఆశ కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## 6 నుండే జి. సి సి డిపోలు తెరవాలి: మేనేజర్ గౌరమ్మ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**



ప్రతీ నెలా 26 తేదీ నుండే జి. సి. సి డిపోలు తెరువాలని రాజవొమ్మంగి జి. సి. సి మేనేజర్ గౌరమ్మ సేల్స్ మెన్లు, డీలర్లు, కాంట్రాక్ట్ సేల్స్ మెన్లకు సూచించారు. శుక్రవారం జి. సి. సి బ్రాంచ్ కార్యాలయంలో సమావేశం జరిగింది. కొన్ని డిపోల్లో సేల్స్ మెన్లు కొరత ఉందని మేనేజర్ దృష్టికి తెచ్చారు. డిపోల్లో ఇతర నిత్యా వసర వస్తువులు విక్రయం చేయాలని మేనేజర్ అన్నారు. సేల్స్ మెన్లు కొరతపై డి. యం దృష్టికి తీసుకొని వెళ్తానన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ గౌరమ్మ, అకౌండెంట్ మాతయమ్మ, జూనియర్ అసిస్టెంట్ ప్రమీలారాణి, సేల్స్ మెన్ అబ్బాయిరెడ్డి, కాంట్రాక్ట్ సేల్స్ మెన్లు చిన్నయ్య, లక్ష్మీ, సుభాషిణి, డీలర్లు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర గిరిజన నేత రామారావుతరలింపు

**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామం స్థానిక పి. హెచ్.సి లో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు కిడ్నీల్లో రాళ్ళ వలన భరించలేని నొప్పితో వైద్యం పొందుతున్న విషయం విదితమే. శుక్రవారం సాయంత్రం వరకు డా. నాగార్జున వైద్య సేవలు అందించి మెరుగైన వైద్యం కోసం రామారావును రాజమండ్రి రిఫర్ చేశారు. జడ్డంగి పై. హెచ్. సి డా. పావని, సిబ్బంది పాప, సీపీఎం నాయకులు పాత్రికేయులు చొరవతో ప్రైవేట్ వాహనంపై రామారావుని రాజమండ్రి బొల్లినేని(కిమ్స్) ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో డా. పావని మాట్లాడి అడ్మిట్ చేసారు. ఈ కార్యక్రమంలో డా. పావని, సిబ్బంది పాప, పాత్రికేయులు సూరిబాబు, దుర్గాప్రసాద్, శ్రీనివాసు, గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నేత్ర పర్వంగా ఉపమాక వెంకన్న ఉత్సవాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కవల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మో త్స వములు నేత్రపర్వంగా సాగుతు న్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం ఉదయం ఆల యంలో నిత్యపూజా కార్యక్రమంలో యధావిధిగా నిర్వహించిన తర్వాత విశేష ప్రసాద నివేదనలు ప్రత్యేక హోమములు నిర్వహించారు. తరువాత సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకి లో వేంచేపుచేసి గ్రామ బలిహరణలు నిర్వహించారు అనంతరం నీరాజనా మంత్రపుష్పములు తీర్థ గోష్టి జరిగింది. అనంతరం స్వామివారి ఉత్స వమూర్తులను చప్పరం వాహనంపై అధిష్టింపజేసి నాళాయిర సేవా కాలములతో గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. సాయంత్రం నిత్య కార్యక్రమములు హోమ ములు నిర్వహించిన తర్వాత స్వామివారి మాడవీధుల్లో గ్రామ బలిహరణలు పూర్తి చేశారు. అనంతరం పెద్ద పల్లకి వాహనము పై స్వామివారిని అధిష్టింపజేసి నాలా హీరా సేవా కాలములతో గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. శుక్రవారం ఉదయం విశాఖపట్నానికి చెందిన మహిళల కోలాటం నిర్వహించారు దేవాలయమునకు వచ్చినభక్తులకు మధ్యాహ్నం అధికసంఖ్యలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## స్త్రీలు బాగుంటేనే కుటుంబం బాగుంటుంది: సర్పంచ్ పార్వతమ్మ

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచగిపుట్టు మండలం లబ్బూరు ప్రాథా మిక కేంద్రం పరిధిలో గల బారడ ఆయు ష్మాన్ ఆరోగ్య మందిరంలో అంగన్వాడి, ఆశ, ఎం ఎల్ హెచ్ పి లు కలసి స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ సీసా పర్వతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది పలువురు వక్తలు ఈ ప్రోగ్రాం ముక్య ఉద్దేశాన్ని తెలియజేసారు. స్త్రీలు బాగుంటే కుటుంబం బాగుంటుంధాని అని తేలియచేసారు. బరాడ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో నిర్వహిస్తున్న "స్వస్తి నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 96 మంది కి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, వీరిలో గర్భిణీలు 12, బాలింతలు 10, రక్తపోటు23, మధుమేహం 5, మిగత వాళ్లకి సాధారణ చికిత్సలు ఇవ్వడం జరిగిందని వైద్య సిబ్బంది తెలిపారు. అదేవిధంగా పోషక ఆహారం కోసం, క్యాన్సర్ లక్షణాల ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీస పార్వతి, తో పాటు ఎం .పి.టిసి కొడ నబ్బో తో పాటు వైద్య సిబ్బంది, ఎం.పి.హెచ్.ఇ.ఓ యు.సీతారామ్, సూపర్‌వైజర్ పి. కాసులమ్మ, ఎం.ఎల్.హెచ్.పి వి.భార్గవి, ఎం.ఎల్.హెచ్. పి. లువి. అరుణ, సి..హెచ్..ఓ,సిహెచ్. భాగ్యవతి, జ్యోతి,ఎల్. జానకమ్మ,డి చిట్టిబాబు హెల్త్ అసిస్టెంట్,సి.హెచ్.ఓ లు,ఎ.ఎన్.ఎం లు ఆరోగ్య అసిస్టెంట్ లు,ఆశా కార్యకర్తలు అంగన్‌వాడీలు పాల్గొన్నారు..104 సిబ్బంది పాల్గొన్నారు.

## ఉధృతంగా పెరుగుతున్న గోదావరి...!

- భద్రాచలంలో రెండవ ప్రమాద హెచ్చరికలో గోదావరి
- కోండ్రాజుపేట కాజ్వేపై చేరిన వరద నీరు గిరిజన గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

**కూనవరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



గోదావరి, శబరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాంతమైన భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులు దాటి శుక్రవారం రాత్రికి రెండవ ప్రమాద హెచ్చరిక 48 అడుగుల వరకు చేరుకుంటుందని సిడబ్ల్యూసి అధికారులు పేర్కొంటున్నారు. కూనవరంలో గోదావరి నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తుంది. విలీన మండలాలైన కూనవరం, విఆర్పురం, ఎటపాక మండలాలలో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. కూనవరం మండలంలో కోన్రాజుపేట కాజ్వేపై సుమారు 20 అడుగుల వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో గిరిజన గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఇక విఆర్ పురం మండలంలో అన్నవరం వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. విఆర్పురం మండలంలో పలు గ్రామాలలోని రహదారులు నీట మునిగాయి. వరద పెరుగుతున్న నేపథ్యంలో శనివారం భద్రాచలంకు వెళ్లే ప్రధాన రహదారులు నీట మునిగే అవకాశాలు ఉన్నాయి. దీంతో భద్రాచలం వెళ్లేందుకు బస్సుల రాకపోకలు నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయి. ఇది ఇలా ఉండగా.. ఈ ఏడాది గోదావరి వరదలు 4 పర్యాయాలు మొదటి, రెండవ ప్రమాద హెచ్చరికలు దాటి రావడం జరిగింది. సెప్టెంబర్ నెలలో వరదలు సంభవించడంతో పంట పొలాలన్నీ గోదావరి వరదల్లోనే ఉన్నాయి. ఇప్పటికే వేసిన కొన్ని పంటలు నీట మునిగాయి. మిర్చి సాగుకు వేసిన నారు ఒకవైపు పెరుగుతుంది. కొన్ని ఎకరాల్లో వేసిన మిర్చి తోటలు నీట మునిగాయి. పంటలు వేసే కాలంలో ఈ వరదలు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది సంభవించిన వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు వ్యవసాయ పనులు లేకపోవడం, వ్యాపారాలు సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు ఆర్థికంగా నష్టాలను చవి చూస్తున్నారని చెప్పవచ్చు. కూనవరం, విఆర్ పురం, ఎటపాక, చింతూరు మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## భవాని భక్తులతో భజన కార్యక్రమం

**పాడేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



సంపత్ వినాయక కమిటీ మరియు మోద కిరణ్ అన్నదాన ట్రస్ట్ మరియు కె ఎస్ ఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాడేరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద శ్రీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద భవాని భక్తులతో భజన కార్యక్రమం నిర్వహించారు. అనం తరం భవానీ స్వాములకు సద్ది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా. తమర్బ నరసింగరావు ,భవానీ భక్తులు పాల్గొన్నారు.

## వ్యాపారంలో రాణించి ఆర్థికంగా ఎదగాలి

- బైక్ కార్ వాషింగ్ షాప్‌ను ప్రారంభించిన చైర్మన్ దొన్నుదొర

**అరకురూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



అరకులోయ మండలం చినల బుడు పంచాయతీ కేంద్రంలో షాలిని బైక్ కార్ వాషింగ్ షాపును శుక్రవారం టిడిపి అరకు ఇంచార్జ్, ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కిల్లో శ్యామ్, సోదరుడు కిల్లో శామ్యూల్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ప్రారంభించిన వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎం సి. చైర్మన్ బోరి బోరి లక్ష్మి, డుంబ్రిగూడ మండల అధ్యక్షుడు కిల్లో ఆనంద రావు, టిడిపి యువ నాయకుడు కిలో శ్యామ్, చినలబుడు అధ్యక్షుడు పాంగి భగత్ రామ్, టిడిపి సీనియర్ నాయకుడు గొల్లోరి రాజు, మాజీ ఎంపిటిసి దయా పీసా కమిటీ ఉపాధ్యక్షుడు మధు, అనంతగిరి మండలం క్లస్టర్ ఇంచార్జి పాంగి బాబి, బొండం పంచాయతీ ఉపాధ్యక్షుడు సుంకరి జంపన్న, చినలబుడు పంచాయతీ టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి శక్తీ అభియాన్‌తో మహిళలకు మేలు

- బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి

**హుకుంపేట సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



స్వస్త్ నారి శశక్తీ పరివార్ అభియాన్ తో మహిళలకు మేలు జరుగుతుందనీ బీజేపీ జిల్లా అధ్యక్షులు, మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి అన్నారు, శుక్రవారం హుకుంపేట పీహెచ్సీ ఆధ్వర్యంలో మఠం గ్రామం లో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరం లో ఆమె ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడాతు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్స వం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 02 వరకు ఈ వైద్య శిబిరాలు అల్లూరి జిల్లా లోని అన్ని గ్రామాలల్లో నిర్వహించడం జరుగుతుంద న్నారు. మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలికల ఆరోగ్య సంరక్షణ, పౌష్టిక ఆహార పదార్థలా గురించి అవగాహనా తో పాటు, వారి ఆరోగ్య సమస్య లకు వైద్యం అందించడం జరుగుతుందనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ లోని మహిళలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, హుకుంపేట వైద్యాధి కారి దివ్య, వార్డు సభ్యులు రాములమ్మ, పెద్దమ్మి, హెల్త్ సూపర్ వైజర్ సాంబ శివరావు, పంచాయతీ ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకో టూరిజం వద్దు

- పాడేరు డివిజన్ అటవీశాఖ కార్యాలయం ముట్టడించిన మాడగడ గిరిజన మహిళలు

**పాడేరు, సెప్టెంబర్26, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా అరకువేలి మండలం మాడగడ గ్రామ పంచాయతీకి చెందిన గిరిజనులు మా ప్రాంతంలో ఏకో టూరిజం వద్దు అంటూ నేడు స్థానిక ఐటిడిఏ కార్యాలయం నుండి సుమారు 200 మంది మహిళలతో భారీ ర్యాలీ చేపట్టి స్థానిక అటవీ శాఖ కార్యాలయం ముందు బైటయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్స రాలుగా మాడగడ పరిసర ప్రాంతం వ్యూ పాయింట్ వద్ద చిరు వ్యాపారాలు చేసుకుని జీవనం సాగిస్తున్నామని ఈ తరుణంలో అటవీ శాఖ అధికారులు మేము వ్యాపారం చేసుకుంటున్నా స్థలంలో ఏకో టూరిజం నిర్మాణం చేపడుతామని, తక్షణమే మీరు ఖాళీ చేయాలని హుకుం జారీ చేయడమే కాకుండా పర్యాటకుల నిమిత్తం ఏర్పాటు చేసిన ఊయలలు ఇతర ఇతరితర సామాగ్రిని ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ వ్యూ పాయింట్ వద్ద సుమారు 50 మంది వ్యాపారం చేసుకుంటున్నారని దీనివలన 650 మంది ఆధారపడి ఉన్నారని, అటువంటిది నేడు ఎకో టూరిజంలో ఇద్దరు ముగ్గురికి ఉద్యోగాలు కల్పిస్తామనడం హాస్యస్పదంగా ఉందని మరి మిగిలిన కుటుంబాలను ఎవరు పోషిస్తారని, మరి జిల్లా కలెక్టర్ మత్తు పదార్థాలు జోలికి వెళ్ళకూడదు గంజాయి పండించకూడదని చెబుతున్నారు. మరి ఉన్న ఉపాధి పోయేలా చేస్తే మరి అక్రమ వ్యాపారాలు చేయకపోతే ఏమిటి చేస్తారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు గుర్తించాల్సి న ముఖ్య విషయం ఏమిటంటే ఇక్కడ చిరు వ్యాపారాలు చేసుకునే వారిలో అనేకమంది విద్యావంతులు ఉన్నామని ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి పొందుతున్నము, అది కూడా దూరం చేసి మా బ్రతుకులు నాశనం చేయవద్దని కోరుతూ ఎకో టూరిజం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల మాకు చావే శరణ్యమని మా కుటుంబాలతో సహా అందరూ ఐటీడీఏ ముందు ఆత్మహత్యలు చేసుకుంటామని తెలిపారు.

## వాడివేడిగా సర్వసభ్య సమావేశం..

**ఎటపాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కాక కామేశ్వరి అధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారులను పలు సమస్యలు పై నిలదీశారు. రైతు యూరియా సరఫరా అలాగే త్రాగునీటి సమస్యలు గురించి వాడివేడిగా చర్చ సాగింది. గోదావరి వరదలు వల్ల రైతులకు వ్యవసాయ సాగుబడి కాలం గడిచిపోతుంది అని కనీసం ఉన్న పంటలకు ఎరువుల అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఈ సమస్యకు పరిష్కారం చూపాలి అని అన్నారు. ముంపు ప్రాంత ప్రజలను అధికారులు పట్టించుకోవడం లేదు అని అన్నారు. ప్రజాప్రతినిధుల గౌరవ వేతనాలు చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశం లో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 9/26/2025 10:50 PM Page 1






## అంగన్వాడీ ఆయా పోస్టుభర్తీకి దరఖాస్తు ఆహ్వానం

**పాడేరు,సెప్టెంబర్26,ప్రభాతవార్త**

పాడేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పీఎం జన్మన్ స్కీం నందు మంజూరైన రణం బడి అంగన్వాడి కేంద్రం కు అంగన్వాడి, ఆయా పోస్ట్ భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందనీ పాడేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి జి.శారదాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంకు ఈనెల 24వ తేదీ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నామని పీఓ శారదాదేవి తెలియజేసారు.మరిన్ని వివరాల కొరకు పాడేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని పని వేళల్లో సంప్రదించాలని ఆమె కోరారు.

## పాత్రికేయుని మాతృమూర్తికి పలువురు సంతాపం

**గూడెం కొత్తవీధి,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



మండలంలోని సాక్షి పాత్రికేయుడు పసుపులేటి రామ్ మోహన్ మాతృమూర్తి అయినా పసుపులేటి నూకాలమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని పాత్రికేయుని స్వగృహంనకు చేరుకొని ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించిన గూడెం కొత్తవీధి వైసిపి నేతలు నూకాలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమం లో జీ.కే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్,ఎంపీపీ బోయిన కుమారి,మండల వైసీపీ వైస్ ప్రెసిడెంట్ వంతల అరుణ్ కుమార్, యూత్ అధ్యక్షులు కొర్ర బాబి, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు,మండల ఎస్టి సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, మండల కార్యదర్శి పాతూను లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం

**చింతపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



స్వస్థ్ నారి సశక్తీ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆరోగ్యపరంగా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైకాపా సీనియర్ నాయకుడు, లంబసింగి మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యపరంగా క్షేమంగా ఉండేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో పేసా కమిటీ మండల కన్వీనర్ సరమండ వెంకట నాగరాజు, తెలుగుదేశం పార్టీ పంచాయతీ ఇంచార్జ్ బోనంగి సోమలింగం పడాల్, ఆసుపత్రి సిబ్బంది, అధిక సంఖ్యలో ఆశా కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి - సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరాలు

**పాడేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,చింతలవీధి గ్రామ సచివాలయంలో నిర్వహించిన "స్వస్త్ నారి - సశక్త్ పరివార్ అభియాన్" ప్రత్యేక వైద్య శిబిరాలను అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. టి. విశ్వేశ్వరరావు నాయుడు హాజరై పరిశీలించడం జరిగిందని మినుములూరు పి.హెచ్.సి వైద్యాధికారి డా. వి సాయిశ్రీ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర రావు నాయుడు మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా 18 సం.లు పై బడిన మహిళలకు వైద్య సేవలు కల్పించుట, గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. వైద్యాధికారి డా. వి సాయిశ్రీ మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన మహిళలకు సాధారణ వ్యాధులు, జీవన శైలి వ్యాధులపై స్క్రీనింగ్ నిర్వహించడం, గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులకు పరీక్షలు చేయుటం, అవసరమైన వారికి చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి సీతమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకరరావు, హెల్త్ సూపర్ వైజర్ పి వరలక్ష్మి, సచివాలయం పరిధి హెల్త్ అసిస్టెంట్ ఎస్ నాగరాజు, ఏ.ఎన్.ఏంలు ఎస్ సుశీల, యం.వి.వి.ఎస్ కుమారి, సి.హెచ్.ఓ సంధ్య, అంగన్వాడీ సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరి కైలాస క్షేత్రంలో ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు

**పాడేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



దుర్గాదేవి ఉత్సవాల్లో భాగంగా పాడేరు గిరి కైలాస క్షేత్రం లో మహిళా ఆధ్యాత్మిక సేవా బృందం ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన కార్యక్రమం శుక్రవారం ఆలయధర్మకర్త మండలి సభ్యురాలు చీపురు రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజలు కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, కొమ్మాజి వెంకటరమణ, యాదగిరి శ్రీనివాసరావు, కీముడు ప్రభాకర్ రావు, వాంతినభ రాజబాబు పోతురాజు రమేష్ నాయుడు,బాబురావు , కోనే శివ, పత్తి మూర్తి గురు స్వామి వియ్యపు ఏడుకొండలస్వామి, మధు కుమార్, రాజు క్రాంతి లిఖిత్ కుమార్ కొండబాబు వెంకటరమణ సింహాద్రి, జాను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి వ్యర్థాల విభజనపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**- ఎంపిడిఓ సీతా మహాలక్ష్మీ**

**చింతపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



తడి,పొడి వ్యర్థాల సేకరణ పై పంచాయతీ కార్య దర్శులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు అవగాహన పెంచుకుని తద్వారా ప్రజలకు వాటిపై అవగాహన కల్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సిహెచ్ సీతామహాలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన చింతపల్లి లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఎంపీటీసీ చిందాడ జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లతో శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చెత్త నుండి సంపద కేంద్రంలో తడి పొడి వ్యర్థాల సేకరణపై పంచాయితీ కార్యదర్శులతో పాటు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి వ్యర్థాల విభజనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాలకు చెందిన పంచాయతీల కార్య దర్శులతో పాటు క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, కార్మికులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి పంచాయితీ లోగల వయ్యాడ, బొరుగుపల్లి గ్రామాల్లో ఉన్న 60 విద్యుత్ స్తంబాలకు దీపాలను ఏర్పాటు చేసినట్లు శుక్రవారం సర్పంచ్ గొల్లపూడి రమణి తెలిపారు. కొండ ప్రాంతాన్ని చేరి ఉన్న ఈ గ్రామాల్లో తక్షణం విద్యుత్ దీపాల ఏర్పాటు చేసినందుకు సర్పంచుకు రెండు గ్రామాల్లోని గిరిజనులు అనందం వ్యక్తం చేశారు.

# పీజీఆర్ఎస్‌కు వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కావాలి

*- అర్జిదారులు మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి*

*- పీజీఆర్ఎస్‌కు 121 వినతులు*

*- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార*

**పాడేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ( పీజీఆర్ఎస్ ) వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాడేరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను కలెక్టర్ స్వీకరించగా, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత ఇందులో భాగస్వామ్యులయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన పీజీఆర్ఎస్ కు 121 వినతులు అందాయని తెలిపారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు మన దగ్గరకు వస్తారని, ఆ నమ్మకాన్ని ప్రతి అధికారి నిలబెట్టుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలన్నీ నిర్దేశిత గడువులోగా పరిష్కారం కావాలని, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం చేయడం వలన అర్జీలు పెండింగ్ ఉండబోవని చెప్పారు. పరిష్కారం అయిన వినతుల పట్ల అర్జీదారులు తమ సంతోషాన్ని వ్యక్తపరచాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలన్నారు.

స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని: పెదబయలు మండలం ఇంజిర పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి రమణమ్మ తమ పంచాయతీ పరిధిలో సుజ్జరీ, తులం, కుమారీ గుంట, కొండ్రు తదితర 8 గ్రామాలకు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు జి. మాడుగుల మండలం వంజరి పంచాయితీకి చెందిన గెమ్మెల చిన్ని తనకు సంబంధించిన జన్మన్ ఇల్లు ప్రపోజ్డ్ స్థలంలో ఉన్నందున బిల్లు పెట్టడం అవదని సాంకేతిక కారణాలు ఉంటే సరిచేసి ఇళ్ళు కట్టుకోవడానికి అవకాశం కల్పించవలసినదిగా కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెద్దబయలు మండలం తాడేవిదిగ్రామస్థులు ఎ. మత్స్య రాజు తనకు సంబంధించిన భూమిలో సుమారు 1200 నీలగిరి వృక్షాలు ఉన్నాయని చెట్లు అమ్ముకొనుటకు రెవెన్యూ, అటవీ శాఖల అనుమతులు కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్ నందా, డిఆర్డిఎ పిడి వి.మురళీ, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.వి.ఎస్. లోకేశ్వర రావు,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, ఆర్అండ్బి ఇఇ బాలసుందర బాబు, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు పి.బి.కె పరిమళ, డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్, ఐటిడిఎ పరిపాలనాధికారి ఎం.హేమలత పలువురు తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## జి.పి.శ్వాస అసోషియేషన్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో గల పంచాయితీ కార్యదర్శుల జి. పి. శ్వాస అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు శుక్రవారం రాజవొమ్మంగిలో జరిగింది. మండల అధ్యక్షులుగా పి నాగేశ్వరరావు (జడ్డంగి) ఉపాధ్యక్షులుగా సంధ్యారాణి (రాజవొమ్మంగి), జనరల్ సెక్రటరీ బి కిషోర్ (లాగరాయి ), అసోసియేట్ సెక్రటరీ పి శివ (శరభవరం) ట్రెజరర్ పి వరప్రసాద్ (చెరుకుం పాలెం) ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గా విజయలక్ష్మి (గడ ఒకుర్తి), బి వెంకటేశ్వరరావు (అమీనాబాద్) శ్యామ్ (వంచంగి)గా ఎన్నికలు కావడం జరిగింది.

## చిన్నతరహా పరిశ్రమల ద్వారా రుణాలు మంజూరు చేయాలి

**- మంత్రి కొండపల్లి శ్రీనివాసరావుకు రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వినతి**

**పాడేరు,సెప్టెంబర్26,ప్రభాతవార్త**



అమరావతి సచివాలయంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ సెర్ప్ ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివానివాసరావు ను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. గిరిజన ప్రాంతంలో నెలకొని ఉన్న సమస్యలతో కూడిన వినతిపత్రం మంత్రికి చైర్మన్ కిడారి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో చిన్న పరిశ్రమలు డ్వాక్రా మహిళల ద్వారా రుణాలు మంజూరు చేసి చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసేలా చూడాలని అదే విధంగా గిరిజన ప్రాంతంలో కూరగాయలు పండించే మాలిలా ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేసి పండించిన కూరగాయల ద్వారా ఆర్థికంగా ఎదిగేలా చూడాలన్నారు. పీఎంఈజీపీ ద్వారా మహిళలకు రుణాలు మంజూరు చేసి కుట్టుమిషన్, విస్తరాకులు వంటి ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి నీ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు.దీనికి రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శానుకూలంగా స్పందించరని అయన అన్నారు.రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వెంట హుకుంపేట మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఆల్ ఇండియా ఎన్‌సిసి ట్రెక్కింగ్ ఎక్స్‌పెడిషన్

**అరకులోయ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**






ఆల్ ఇండియా ఎన్‌సిసి ట్రెక్కింగ్ ఎక్స్ పెడిషన్ కార్యక్రమం శుక్రవారం అరకులోయలో ఉత్సాహంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా ఉన్న క్యాడెట్లు సాహసోపేతమైన, విద్యాపరమైన మరియు సామాజికంగా ముఖ్యమైన కార్యకలాపాలలో పాల్గొనడంతో ఆల్ ఇండియా ఎన్‌సిసి ట్రెక్కింగ్ ఎక్స్‌పెడిషన్ ఉల్లాసభరితంగా కొనసాగింది. దీనిలో భాగంగా మండలంలోని సుంకరమెట్ట గ్రామం నుండి ప్రారంభమైన సవాలుతో కూడిన గాలికొండ శిఖర సమ్మిట్ ట్రెక్‌తో ట్రెక్కింగ్ యాత్ర ప్రారంభమైంది. ట్రెక్కింగ్‌లో క్యాడెట్లు తమ ఓర్పు మరియు క్రమశిక్షణను ప్రదర్శించారు. జోష్‌తో నిండిన క్యాడెట్లు పర్యటనలో భాగంగా ప్రముఖ సందర్శిత ప్రాంతాలైన బొర్రా గుహలు, గిరిజన మ్యూజియం, పద్మపురం గార్డెన్‌లను సందర్శించి ఈ ప్రాంతం యొక్క సహజ మరియు సాంస్కృతిక గొప్పతనాన్ని అన్వేషించారు. సాహసయాత్రకు మించి, క్యాడెట్లు సామాజిక అవగాహన ప్రచారాలలో చురుకుగా పాల్గొన్నారు. అలాగే మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ మరియు "క్లీన్ అరకులోయ ప్లాస్టిక్ రహిత" ర్యాలీని నిర్వహించారు.సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, యువత సాధికారత యొక్క బలమైన సందేశాలను వ్యాప్తిచేశారు. అదే విధంగా క్యాడెట్ల మధ్య మేధోపరంగా ఉత్తేజపరిచే క్విజ్ పోటీతో మొదటిరోజు కార్యక్రమం ముగిసింది.

## జిఎస్టి రేట్‌కట్‌పై అందరికి అవగహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



జిఎస్టి రేట్ కట్‌పై అందరికి అవగహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. జిఎస్టి రేట్ కట్‌పై అవగహన కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం గిరిజన జిల్లా సమాఖ్య కార్యాలయం నుండి ర్యాలీ జిల్లా కలెక్టర్, ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి ముఖ్యంగా జిఎస్టి రేట్ కట్ చేయడం శుభపరిణామం అన్నారు. దాదాపుగా ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయం ప్రజల కోసం వదిలి ప్రజలకి సేవింగ్ పెరగడానికే ఈ కార్యక్రమం అన్నారు. పాడేరులో ఉన్న మహిళలతో ఉంటున్న కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ తో ఇక్కడ ర్యాలీ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకి ఈ జిఎస్టి 20 వలన వచ్చిన రేట్ కట్ గురించిన విషయాలపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం వలన ప్రజలకు ఉపయోగం ఏంటి ఈ రేట్ కట్ సెప్టెంబర్ 22 నుంచి అమలుకు వచ్చిన విషయాలు కూడా ప్రజలకు చెప్పాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఏఏ ఐటమ్స్ దీనికి ముందు అధిక ధరల్లో అధిక పర్సంటేజ్ ఆఫ్ జిఎస్టి లో పెట్టిన ధరలు సెప్టెంబర్ 22 నుంచి కొత్త స్లాబ్ కి వచ్చిన రేట్ కి అమ్మాలి అనే విషయాలు కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు.ఈ అవగహన ర్యాలీలో ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ అధికారి వి మురళీ, జిఎస్టి నోడల్ అధికారి పద్మజా వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## రైతూ సేవ కేంద్రాల కు 12 మెట్రిక్ టన్నుల యూరియా

**గూడెం కొత్తవీధి,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



మండలంలో రెండు రైతు సేవ కేంద్రాలైన సంకాడ, పెదవలసలోని 12 మెట్రిక్ టన్నుల యూరియా తరలించడం జరిగిందని గూడెం కొత్తవీధి మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో శనివారం నుండి రైతులకు యూరియా పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు. ఇతర రైతు సేవ కేంద్రాలకు మరో 20 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతుందని రైతులందరూ యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరంలేదని మండల వ్యవసాయ అధికారి మండల రైతులకు తెలియజేశారు.

## గోదావరి ఎగువ ప్రాంతాల్లో కుంభవృష్టి

**- భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ.. నీట మునిగిన రహదారులు**

**చింతూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



తుఫాను ప్రభావంతో గోదావరి ఎగువ ప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తుంది దాంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ శుక్రవారం మధ్యాహ్నం మొదటి ప్రమాద హెచ్చరికను(43అడుగులు దాటింది) జారీ చేశారు. శుక్రవారం రాత్రికి గోదావరి నది నీటిమట్టం భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరి వరకు చేరుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో చింతూరు, విఆర్ పురం పురం మధ్య వంతెనలు మునిగిపోయి అనేక చోట్ల రహదారులు నీటమునిగి రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు మండలాన్ని కేంద్రానికి కోతవేటు దూరంలో ఉన్న సోకిలేరు నది వంతెన మునిగిపోవడంతో ప్రమాదకర పరిస్థితుల్లో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నదిని దాటుతున్నారు. పాఠశాలకు, కాలేజీలకు శెలవకులు కావడంతో దూరప్రాంతాల నుంచి చింతూరు చేరుకున్న విద్యార్థులు తమ స్వగ్రామాలకు చేరడం కోసం ప్రమాదకర పరిస్థితిలో వాగును దాటుతున్నారు. కొందరు ట్రాక్టర్లను ఉపయోగించి అటు నుంచి ఇటు ఇటు నుంచి అటువైపు నదిని దాటడం గమనార్హం. గోదావరి, శబరి నదుల నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది తాజా పరిస్థితి.

## సూపర్ గిఫ్ట్ ప్రచార బ్యానర్లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్,పీఓ

**పాడేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**




సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అనే ప్రచార బ్యానర్లను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత , జీఎస్టీ అధికారులతో కలిసి పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో శుక్రవారం విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,జి ఎస్టీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో భవానీ భక్తులతో అన్నసమరాధన

**పాడేరు,సెప్టెంబర్26,ప్రభాతవార్త**



పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి వారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాడేరు గ్రామస్తులు కల్లూరు గోవింద్,రాణి దంపతులు మరియు లింగేశ్వర రావు నాగమణి దంపతులు కలసి శుక్రవారం అన్న ప్రసాద కార్యక్రమానికి విరాళం అందజేసారు. దీంతో మైదాన ప్రాంతాల నుంచి శ్రీశ్రీశ్రీ మోదకొండ అమ్మవారిని దర్శించుకునే నిమిత్తం వచ్చిన భవాని భక్తులు,సాధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, సభ్యులు, అమ్మవారి సేవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 15 గ్రామాలను కలిపే రహదారిని మరమ్మతులను చేయించండి

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో 15 గ్రామాల ప్రజలు నిత్యం ఉపయోగించే కొమరాపురం.. పాకవెల్తీ బి. టి రహదారి గోతులు మయంగా మారి ఇబ్బందికరం ఉందని వాతంగి సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మీ, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్, స్థానికులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు.



పదేళ్ల క్రితం నిర్మించిన ఈరహదారికి కనీస మరమ్మత్తులు కూడా చేయలేదని కలెక్టర్ కు సమస్యను వివరించారు. కనీసం మరమ్మతులను చేయించాలని కోరారు. ఈ రహదారిపై వాతంగి, ఒకుర్తి, ఒగిపాలెం, బట్టా వారివీధి, లోదొడ్డి, పూదేడు, కొత్త పూ దేడు, కిండంగి, కేశవరం, పాకవెల్తీ గ్రామాల వారికి ఇదే రహదారి నిత్యం అవసరమని కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిమిరెడ్డి సుబ్బలక్ష్మి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి జాన్ బాబు, బిమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జుర్రా. లక్ష్మయ్య, శెట్టిపల్లిచంద్రమోళి, ఉపాధ్యాయులు మద్ది కొండ నూకరాజు పాల్గొన్నారు

## పంచాయతీ ఆదాయ వనరులు సమీకరణపై శిక్షణ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**



పంచాయితీల ఆధాయ వనరులు సమీకరణపై సర్పంచులకు రెండు రోజులు శిక్షణ కార్యక్రమం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈసందర్భంగా రిసోర్స్ పర్సన్ రవికుమార్ మాట్లాడుతూ పంచాయితీలో ఇంటిపన్నులు, పర్యాటక ప్రాంతాలు, అన్ని రకాల ఆదాయ వనరులు పెంపొందించుకోవడం వల్ల డ్రైయన్లు, కమ్యూనిటీ హాలు, సి. సి. రోడ్లు అన్నీ ఏర్పాటు చేసుకోవచ్చునని అన్నారు. సొంత వనరులు వల్ల 15 ఫైనాన్స్ నిధులు మీద ఆధారపడే పరిస్థితి ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, సర్పంచులు గొల్లపూడి రమణి, ఆగూరి సుభలక్ష్మీ, మిరియాల గణలక్ష్మీ, మిరియాల సత్యవతి, కె. సూరిబాబు, కుంజం జగన్నాధస్వామి, బూసరి సత్యనారాయణ, బుజ్జమ్మ, లోతా రాజ్య లక్ష్మీ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలని సమ్మె నోటీసు

**అరకులోయ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



అరకులోయ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చేనెల 15వ తేదీ నుండి సమ్మె బాట పట్టనన్నారు. ఈ మేరకు శుక్రవారం పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు ముందస్తుగా స్థానిక ఏరియా ఆసుపత్రి ఇన్చార్జి డాక్టర్ రాము కు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు, పెంచిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 15 వ తేదీ నుండి సమ్మెకు వెళుతున్నట్లు కార్మికులు నోటీసులో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆసుపత్రి లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు 2024 సంవత్సరంలో 18 వేల 600 వేతనం చెల్లించాలని జీవో విడుదల చేసిన నేటికీ అమలు కాలేదని, తక్షణమే జీవో అమలు చేయాలని, అదేవిధంగా ఏరియర్స్ చెల్లించాలని ఈ సందర్భంగా కార్మికులు డిమాండ్ చేశారు. ఎఫ్ ఆర్ ఎస్ తో ముడిపెట్టి వేతనాలు చెల్లించాలని ఆలోచన విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రఘు, ద్రౌపతి బాలన్న తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/26/2025 10:50 PM Page 1






# పారిశ్రామిక భద్రతకు ప్రథమ ప్రాధాన్యం

- భద్రత ప్రణామాలు పాటించని పరిశ్రమలపై కఠినమైన చర్యలు
- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**



పారిశ్రామిక భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా పరిగణిస్తూ, ప్రమాదకర పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను తనిఖీ చేసేందుకు ఆడిట్ బృందం పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. జిల్లా యంత్రాగం ప్రజల ప్రాణభద్రతను కాపాడడం, పరిశ్రమల లో సురక్షిత వాతావరణం కల్పించడం మరియు పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో కృషి చేస్తోందన్నారు. కార్మికులు మరియు పారిశ్రామిక భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా పరిగణిస్తూ, పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను తనిఖీ చేసేందుకు ఆడిట్ బృందం పర్యటిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ బృందం పరిశ్రమలలో అమలు చేస్తున్న భద్రతా ప్రమా ణాలు, అత్యవసర పరిస్థితుల నిర్వహణ, కార్మికుల భద్రతా శిక్షణలు, పర్యావరణ రక్షణ చర్యలు వంటిఅంశాలను సమగ్రంగా పరిశీలన చేస్తుందని తెలియజేసారు. భద్రతా ఆడిట్ బృందము యొక్క లక్ష్యం పరిశ్రమలలోని లోపాలను గుర్తించి, అవసరమైన సవరణ చర్యలను తక్షణం సూచిస్తుందన్నారు. కమిటీ నివేదిక ద్వారా పారిశ్రామిక ప్రమాదాలను ముందుగానే నివారించడం సాధ్యమవుతుందన్నారు. ఈ బృందం పరిశ్రమల యాజమాన్యం, కార్మికులు మరియు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ భద్రతా ప్రమాణాలను మరింత బలపరచడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ ఆడిట్‌ను నిర్వహించుచున్నదని తెలిపారు. నేటివరకు 179 పరిశ్రమలను ఈ బృందం పరిశీలించిందని, ఏపీపీసీబీ వారు సూచించిన భద్రత ప్రణామాలు పాటించని 24 పరిశ్రమలకు ఏపీపీసీబీ ద్వారా, బాయిలర్ల శాఖ వారు సూచించిన భద్రత ప్రణామాలు పాటించని 79 పరిశ్రమలకు బాయిలర్ల శాఖ ద్వారా, ఫైర్ సర్వీసెస్ శాఖ వారు సూచించిన భద్రత ప్రణామాలు పాటించని 59 పరిశ్రమలకు ఫైర్ సర్వీసెస్ శాఖ ద్వారా, డ్రగ్స్ కంట్రోల్ శాఖ వారు సూచించిన భద్రత ప్రణామాలు పాటించని 8 పరిశ్రమలకు డ్రగ్స్ కంట్రోల్ శాఖ ద్వారా, ఎలక్ట్రికల్ సేఫ్టీ శాఖ వారు సూచించిన భద్రత ప్రణామాలు పాటించని 179 పరిశ్రమలకు ఎలక్ట్రికల్ సేఫ్టీ శాఖ ద్వారా, ఫ్యాక్టరీస్ శాఖ వారు సూచించిన భద్రత ప్రణామాలు పాటించని 176 పరిశ్రమలకు ఫ్యాక్టరీస్ శాఖ ద్వారా నోటీసులు ఇవ్వబడినవని తెలిపారు. ఈ నోటీసు లు అందుకున్న పరిశ్రమలు సదరు లోపాలను సరిదిద్దుకొని సరియైన భద్రత ప్రణామాలు పాటించుచున్నది, లేనిది పరిశీలించుటకొరకు మరల సదరు పరిశ్రమలను సందర్శించవలసినదిగా ఆడిట్ బృందమును జిల్లా కలెక్టరు ఆదేశించారు. తగుభద్రత ప్రణామాలు పాటించని పరిశ్రమలపై కఠినమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## దుర్గాదేవి అమ్మవారి ఘటాలు ఊరేగింపు

**ఎలమంచిలి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



పట్టణంలోని వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద రాజా భవాని పీఠం వద్ద శుక్రవారం ఉదయం దుర్గాదేవి అమ్మవారి ఘటాలను ఊరేగించారు. తెల్లవారుజామున 6 గంటలకు సుమారు 50 మంది భవాని భక్తులు అమ్మ వారి ఘటాలు ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొలగాని నగేష్, బొడ్డేటి రాము, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారస్తులకు అండగా కూటమి ప్రభుత్వం

- మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి

**ఎలమంచిలి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా ఆధ్వర్యంలో లోక్ కళ్యాణ్ మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, కమిషనర్ ప్రసాద్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లా రమా కుమారి మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులకు అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కలిసి నిర్వహిస్తున్న ఈ లోకకళ్యాణ్ మేళాలో వీధివ్యాపారస్తులకు ఆర్థికంగా భరోసా ఇచ్చేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. పీఎం స్వనిధి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు,మెప్మా సీఎం ఎం పద్మావతి, సిఓ లు సుధారాణి సరళ కుమారి,కుమారి, సిఎల్ఆర్పిలు కృష్ణవేణిసత్య పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులు సూచనలు మేరకే పురుగుమందులు వాడాలి

**ఎలమంచిలి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



మండలంలోని మున్సిపాలిటీ పరిధిలోగల రైతులకు మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు కొన్ని సూచనలు చేశారు. మండలంలో 5000 నుంచి 5200 వరకు వరి నాట్లు పూర్తి అయ్యాయని, కొన్ని ప్రాంతాలలో నాట్లు వేసి 30 రోజులు అవుతున్నది, కొన్ని ప్రాంతాలలో నాట్లు వేసి పది రోజులు కావస్తున్నది కావున రైతులు పురుగుమందుల పిచికారి విషయంలో అవసరం మేరకు పురుగుమందులు పిచికారి చేయాలని దోమ, పాసి తెగులు ఉన్నట్లయితేనే పై మెట్రిజోల్ మరియు హెక్సా కొనుజోల్ 200 లీటర్ల మందు ద్రావణం ఒక ఎకరానికి పిచికారి చేయాలని దోమ ఒక్కటే ఉన్నట్లయితే ఎసిఫేట్ లేదా విప్రో ఫిజిన్ 350 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి అరుణ ,రైతులు సన్యాసినాయుడు వెంకటరమణ, వీరు నాయుడు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి: ఎంపీడీవో దెందుకూరి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు గ్రామస్థాయిలో పనిచేసే సిబ్బందికి సహకరించి కీలకపాత్ర పోషించాలని ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులు పాటు గ్రామీణ అభివృద్ధి ప్రణాళికపై జరిగిన శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ శిక్షణ గ్రామ అభివృద్ధి కి ఎంతో ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే .చలపతిరావు తదితరులు ఉన్నారు.

## నక్కపల్లిలో స్వచ్ఛత హే సేవ.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



నక్కపల్లి గ్రామం పంచాయతీ కార్యదర్శి పీవీపీ రాజశేఖర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం నక్కపల్లి పరిసరాల్లో చెత్తను తొలగించే కార్యక్రమం ప్రజలందరూ భాగస్వామ్యంతో నిర్వహించారు . సచివాలయం సిబ్బంది తోపాటు టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కొప్పిశెట్టి వెంకటేష్, బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు కొల్లాటి దుర్గాప్రసాద్ ,దేవరపు లోవరాజు కలసి ఉదయం నుంచి కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది చిన్ని కుమార్, గాయత్రి, గణేష్, రమణ , పరమేశ్వరి, అంగన్వాడి సిబ్బంది దుర్గారాణి లు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా స్వస్థ్ నారి స్వసక్తి పరివార్ కార్యక్రమాన్ని నక్కపల్లి లోని శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ జయప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించి నఈ కార్యక్రమంలో డాక్టర్ లు స్థానికంగా ఉన్న మహిళలందరికీ శ్రీనివాస్, గంగా విజయలక్ష్మి, సత్యవతిలు ఉచితంగా పరీక్షలు చేసి కావలసిన టిడిపి నియోజకవర్గ కన్వీనర్ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా మందులు అందజేశారు. ఆరోగ్యంపై ఎటువంటి శ్రద్ధ తీసుకోవాలి అనారోగ్యం కలిగితే ఎటువంటి మెడిసిన్ తీసుకోవాలని అనే విషయం పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు కోసూరి శ్రీనివాస రావు, వైబోయిన రమణ, మున్నిషా బేగం, గోవిందు, శంకర్రావు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## రాజాధిరాజ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం ఉపమాక అగ్రహారంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న నవాహ్నిక వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా గురువారం ఉదయం రాజాధిరాజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ జరిగింది. దీనిలో భాగంగా కొండపై గల మూలవిరాట్ స్వామికి ఉదయం అభిషేకము నిత్య ఆరాధనలో నిర్వహించారు. కొండ దిగువనగల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి, ఉపాలయాలలో నిత్య కార్యక్రమములు యధావిధిగా నిర్వహించారు. అనంతరం వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా విశేష ప్రసాద నివేదనలు అర్చనలు పూర్తి చేసి సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో అధిష్టింపజేసి గ్రామ బలిహరణలు పూర్తి చేశారు. స్వామివారి బ్రహ్మోత్సవములను పురస్కరించుకుని స్థానిక హెటిరో పరిశ్రమ యాజమాన్యం వారు ఆలయమునకు వచ్చే భక్తులకు పది రోజులు పాటు ఉచిత అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.

## భారీవర్షాల నేపథ్యంలో కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, ఆగష్టు 26, ప్రభాతవార్త**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రానున్న రెండు రోజులు విస్తారంగా వర్షాలు కురుసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని సహాయం కొరకు కంట్రోల్ రూమ్ నెంబర్లు 08924222888, 08924225999, 08924226599 కు ఫోన్ చేయాలని తెలిపారు.

## పట్టణ సమస్యలపై ఎమ్మెల్యే కొణతాల సమీక్ష జరపాలి

**అనకాపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



పట్టణంలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ స్పందించి, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో సమీక్ష సమావేశం జరపాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు కోరారు. గత ప్రభుత్వంలో నాయకులు ఊకదంపుడు ప్రకటనలే చేసారు తప్ప పనులు ఎక్కడ జరగలేదని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటుతున్న నాయకులు ప్రకటనలు చేయడం తప్పితే వీరు కూడా పనులు చేపట్టడం లేదని అన్నారు. పట్టణ ప్రజలకు త్రాగటానికి మంచినీరు లేదని, రోజుకు గంట మాత్రమే ఇస్తున్నారని, అది కూడా మంచినీరు కాకుండా బురద నీరు ఇస్తున్నారని అన్నారు. అనకాపల్లి పట్టణ ప్రజలు అన్నిటికీ ఇబ్బంది పడుతున్నారని, ఎప్పుడు కరెంటు ఉంటుందోఎప్పుడు పోతాదో తెలియదని, ఉదయం ఒక్క గంటలోనే పట్టణ ప్రజలు అందరూ మంచినీళ్లు పట్టుకోవాలని, లేకపోతే లేనట్టేనని అన్నారు. ఏదైనా అనకాపల్లి నియోజకవర్గ నాయకులు ఎంతో అదృష్టవంతులని, ఏ పనులు చేయకపోయినా సన్మానాలకి సత్కారానికి లోటు లేదని, ప్రజా సమస్యలు వీరికి పట్టవని ఎద్దేవా చేశారు.

## మూడు లక్షల 5 వేల విలువగల గంజాయి పట్టివేత

**కసింకోట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**




వాహనాలు తనిఖీలు చేస్తుండగా అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకున్నట్టు కసింకోట సీఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడుకు వచ్చిన విశ్వసనీయ సమాచారంపై, కశింకోట పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది కలిసి తాళ్లపాలెం గంగాదేవి అమ్మవారి గుడి వద్ద వాహన తనిఖీలు నిర్వహింస్తుండగా ఒక మారుతి స్విఫ్ట్ కారు తనిఖీ చేయగా, ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. వారిలో మాకవరపాలెం మండలం, భీమబోయినపాలెంకి చెందిన డ్రైవర్ మురుకుట్టి ఈశ్వర్ సాయి సతీష్ ను పట్టుకోగా, మరో వ్యక్తి పారిపోయాడని తెలిపారు. కారు డిక్కీలో 5 ప్యాకెట్లలో 30.5 కిలోల గంజాయి (అంచనా విలువ రూ.3,05,000/) లభించగా, స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఇంకా కొంతమంది ఈ కేసులో ప్రధాన పాత్ర వహించినట్లు తెలుస్తుందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మురుకుట్టి ఈశ్వర్ సాయి సతీష్ పై ఇప్పటికే రెండు గంజాయి కేసులు ఉన్నట్లు చెప్పారు. సిఐ అల్లు స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కేసులో ఉన్న మిగతా నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల పిపిపి లీజు నిర్ణయాన్ని రద్దుచేయాలి

**చోడవరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



ప్రభుత్వ వైద్య కళాశాలల పిపిపి లీజు నిర్ణయాన్ని రద్దు చేయాలని జన సాహితి, ఎన్‌వైఎస్ డిమాండ్ శుక్రవారం చోడవరం అంబేద్కర్ భవన్‌లో జన సాహితి సభ్యులు రవి శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వహించగా ఓపిడిఆర్ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు కశిరెడ్డి గౌరీ శంకర్ మాట్లాడుతూ ఈనెల 4 న చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో 17 కొత్త వైద్య కళాశాలలలో పదింటిని పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించడం ఆందోళనకరమన్నారు. ఈ పిపిపి మోడల్ విస్తరిస్తే అన్ని ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ప్రమాదం ఉందనీ, వరల్డ్ బ్యాంక్ ఆదేశాల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈరకమైన వైద్య కళాశాలల ప్రైవేటీకరణ జరుగుతుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువకులు, మేధావులు అన్ని రకాల ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. అన్నారు. జనసాహితి, ఎన్ వై ఎస్ ఈ నిర్ణయాలను ఖండిస్తూ 10 కళాశాలల పిపిపి నిర్ణయాన్ని ఉపసంహరించాలని, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగించే నిర్ణయాన్ని రద్దు చేయాలని, జీవో 107, 108ను రద్దు చేసి 100 సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీచేయాలని, 17 కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓవివిఎస కుమారి, జనసాహితి సభ్యులు నూకచారి,ఎన్ వైఎస్ ప్రతినిధులు రమేష్. ప్రసాద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించాలంటూ మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

**చోడవరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**




మధ్యాహ్న భోజన కార్మికులకు, పారిశుద్ధ్య కార్మికు లకు బకాయి బిల్లులు, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చోడవరం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద భోజన కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మీ మాట్లాడుతూ గత 3 నెలల నుండి బిల్లులు వేతనాలు రిలీజ్ కాలేదని, అలాగే కాలేజీ కి వండి పెడుతున్న కార్మికులకు 2025 జనవరి నుండి 9 నెలల బిల్లులు విడుదల చేయలేదని అన్నారు. ఇలా ఐతే ఈ పథకాన్ని ఎలా నిర్వహించాలని ఆమె ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సేనటేశన్, నైట్ వాచ్ మెన్ లకు, ఎండిఎం కార్మికులకు మూడు నెలలకు ఒకసారి గానీ బిల్లులు రావడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలని, కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని ప్రతి స్కూల్ కి ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని ప్రమాదాల్లో గాయపడుతున్న కార్మికులకు ప్రథమ చికిత్స అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి రాము, కే లక్ష్మీ, ఎర్రయ్యమ్మ, లక్ష్మీ ,అప్పలనరస, సత్యవతి, రామలక్ష్మీ, శానిటేషన్ కార్మికులు మనీ, రత్నం, లోవ. అచ్చియ్యమ్మ, అప్పలనరస, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గాదేవి

**చోడవరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా చోడవరం పాత బస్టాండ్ ఆవరణలో వేచియున్న శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. సందర్భంగా అమ్మవారిని రెండు లక్షల 67 వేల రూపాయల కరెన్సీ నోట్లతో అలంకరించారు. ఉదయం 5 గంటల నుంచి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు,నీరాజన మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ అనంతరం మహాలక్ష్మి దేవి హోమం నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

## తప్పిపోయిన బాలికను అప్పగించిన చోడవరం పోలీస్‌లు

**చోడవరం, సెప్టెంబర్26, ప్రభాతవార్త**



అనంతగిరి మండలానికి చెందిన ఒక బాలి కచోడవరం గిరిజన వసతి గృహంలో ఉంటూ చదువుకుంటుంది. అయితే ఈ నెల 25 వ తేది మధ్యాహ్నం నుంచి ఆమె హాస్టల్ లో కనపడకపోవడంతో చోడవరం పోలీస్ స్టేషన్‌కి ఆమె తండ్రి ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ అప్పలరాజు ఉత్తర్వులు మేరకు ఎస్సై నాగ కార్తీక్ స్టేషన్ సిబ్బంది ఆమెను చాకచక్యంగా మాకవరపాలెంలో పట్టుకొని ఆమె తల్లి దండ్రులకు కేసు రిజిస్టర్ చేసి ఆరు గంటలలోనే అప్పగించడం జరిగిందని సీఐ అప్పలరాజు ఎస్సై కార్తీక్ శుక్రవారం తెలిపారు.

## కొప్పిశెట్టి జన్మదిన వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అభిమానుల మధ్య పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టిబుజ్జి జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాలు చెందిన ప్రముఖులతో పాటు జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ తో పాటు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, కొప్పిశెట్టి వెంకటేష్, కర్రీ వెంకట సత్యనారాయణ( కేవీ), పెద్దిరెడ్డి రమేష్, అల్లాడ తాతారావు, పండు, కోసూరు శ్రీనివాసరావు, నల్లల దొరబాబు, తోలేటి శ్రీను తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**




దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని కాగిత దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక కుంకుమ పూజలు వందలాదిమంది మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారు ఐదవ రోజు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులకు కమిటీ సభ్యులు ప్రసాదలు అందజేశారు. సాయంత్రం అమ్మ ఆలయం వద్ద కనకదుర్గమ్మ పాట ఏర్పాటు చేసారు.

## 13వ రోజు కొనసాగిన మత్స్యకారుల రిలే నిరాహారదీక్షలు .!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని రాజయ్య పేట ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని కొనసాగుతున్న దీక్షలు శుక్రవారం నాటికి పదమూడు ఆ రోజుకు చేరుకుంది శుక్రవారం కూడా నూకతాత గుడి వద్ద కళ్ళు మూసుకుని నిరసన వ్యక్తం చేశారు. బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేసే వరకు ఎన్ని రోజులు అయినా శాంతియుతంగా పోరాడుతామని, ఈ పోరాటం మా ఉపాధి కోసం, భావితరాల భవిష్యత్తు కోసం, పర్యావరణాన్ని కాపాడేందుకు, ప్రజలు ప్రాణాలు కాపాడేందుకు జరుగుతున్న పోరాటం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.జనార్ధన్, తుని ఏరియా నాయకులు వాడబోయిన శివ, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగాంజనేయులు,వై.నాగేష్,సి.హెచ్.కాశీ, బాపూజీ, సోమేశ్వరరావు, పైడితల్లి,పి.నల్ల,రాంచరణ్, సోమేష్,భయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## చోద్యం కనకదుర్గమ్మ ఆలయం వద్దభారీ అన్న సమారాధన

**గొలుగొండ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



మండలంలో ప్రముఖ దేవాలయంగా వీరాజిల్లుతున్న చోద్యం కనకదుర్గమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భవాని భక్తులు మాల ధరించి దీక్షను బూని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వాహకులు బొందల రాజు, వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి గ్రామ పెద్దల సహకారంతో ఏర్పాటు చేశారు. సుమారు 2000 మందికి ఏర్పాటు చేశామని భక్తులంతా వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయంలో అమ్మవారి ప్రతిష్ట జరిగి మూడేళ్లుగా భవాని భక్తులు మాలధారణ కూడా ఆలయం వద్ద జరుగుతుందన్నారు. నిత్య పూజలు అందుకుంటున్న అమ్మవారు దర్శనాల కోసం భక్తులు భారీగా తరలివస్తున్నారని తెలిపారు. మరింత విరాజిల్లే విధంగా ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

## బల్క్‌డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో వైకాపా నేత "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ వద్దు రాజయ్యపేట ముద్దు అంటూ మత్స్యకారులు శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా మద్దతుగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజయ్యపేట మత్స్యకారులకు అండగా ఉంటామని మాట్లాడారు. ఈ కంపెనీలు మత్స్యకారులు పట్టుకొట్టవద్దని రామకృష్ణ అన్నారు ఆయనతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్పిటిసి గోసల కాసులమ్మ, గొర్ల గోవిందు, సురకాసుల గోవిందు, గంటా తిరుపతిరావు తో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక కుంకుమ పూజలు..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 26 ,ప్రభాతవార్త**



పట్టణంలోనే ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాత ఆలయంలో జరుగుతున్న దసరా నవరాత్రుల్లో భాగంగా, శుక్రవారం ఐదో రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు వాసవి మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బండారు సత్య బంగారు శెట్టి మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి ఒక ప్రత్యేక అలంకరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నవరాత్రిపూజలో పాల్గొన్న జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర

**నర్సీపట్నం,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ రావు సాహిబ్ దస్తాల రామారావు పంతులుగారు ప్రథమ గ్రామ పంచాయితీ అధ్యక్షులు, రామారావు పేట ఇండియన్ గ్యాస్ సమీపంలో రాఘవేంద్ర గారి శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఐదవ రోజు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రం సూర్యచంద్ర మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరికీ ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. అమ్మవారి నవరాత్రులు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు.

## కొప్పిశెట్టి బుజ్జి జన్మదిన వేడుకల్లో మండల స్థాయి అధికారులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి జన్మదిన వేడుకలు ఉపమాక గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, కార్యదర్శులు జయప్రకాష్, సచివాలయం సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## పొలం బడి కార్యక్రమం



బాడంగి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

బాడంగి మండలంలో భీమవరం గ్రామంలో పొలం బడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనీలో మొదట క్షేత్ర పరిశీలన చేసి వరి పంటలో నత్రజని ఎరువులు ఎక్కువగా వినియోగిస్తే పురుగులు, తెగుళ్లు పంటలకు ఆసించే అవకాశం ఎక్కువగ ఉంటుందని తెలియ చెయ్యడం జరిగింది పంట ఊడిచే టప్పుడే దూరం దూరంగా నాటడం వలన కాలి బాటలు తీయటం వలన పురుగు తెగులు రావటం తగ్గుతుంది. ఇప్పటికి వరిలో సాంబ మాషురి, సంపద వరి రకాలలో పొడ తెగులు ఆకు ముడత పురుగు గుర్తిచడం జరిగింది. వీటి నివారణకు పొడ తెగులుకు హేక్సకోనాజోలు 2 మిల్లి లీటర్ /లీటర్ నీటికి, పచ్చ పురుగుకు క్లోరోపైరిపాస్ 2 మిల్లి లీటర్ /లీటర్ నీటికి కలిపి 200 లీటర్ నీటితో ఎకరాకు పిచికారి చెయ్యాలని తెలియ చెయ్యడం జరిగింది. వరిలో క్రింది భాగంలో ఆకులు పసుపు రంగుకు మారిన పోటాష్ లోపముగా గుర్తించి ఎకరాకు 20 కేజీల పోటాష్ వేసుకోవలెను అని తెలియపరిచాము. గ్రామ సభ ద్వారా నిర్వహించడం జరిగింది.

## అప్రమత్తంగా ఉండాలి

### ఈవిఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి



నెల్లిమర్ల , సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. షట్టర్లకు వేసిన సీళ్లను తెరిపించి, లోపల గదుల్లో ఉంచిన ఈవిఎంలను పరిశీలించారు. మొత్తం ఏడు నియోజకవర్గాల గదులను తనిఖీ చేశారు. అనంతరం సీళ్లను వేయించారు. గోదాములవద్ద భద్రతను సమీక్షించారు. సీసీ కెమెరాలు, టీవీలను పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆర్‌డిఓ డి.కీర్తి, అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈఈ జేమ్స్, నెల్లిమర్ల తాహసీల్దార్ కె.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ జయరామ్, ఎన్నికల సూపరింటిండెంట్ భాస్కరరావు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ వివిఆర్ జగన్నాధ రావు, నెల్లిమర్ల ఇతర రెవెన్యూ సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు సముద్రపు రామారావు, అప్పికొండ రవికుమార్, రవ్వా నాని,దోమ కామేశ్వరి పాల్గొన్నారు.

## ఆరోగ్య పధకాలు సద్వినియోగం చేసుకోవాలి : టీడీపీ అధ్యక్షుడు




శృంగవరపుకోట,సెప్టెంబర్26, ప్రభాతవార్త

స్వస్థ్ నారీ అభియాన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవా లని మండల టీడీపీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు తెలిపారు.శుక్రవారం మండలంలోని శివరామరాజుపేట గ్రామంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్ నాయుడు పాల్గొని మాట్లాడుతూ మహిళలు బాలికల ఆరోగ్య భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారని తెలిపారు. శిబిరంలో డాక్టర్ పి.శివని పలువురు మహిళలు బాలికలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఎల్.రామకోటి, సిహెచ్ఓ మురళీ, హెచ్ఎస్.మూర్తి,ఎంఎల్ హెచ్పీ శిరీష, వైద్య సిబ్బంది క్రిష్ణం నాయుడు, స్వప్న కుమారి,అంగన్వాడీ కార్యకర్త కనక,ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన మహిళలతోనే దేశ అభివృద్ధి

నెల్లిమర్ల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మహిళలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటేనే కుటుంబం, తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని నగర పంచాయతీ వైస్ చైర్మన్ సము ద్రపు రామారావు అన్నారు. స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగర పంచాయతీలోని జరజాపుపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరాన్ని నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజినీ, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు లాంఛనంగా ప్రారంభిం చారు. వైస్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ జరజాపుపేట ప్రజలందరి కల ప్రభుత్వ హాస్పిటల్ అని హాస్పిటల్ మంజూరు చేసి, హాస్పిటల్ నిర్మాణంకు సహకరించిన గత పాలకులకు ప్రజలందరి తరఫున కృతజ్ఞ తాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి, ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అక్టోబర్ మొదటివారం నుండి మన హాస్పటల్‌కు ప్రతి ఒక్క స్పెషలిస్టు వైద్యులు హాజరవుతున్నందున, ఈ సదా అవకాశాన్ని జరజాపుపేట ప్రజలతో పాటు ఈ చుట్టుపక్క ప్రజలందరూ కూడా సద్వినియోగం పరుచుకోవాలని అన్నారు. ఈ శిబిరానికి గైనకాలజిస్ట్, ఆర్థోపెడిషన్, ఆప్త ఆల్మిస్ట్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్ విభాగాలకు చెందిన వైద్యుల హాజరై రోగులను పరీక్షించారు. శిబిరానికి ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సముద్ర రామారావు తోపాటు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష, 17వ వార్డు కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, నల్లి శ్రీను తుమ్మ నారాయణమూర్తి, మాజీ నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, టిడిపి జనసేన, వైసిపి నాయకులు, హాస్పిటల్ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్స్, అంగన్వాడి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మీకైమేము వెల్ఫేర్ సంస్థవారి మెగా రక్తదాన శిబిరం



సాలూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో కొందరు యువకులు మీకైమేము వెల్ఫేర్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈనెల 28వ తేదీ అమరజీవి భగత్‌సింగ్ జయంతి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం సంస్థ అధ్యక్షుడు దిలీప్ కుమార్ తెలియజేస్తూ రక్తదానం చేస్తే ఇతరుల ప్రాణాలు కాపాడడమే కాకుండా మన ఆరోగ్యం ఎప్పటికప్పుడు మెరుగు పడుతుందన్నారు. అలాగే రక్తదానం చేసేవారు ఈ సెల్ 9966093418 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. సంస్థ సభ్యులు గణపతి, ఈశ్వరరావు పాల్గొన్నారు.

## సంతల్లో కాదు గ్రామాల్లో నిర్వహించాలి..

### స్వస్థ్ నారీ కార్యక్రమాలపై గిరిజన సంఘం మండిపాటు..



శృంగవరపుకోట,సెప్టెంబర్26, ప్రభాతవార్త

మహిళలు బాలికల ఆరోగ్య భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను సంతల్లో కాదు నేరుగా గిరిజన గ్రామాల్లో నిర్వహించాలని రైతు సంఘం నాయకులు గౌరీష్,బీమన్న,చందు, అప్పలస్వామి, అప్పారావు తెలిపారు. శుక్రవారం దబ్బగుంట గ్రామంలో జరిగిన సంతలో నిర్వహించిన వైద్య శిబిరం ఏర్పాటుపై వారు మండిపడ్డారు. ఒకపక్క ఇది మంచి కార్యక్రమం అయినప్పటికీ నేరుగా గ్రామాల్లో నిర్వహిం చాలే తప్పా సంతల్లో శిబిరాలు పెట్టి వైద్యాధికారులు చేతులు దులుపుకొవడం ఎంత వరకు సమంజ సమన్నారు. ఇలా చాలా సార్లు కొండ ప్రాంతం దిగువనే వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని అసలు కొండ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు వైద్యాధికారులు ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని మేము గిరిజనలమనే చిన్నచూపు చూస్తున్నారని వారు ఆరోపించారు. కొండ ప్రాంతాల్లో ఉన్న దారపర్తి గిరిజన పంచాయతీలోని అన్ని గ్రామాల్లో స్వస్థ్ నారీ అభియాన్ కార్యక్రమం కింద వైద్య శిబిరాలు నిర్వహించాలని లేకపోతే ఈవిషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని గిరిజన నాయకులు హెచ్చరించారు.

## నేషనల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీకి ఎం.వి.జి.ఆర్ విద్యార్థులు




విజయనగరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి

ఆలోచనలు, ఆవిష్కరణలు, యువ ప్రతిభను వేడుకగా జరుపుకునే విధంగా, క్యాంపస్‌ను సృజనాత్మకత, జాతీయ ఆకాంక్షల శక్తివంతమైన కేంద్రంగా నిలిపేందుకు, మహారాజ విజయరామ్ గజపతి రాజ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (అటా నమస్) ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్.ఐ.హెచ్) 2025 పోటీను నిర్వహించింది. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, క్లీన్ టెక్నాలజీలు, కృత్రిమ మేధస్సు, బ్లాక్చెయిన్ అంతకు మించి ఉన్న సవాళ్లను పరిష్కరించడానికి భారతదేశ యువత యొక్క చాతుర్యాన్ని ఉప యోగించుకోవడానికి, జాతీయ విద్యా మంత్రిత్వ శాఖ, ఇన్నోవేషన్ సెల్ (ఎం.ఐ.సి) ఏ.ఐ.సి.టీ.ఈ సంయు క్తంగా, ప్రతీ ఏటా జాతీయ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ను నిర్వహిస్తారు. ఈ సంవత్సరం, ఎం.వి.జి.ఆర్ ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీలో ఈ స్ఫూర్తి అద్భుతంగా ప్రతిధ్వనించింది. ఉత్సాహంగా పాల్గొన్న 120 జట్లలో, 50 జట్లు ఇన్స్టిట్యూట్ స్థాయి హ్యాకథాన్ విజేతలుగా నిలిచి, జాతీయ వేదిక పోటీలో తమ స్థానాన్ని సంపాదించుకున్నాయి. ప్రిన్సిపాల్ డా.వై.ఎం.సి.శేఖర్ మాట్లాడుతూ, తరగతి గదులు పాఠ్య పుస్తకాలకు మించి ఆలోచించాలనే విద్యార్థుల సంకల్పాన్ని ప్రశంసించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ల వంటి పోటీలు కేవలం పోటీలు మాత్రమే కాదని, దేశ భవిష్యత్తు ఆవిష్కర్తలను రూపొందించే అవకాశాలు అని ఆయన అన్నారు. కళాశాల సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఎంబెడెడ్ సిస్టమ్స్, ప్రొడక్ట్ డెవలప్మెంట్, సస్టైనబుల్ డెవలప్మెంట్లను సారవంతమైన మైదానాలుగా పనిచేస్తున్నాయని, ఇక్కడ ఆలోచనలు ప్రభావవంతమైన పరిష్కారాలుగా వికసిస్తున్నాయని, ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో ఎం.వి.జి.ఆర్ కళాశాల అచంచలమైన నిబద్ధత గురించి ఆయన నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమ నివేదికను ఎం.వి.జి.ఆర్ ఎస్.ఐ.హెచ్ సమన్వయకర్త ఎం.వంశీకృష్ణ చదివి వినిపించి, ఎంపిక చేసిన జట్లను ప్రకటించారు. అర్హత సాధించిన అన్ని జట్లకు వారి ప్రతిభ, నిబద్ధతను గుర్తిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఆర్ రమేష్, ప్రోవోస్ట్‌బీ ఐ.ఐ.సి అధ్యక్షుడు డా.ఎం.శివ సుబ్రమణ్యం, ఐ.ఐ.సి కన్వీనర్ డా.జి.పవన్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, హాజరయ్యారు.

## కేసులు త్వరితగతిన పరిష్కరించండి : ఎస్.పి.ఏ.ఆర్ దామోదర్



గరివిడి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

కేసులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. గరివిడి పోలీసు స్టేషన్‌ని శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించిన ఆయన స్టేషన్ రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ఎస్ఐ, సిబ్బంది పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్పీ పరిశీలనలో చీపురుపల్లి డిఎస్ పి.సూరాడ రాఘవులు, సిఐ శంకరరావు, ఎస్ఐ లోకేశ్వర రావు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## జాతీయ ఆహారభద్రత అవగాహన ప్రోగ్రాం ఏఓ శిరీషా




సాలూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

సాలూరు మండలం కురుకూటి ఇంకా తోణాం రైతుసేవ కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాలలో పొలం పిలుస్తుంది అలాగే జాతీయ ఆహారభద్రత అవగాహన కార్యక్రమం ఏవో శిరీషా ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం అక్కడ రైతులకు అవగాహన కల్పిస్తూ ఈ నెలాఖరు లోగా తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలన్నారు. అలాగే నత్రజని రసాయనిక ఎరువు యూరియాను నానో యూరియా రూపంలో పంటలకు వినియోగించాలన్నారు. దానివలన నత్రజని అందడమే కాకుండా భూమి,గాలి కలుషిత ప్రభావం తగ్గుతుందని స్పష్టం చేసారు.అంతేకాకుండా చిరుధా న్యాలులో ఒకటైన రాగి పంట యాజమాన్యం అలాగే రాగి పంటకు వచ్చేతెగుళ్లు వివరించి డ్రోన్ ద్వారా రసాయన ఎరువులు ఇంకా పురుగు మందులు పిచకారి గురించి పలు సూచనలు చేశారు. గ్రామ పెద్ద లు,రైతులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలంతా ఆరోగ్యంగా ఉండాలి

### వేపాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డా.వేణు




వేపాడ, సెప్టెంబరు 26,ప్రభాతవార్త:

మహిళలంతా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబ మంతా ఆరోగ్యంగా ఉంటుందని వేపాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డా.వేణు సూచించారు. శుక్రవారం మండలంలోని వావిలపాడు గ్రామంలో ఎస్ఎన్ఎస్పిఏ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో 132 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీల రాజేశ్వరి, గ్రామ పెద్దలు జి.జగన్నాథం నాయుడు, జి దేముడు నాయుడు, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఓ నెంబర్14ను రద్దు చేయాలి..

### భూదోపిడిని ఆపాలి

### -మాభూములు మాకు అప్పగించాలి : నిర్వాసితులు డిమాండ్




శృంగవరపుకోట,సెప్టెంబర్26, ప్రభాతవార్త

మాభూముల్లో పరిశ్రమ ఏర్పాటు చేయకుండా ఎంఎస్ఎం ఈ పార్కు పేరిట జిందాల్ సంస్థ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పాల్పడుతుందని భూనిర్వాసితులు ఆరోపించారు. శుక్రవారం బొడ్డవరలో నిర్వహస్తున్న నిరసనల కార్యక్రమంలో నిర్వాసితులు మాట్లాడుతూ అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని 18ఏళ్ళ క్రితం భూములు తీసుకున్నారని ఎన్నో హామీలిచ్చారని ఇప్పటి వరకు హామీలు నెరవేర్చలేదన్నారు. అలాగే సమస్యలు పరిష్కరించాలని నేటికీ 98రోజులుగా నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం గానీ జిందాల్ యాజమాన్యం గానీ పట్టించుకోలేదన్నారు.ప్రభుత్వం జిందాల్ యాజమాన్యానికి వత్తాసు పలుకుందని ఇది అన్యాయమన్నారు. జీఓ నెంబర్ 14ను వెంటనే రద్దు చేయాలని మాభూములు అప్పగించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని నిర్వాసితులు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున నిర్వాసితులు పాల్గొన్నారు.

## డిగ్రీ రెండవ విడత అడ్మిషన్లు ప్రారంభం : ప్రిన్సిపాల్

శృంగవరపుకోట,సెప్టెంబర్26,ప్రభాతవార్త



ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ విడత ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని డాక్టర్ సిహెచ్ కేశవరావు తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని 29 నుంచి అక్టోబర్ ఒకటవ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని కళాశాలకు వస్తే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధించి బికాంలో చేరే విద్యార్థులు 9000224642 నెంబర్‌కు అలాగే బిఏలో చేరే విద్యార్థులు 72078 80690, బిఎస్సీలో చేరే విద్యార్థులు 9475354647 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# నవరాత్రులలో అమ్మ అనుగ్రహం



**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** నవరాత్రులలో భక్తి శ్రద్ధలతో శ్రీ లలితాంభికా దేవిని పూజిచండం ద్వారా అమ్మ అనుగ్రహం లభిస్తుందని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి అశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో ఐదవ రోజైన శుక్రవారం ఉదయం 5 గంటలకు గర్భాలయంలోని శ్రీ లలింతాభికా దేవి, శ్రీ మహా లక్ష్మీ దేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకు,శ్రీ మహా గణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరల స్వాములకు అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించారు. ఉదయం 6.30కి వేదపారాయణం, శ్రీ మహా రుద్రాభిషేకం, శ్రీ లలింతాభికా దేవి, శ్రీ మహా లక్ష్మీ దేవి, శ్రీ మహా సరస్వతీ దేవిల ఉత్సవ మూర్తులకు అశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు, మహా మంగళ హారతులు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అనుగ్రహ బాషణం చేశారు. 9.30 నుండి మాధ్యాహ్నం 1 గంట వరకు అశ్రమంలోని యాగశాలలో శ్రీ మహా గణేశ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతి హోమం, శ్రీ లక్ష్మీ నృసింహ హోమం, సర్వదేవతా సూక్త హోమం, శ్రీ బాల త్రిపురసుందరీ హోమం, ఆయుష్య హోమాలు నిర్వహించి భగవతి విజయేశ్వరీ దేవి పూర్ణహుతిని హోమ గుండాలలో సమర్పించారు.సాయంత్రం 6.30కి మణి ద్వీప మహా సంస్థానంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన,రాత్రి శ్రీ లలితాంభికా దేవికి శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారం నిర్వహించి, ముత్యాల పందిరి వాహనంపై అశ్రమంలోని మాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గురమ్మలను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతీ ఏర్పాట్లను ఆలయ నిర్వహకులు పులిపాటి విజయ్ భరత్, విజయ్ గోకుల్, సింధూ, సౌమ్య, తదితరులు పర్యవేక్షించారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.




# సామాజిక బాధ్యతతో కార్పొరేట్ కంపెనీలు ముందుకు రావాలి

## వరద బాధితులకు నిత్యావసరాలు అందించడానికి నెస్లే, బోస్కోనెట్ ముందుకు రావడం హార్షణీయం

## పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** సామాజిక బాధ్యతతో కార్పొరేట్ కంపెనీలు ముందుకు రావాలని పర్యావరణ మార్పులతో తలెత్తుతున్న ప్రకృతి వైపరీత్యాలకు అతితక్కువ ఆదాయ వర్గం ప్రజలు బాధితులుగా మారుతున్నారని వారిని ఆదుకోవడానికి నెస్లే, బోస్కోనెట్ వంటి సంస్థలు ముందుకు రావడం గొప్ప అంశమని పౌరసరఫరాలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్ అన్నారు. ఎర్రమంజిల్‌లోని సివిల్‌సప్లయ్‌భవన్‌లో శుక్రవారం నెస్లే, బోస్కోనెట్ వరద ప్రాంతాల బాధితులకు రూపొందిచిన నిత్యావసరాల కిట్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించడంతోపాటు ఆయా జిల్లాల ప్రతినిధులకు స్టాక్‌ను లాంఛనంగా అందించారు.తెలంగాణలో వర్షా కాలంలో సంభవించిన వరదలతో తీవ్ర ఇబ్బందులు పడ్డవారికి నిత్యా వసరాలు సరఫరా చేసేందుకు నెస్లే, బోస్కోనెట్ కిట్ రూపొందించారని తెలిపారు. ఇటీవల వరదలతో ఇబ్బంది పడిన ములుగు,కొత్తగూడెం, ఆసిఫా బాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలో సుమారు ఐదు వేల కిట్లు వరద బాధితులకు పంపిణీ చేయడానికి వారు కిట్స్ ఇచ్చారని తెలిపారు. ప్రతి నిత్యావసర సంచిలో 13 రకాల నిత్యావసరాలు ఉంటాయని ఆయన తెలిపారు. పదికిలోల బియ్యం, కిలో కందిపప్పు,కిలో పెసరపప్పు,కిలో శనిగ పప్పు, కిలో చెక్కర, కిలో ఉప్పు, లీటరు వంటనూనె, ధనియాలు, ఆవాలు, పసుపు, గరం మసాల, చింతపండు వంటి నిత్యావసరాలు వారికి ఇచ్చేలా దాతలు రూపొందించారని తెలిపారు. కామారెడ్డి జిల్లా అసిస్ట్ పోలీస్ కమి షనర్ చైతన్య బి, కామారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంచార్జీ ఫ్లడ్ రిలీఫ్ నర హరి, చర్ల సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ రాజువర్మ, కొత్తగూడం సిఆర్‌పిఎఫ్ డిసి ప్రీత, నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, రియాజ్ అలీ, కొమురం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, యాడ్లికోల్లెక్టర్, ములుగు అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్‌కు కిట్లు అందజేశారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి

# సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 102

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సిఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 102 దరఖాస్తులు అందాయి. భారీ వర్షం కురుస్తున్నప్పటికీ సీఎం ప్రజావాణిపై భరోసాతో ప్రజాభవన్‌కు వచ్చి ప్రజలు తమ సమస్యలపై దం ఖాస్తులు అందజేసారు. వర్షంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రజాభవన్ మెయిన్‌గేటు వద్ద నుంచి ప్రజావాణీ వరకు బ్యాటరీ వెహికిల్ లో సిబ్బంది తరలించారు.

శుక్రవారం అందిన అర్జీలలో పంచా యతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖకు సంబంధించి 34దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 21 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 26 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి 01దరఖాస్తులు వచ్చాయి.ఇతర శాఖలకు సంబంధించి 20దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. సిఎం ప్రజావాణీ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణా ళికా సంఘం వైస్‌ఛైర్మన్ జి. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# మోడల్ స్కూళ్ల టీచర్లకు 010 పద్దు కింద వేతనాలివ్వాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న టీచర్లకు 010 పద్దుకింత వేతనాలను ఇవ్వాలని తెలంగాణ మోడల్ స్కూల్స్ సంఘాల జేఏసి డిమాండ్ చేసింది. శుక్రవారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టిఎస్‌ఎం ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండయ్య అధ్యక్ష్యతన తెలంగాణ మోడల్ స్కూళ్లలోని వివిధ సంఘాల రాష్ట్ర బాధ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంఎస్‌టియు అధ్యక్షుడు యస్. విఠల్, ఎంఎస్‌యుటిఏ రాష్ట్ర అధ్యక్షులు టి అరవింద్‌ఘోష్, టిపిపియుఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేష్ గౌడ్, ఎంఎస్‌యుటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాజిద్, ఎంఎస్‌యుటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివప్రసాద్, ఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రాంతికుమర్,

సాత్విక్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, శ్రీనివాస్, జితేందర్, తిరుమలేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడల్ స్కూళ్లలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్య ల పరిష్కారం కోసం తెలంగాణ మోడల్ స్కూల్ సంఘాల ఐక్యవేదిక ఏర్పాటు చేసుకొని, స్టీరింగ్ కమిటి సభ్యులను నియామించుకున్నట్టు జేఏసి ప్రకటించింది. అనంతరం జేఏసి విధివిదానాలను ప్రకటించారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, నోషనల్ సర్వీస్, పెండింగ్ బకాయిల చెల్లింపు చేపట్టాలని తీర్మానం చేశారు. కారుణ్య నియ మాకాల అంశంపై కూడా చర్చించినట్టు జెఏసి నేతలు తెలిపారు.

# డి సిఎం పవన్ త్వరగా కోలుకోవాలి

## ఆకాంక్షించిన మంత్రి లోకేష్, ఒజి విజయోత్సవాలు అభిమానులతో జరుపుకోవాలి

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన గత నాలుగు రోజులుగా వైరల్ జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారు. దీనిపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పవన్ కల్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, ఓజీ చిత్రం విజయం సాధిం చడంపైనా తన అభినందనలు తెలియజేశారు. పవన్ కల్యాణ్ త్వరగా శక్తిని పుంజుకుని, పూర్తి ఆరోగ్య వంతులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్‌కు మీ సేవలను కొనసాగిస్తూ మాకు స్ఫూర్తినివ్వాలి. అలాగే, మీ అభిమానులు, శ్రేయోభి లాషులతో కలిసి ఓజీ సినిమా అద్భుత విజయాన్ని మీరు జరుపుకోవాలి" అని లోకేశ్ తన సందేశంలో పేర్కొన్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయన త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ గ్యాంగ్ స్టర్ గా నటించిన హై ఓల్టేజ్ యాక్షన్ చిత్రం ఓజీ సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రం ప్రీమియర్స్ నుంచే హిట్ టాక్ సొంతం చేసుకుంది. రివ్యూలన్నీ పాజిటివ్ గా ఉండడంతో పవర్ స్టార్ ఫ్యాన్స్ ఆనందంతో పొంగిపోతున్నారు.

# సిరులనొసగే శ్రీమహాలక్ష్మిదేవిగా దుర్గమ్మ

## - ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శించుకున్న 90వేల మంది భక్తులు - అన్ని క్యూలైన్లు ఉచితమే

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ దసరా ఉత్సవాల్లో శ్రీమహాలక్ష్మి దేవిగా శుక్రవారం భక్తులను కటాక్షించారు. సకల సంపదలనొసగే శ్రీమహాలక్ష్మి దేవి అలంకారం తో పాటు శుక్రవారం కావడంతో సాయంత్రం 5 గంటల వరకు సుమారు 90వేల మంది భక్తులు దుర్గమ్మవారిని దర్శించుకున్నట్లు ఇఒ తెలి పారు. కలెక్టర్ .లక్ష్మీషా, కమీషనర్ .రామచంద్రమోహన్, .ఇఒ వికె .శీనా నాయక్ లు ఏర్పాట్లు ఎప్పటికపుడు పరిశీలిస్తూ భక్తుల మన్ననలందు కున్నారు. వృద్ధులకు, వికలాంగులకు బ్యాటరీ బండ్ల ద్వారా ఆలయానికి తీసుకొచ్చి శ్రీఅమ్మవారి దర శ్నన ఏర్పాటు చేశారు. - కాణిపాకం దేవస్థానం నుండి దుర్గమ్మకు పట్టు వస్త్రాలు: అమ్మల గన్నమ మ్మ దుర్గమ్మ వారికి శ్రీ కాణిపాకం వరసిద్ది వినాయక స్వామివార్ల దేవస్థానం నుండి శుక్ర వారం పట్టు వస్త్రాలు అం దా ం ఖ. వ్రాత లవ ట్టు ఎమ్మెల్యే మురళీ మో హన్, శ్రీ కాణీ పాకం దే వ స్థా నం ఇఒ పెంచల కిషో ర్ తదితర బృందం పట్టువస్త్రాలను తీసుకుని శ్రీ దుర్గమ్మవారి ఆలయానికి రాగా అక్కడ ఇఒ వికె శీనా నాయక్ వేదమంత్రపఠనాలు, మంగళవాయి ద్యాలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిధికి తీసుకెళ్ళారు. అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి , ప్రసాదాలు, మెమొంటో, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- ఐదోరోజు 90,006 భక్తులకు దర్శనం: ఐదవరోజు శుక్రవారం సాయంత్రం 5 గంటలకు మంది భక్తులు దర్శించుకున్నట్లు 90,006 మంది భక్తులు దుర్గమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శించు కున్నట్లు ఇఒ వికె శీనా నాయక్ వెల్లడించారు. 23,656 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు రు.28లక్షల 21,637 ల ఆదాయం వచ్చిందన్నారు. ఆలయంలో శుక్రవా రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



గవర్నర్‌కు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం



అచ్చెన్నాయుడుకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

# ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించాలి

## వైద్య మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** అధికారుల మధ్య సమన్వయం, నిర్లక్ష్యం కారణం గా గత పదేళ్లుగా నీలోఫర్ ఆసుపత్రిలోని నిరుపయోగంగా ఉన్న ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించేలా చర్యలు తీసుకో వాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామో దర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ధర్మశాల భవనాన్ని నిరుపయో గంగా ఉంచడంపై మంత్రి అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఎంతో ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీలోని అనుబంద 10 టీచింగ్ అసుపత్రులలో వైద్య సేవల బలోపేతంపై వైద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి వరసగా సమీ క్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఉస్మానియా మెడికల్ కాలేజీకి అనుబంద కాలేజీ నిలోఫర్ అసుపత్రి లో ఓపి, ఐపి, రోగులకు అందిస్తున్న సేవలు, ఎక్విప్ మెంట్ ఉపయోగం, రిపేర్లు, డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, ఇతర సిబ్బంది, రోగులకు కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. నీలోఫర్ ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంతాల నుండి అసుపత్రికి వచ్చే నిరుపేద కుటుంబాలకు చెందిన రోగుల సహాయకులు ఆసుపత్రి బయట చెట్ల కింద, ఆసుపత్రి రోడ్డు పక్కన ఎదురుచూపులు చూస్తూ నిలువ నీడ లేక పడుతున్న పరిస్థితిపై మంత్రి దామోదర రాజనర్సింహ చలించి పోయా రు. మానవత్వంతో వారిని అక్కున చేర్చుకోవాలని అధికారులను అదేశించారు.

అసుపత్రిలో అన్ని భవనాల పరిస్థితిపై ఆరాతీశారు. నిలోఫర్ అసుపత్రి స్థలంలో రోగుల సహాయకుల కోసం జిహెచ్ఎం సి వారి సహాకారంతో పదేళ్ళ క్రితం నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉన్న విషయాన్ని మంత్రి తెలుసుకున్నారు. అధికా రుల మధ్య సమన్వయం, నిరక్ష య్లం కారణంగా గత పదేళ్ళుగా ధర్మశాల భవనాన్ని రోగుల సహా యకులకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉంచడంపై మంత్రి రాజనర్సింహ అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నిలోఫర్ అసుపత్రిలోని ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించాలని అధికారులను అదేశించారు. మంత్రి అధేశాల మెరకు రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ అధ్యక్షతన నిలోఫర్ అసుపత్రి డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ ఎండి ఫణింద్ర రెడ్డి, డిఎంఈ డాక్టర్ నరేంద్ర, జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, అసుపత్రి సూపరిటెండేంట్ డాక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. అధికారులు ధర్మశాల భవనాన్ని (జీ ప్లస్ 3 భవనంలో 72 రూములు ఉన్నాయి) పరిశీలించారు. నిలోఫర్ అసుపత్రిలో వైద్య చికిత్స కోసం రోగుల సహాయకుల కోసం ధర్మశాల భవనాన్ని స్వాధీనం చేయాలని వైద్య,ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జిహెచ్ఎంసి అదేశించారు. ధర్మశాల భవనంలో గదులను రోగుల సహాయకులకు కేటాయించడం జరిగింది.

## నేటి అలంకరణ

# శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి



"ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం
బింబాధరం పృథుల మౌక్తిక శోభినాశమ్
ఆకర్ణదీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్"

పూర్వం ఆలయంలో అమ్మవారికి వామాచార పద్ధతిలో బట్టలు సమర్పిస్తూ పూజలు జరిగేవట. ఆ కాలంలో ఆలయాన్ని సందర్శించిన శ్రీ శంకరాచార్యుల వారు వామాచార పద్ధతిని తొలగించి దక్షిణాచార పద్ధతిలో నిత్యం అమ్మవారికి పూజలు జరిగేలా ఏర్పాటుచేసి తన దివ్యశక్తితో ఆలయంలో శ్రీచక్రాన్ని ప్రతిష్టించారు. శంకరాచార్యులవారి ఆదేశానుసారం ఆనాటి నుండి ఈనాటి వరకు అమ్మవారి అష్టోత్తరాలు కాకుండా శ్రీలలితా అష్టోత్తరశతనామ, సహస్రనామాలతోనే పూజలు జరుగుతున్నాయి. ఆ కారణంగానే దుర్గాదేవిని శ్రీలలితా త్రిపురసుందరీ దేవిగా అలంకరిస్తారు. శ్రీమహాలక్ష్మీదేవి శ్రీసరస్వతీదేవి ఇరువైపులా నిల్చుని వింజామరలు వీస్తుండగా చిరునవ్వులు చిందిస్తూ చేతిలో చెరుకుగడను ధరించి శివుని వక్షస్థలం మీద ఆసీనురాలైన వరదాభయ మూర్తిగా ప్రకాశించే శ్రీలలితాత్రిపురసుందరీ దేవి త్రిపురాత్రయంలో రెండోశక్తి. దేవీ ఉపాసకులకు ఈమె ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం లలితత్రిపురసుందరీదేవి అమ్మవారు. శ్రీపార్వతి, శ్రీలక్ష్మి, శ్రీసరస్వతుల శక్తులతో కూడిన దివ్యశక్తులను కలిగిన మాతగా శ్రీలలితాత్రిపుర సుందరీదేవి దర్శనమిస్తుంది. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్టా న దేవతగా లలితత్రిపురసుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈ అమ్మవారు. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో కుడివైపున శ్రీలక్ష్మీదేవి, ఎడమవైపున శ్రీసరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. ఇరుపక్కల లక్ష్మీసరస్వతులను ఉంచుకొని, మనం ప్రార్థించిన వెంటనే దారిద్ర్య దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వార్యాభీష్టాలను ఈ అమ్మవారు సిద్ధింపజేస్తుంది. ఈమె శ్రీవిద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, సంహారరూపిణి, కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులకు (ముత్తైదువలకు) ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.

**వస్త్రం:** గంధపు వర్ణం

**పుష్పాలు :** గులాబీలు, తెల్ల పద్మాలు

**నివేదన:** పాలు, పెరుగు, వెన్న, తేనె, బెల్లం, పండ్లు, పాలపొంగలి వంటి బాలబోగం (సారస్వత నైవేద్యం) గారెలు

**మంత్రం:** 'ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రేనమః' అనే మంత్రాన్ని 108సార్లు జపించాలి. శ్రీచక్రానికి లలితా అష్టోత్తరంతో కుంకుమార్చన చేస్తూ మాంగల్యబలం కోరుతూ సువాసినిలు పూజ చేయ్యాలి.

- భట్టిప్రోలు నటరాజ కుమార్

# జల సంరక్షణతోనే జన సంరక్షణ: మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** వర్షపు నీటి సంరక్షణలో తెలంగాణ అగ్రస్థానంలో నిలవడం పట్ల మంత్రి సీతక్క గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో ప్రత్యేకంగా అభినం దించారు. వర్షపు నీటి సంరక్షణలో దేశంలో కెల్లా తెలంగాణ ఉత్తమ రాష్ట్రంగా ఎంపిక కావడం వెనక తెలం గాణ ప్రభుత్వ సంకల్పంతో పాటు, పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారుల సమన్వయం, క్షేత్రస్థాయి సిబ్బంది తోడ్పాటు ఎంతగానో ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. జల సంరక్షణతోనే జన సంరక్షణ సాధ్యమవుతుందని, జల సంరక్షణలో భాగమైన గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బందినీ అభినంది స్తున్నట్లు చెప్పారు. గురువారం కేంద్రం ప్రకటిం చిన జల సంచాయ్ జన భాగీదారీ 1.0 విభాగంలో తెలంగాణకు అగ్రస్థానం దక్కింది.

తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధిశాఖ ఆధ్వర్యంలో 5,20,362 వర్షపు నీటి సంరక్షణ పనులు పూర్తి అయ్యాయి. చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతలు,రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ వంటి పనుల్లో తెలంగాణ దేశంలో తొలి స్థానంలో నిలి చింది. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణ విజయ వంతమైంది. అయితే 5 లక్షలకు పైగా వర్షపునీటి సంరక్షణ పనులను పూర్తి చేయడంలో పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి శాఖ కీలకంగా వ్యవహరించింది. ఈ విజయానికి కారణమైన తెలం గాణ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని సచివాలయంలో మంత్రి ప్రత్యేకంగా అభినందించడంతో ఆ శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# మద్యం షాపులకు రిజర్వేషన్ల కేటాయింపులు పూర్తి

## రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు..

## గౌడలకు 393, ఎస్సీలకు 262, ఎస్టీలకు 131 కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొత్తంగా 2620 మద్యం షాపులకు రిజర్వేషన్ల ఖరారు పూర్తి చేశారు. మద్యం దుకాణాల్లో గౌడలకు, ఎస్సీలకు, ఎస్టీలకు రిజర్వేషన్ల ప్రక్రియ అయా జిల్లా కలెక్టర్ల సమ క్షంలో డ్రా పద్దతిలో కేటాయింపులు జరిగాయి. కొత్త మద్యం దుకాణాలకు నోటీఫికేషన్ వెలువరించారు. అనం తరం రిజర్వేషన్ల ప్రక్రియ కూడ పూర్తి చేశారు. దరఖా స్తుల వేయడమే తరువాయిగా మిగిలింది. దరఖాస్తు దారులు రిజర్వేషన్లకు సంబంధించిన మద్యం షాపులకు మినహా మిగిలిన మద్యం షాపులకు ఎన్ని దరఖాస్తులైన చేసుకునే అవకాశం కల్పించారు. దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం ప్రారంభమైంది. అక్టోబరు 18 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆక్టోబరు 23న డ్రా పద్దతిలో మద్యం దుకాణాల యజమాను లను లాటరీ పద్దతిలో ఎంపిక చేయనున్నారు. దరఖాస్తుదారులు ప్రధానంగా మద్యం దుకా ణానికి దరఖాస్తుకు రూ.3 లక్షల డీడీ కాని, చలాన్ ద్వారా రుసుం చెల్లించాల్సి ఉంటంది. రిజర్వేషన్ల కోటా ఉన్న వారికి కూడ ఇదే పద్దతులు వర్తిసాయని ఎక్సైజ్ అధికా రులు తెలిపారు. దరఖాస్తుతోపాటు మూడు కలర్ పాస్‌పోర్టు ఫోటోలు, ఆధార్, పాన్‌కార్డుల జీరాక్స్ కాపీ లను జత పరుచాల్సిందన్నారు. దరఖాస్తుల కోసం డీడీలను కాని చాలన్ల ద్వారా కాని ఆయ డీపీఓ పేరున తీయాల్సి ఉంటుందన్నారు. మద్యం దుకాణాల రిజర్వేషన్ల వివరాలు జిల్లాల వారిగా ఇలా ఉన్నాయి :ఆదిలాబాద్‌కు 40 వైన్‌షాపులు కేటాయించగా వాటిలో 1 గౌడ, ఎస్సీ 5, 9 ఎస్టీలకు కేటాయించారు. ఆసి ఫాబాద్‌లో 32 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 2, ఎస్సీ 4, ఎస్టీలకు 5, మంచిర్యాలలో 73 వైన్ షాప్‌లు కేటాయించగా వాటిలో 6 గౌడ, ఎస్సీకు 10, ఎస్టీలకు 6, నిర్మల్లో 47 ఉండగా వాటిలో గౌడకు 3, ఎస్సిలకు 5, ఎస్టీలకు 1, హైదరాబాద్‌లో 82 ఉండగా వాటిలో గౌడకు 3, ఎస్సీలకు 5, ఎస్టీలకు 1, సికిందరా బాద్‌లో 97 వైన్‌షాపులకు గాను 6 గౌడ,ఎస్సీలకు 7, ఎస్టీలకు 1,జగిత్యాలలో 71 ఉండగా వాటిలో గౌడకు 14, ఎస్సీలకు 8, ఎస్టీలకు ఎటువంటి రిజర్వేషన్ కల్పించ లేదు. అదేవిధంగా కరీంనగర్‌లో 94 వైన్‌షాపులకు 17 గౌడ, ఎస్సీలకు 9, పెద్దపల్లిలో 74 ఉండగా వాటిలో గౌడలకు 13, ఎస్సీకు 8,సిరిసిల్లలో 48 వైన్‌షాపులు ఉండగా వాటిలో 9 గౌడకు, ఎస్సీలకు 5, ఖమ్మంలో 116 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 18, ఎస్సీలకు 14. ఎస్టీలకు 8,కొత్తగూడెంలో 88 వైన్‌షాపులకు గాను 6 గౌడ, 7 ఎస్సీ,44 ఎస్టీలకు, గద్వాల్లో 34 ఉండగా వాటిలో గౌడకు 5,ఎస్సీలకు 6,మహాబూబ్‌నగర్‌లో 90 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడ 14, ఎస్సీలకు 10, ఎస్టీలకు 3, నాగర్‌కర్నూల్‌లో 67 వైన్ షాపులు ఉండగా వాటిలో గౌడకు 9, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4,వనపర్తిలో 36 వైన్‌షాపులు ఉండగా 4 గౌడ, ఎస్సీ5, ఎస్టీ 1లకు మెదక్‌లో 49వైన్ షాపులు ఉండగా గౌడకు 9,ఎస్సీలకు 6, ఎస్టీలకు 1, రంగారెడ్డిలో 101 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 9, ఎస్సీలకు 13, ఎస్టీలకు 2, సిద్ధిపేటలో 93 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 16, ఎస్సీలకు 19, నల్గొండలో 154 వైన్‌షాపులు ఉండగా గౌడకు 34, ఎస్సీలకు 14, ఎస్టీలకు 4, సూర్యపేటలో 93 వైన్‌పులు ఉండగా వాటిలో గౌడ 27,ఎస్సీలకు 10, ఎస్టీలకు 3, భువనగిరిలో 82 వైన్‌షాపులు ఉండగా వాటిలో 21 గౌడ,7 ఎస్సీ, ఎస్టీలకు 1, కామారెడ్డిలో 49 వైన్‌షాపులు ఉండగా వాటిలో 7 గౌడ,5 ఎస్సీ, 2 ఎస్టీ, నిజామాబాద్‌లో 102 వైన్‌షాపులకు గాను 11 గౌడ,11 ఎస్సీ,2 ఎస్టీ, మల్కాజిగిరిలో 88 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 12, ఎస్సీలకు 7, ఎస్టీలకు 1, మేడ్చల్‌ల్లో 118 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 11, ఎస్సీకి 5 ఎస్టీకి 1, సరూర్‌నగర్‌లో 138 వైన్‌షాపులు ఉన్నాయి.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.

**ape-Procurement Tender Notice**
Tenders are invited from APEPDCL for supply of Various types of MCCBs through ape-Procurement. For further details please visit www.apeprocurement.gov.in.

**GeM Tender Notice**
Tenders are invited from APEPDCL for supply of 63 kVA & 25 kVA DTRs through GeM Portal. For further details please visit https://gem.gov.in/ Phone No.: 0891-2582302, 303, Email: cgm_pmm@apeasternpower.com

Advt-92 Sd/- Chief General Manager /P&MM (FAC)

27-09pg8.qxd OK:27-09pg8.qxd 1/1/02 6:58 AM Page 1



# మహిళల ఖాతాల్లోకి నేరుగా రూ.10 వేలు

## ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్‌యోజన ప్రారంభించిన ప్రధాని మోడీ



**పాట్నా,సెప్టెంబరు 26:** బీహార్‌లో మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ఓ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ పథకం కింద తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 10,000 చొప్పున జమ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకేసారి మొత్తం రూ. 7,500 కోట్లను లబ్ధిదారులకు బదిలీ చేశారు. ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం పాట్నాలో జరగ్గా, ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పాట్నాలోని కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కొందరు లబ్ధిదారులతో ముచ్చటించారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 30 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరవడం వల్లే ఇప్పుడు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేయగలుగుతున్నామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. "ఒకప్పుడు కేంద్రం 100 రూపాయలు పంపిస్తే, ప్రజలకు చేరేసరికి 15 రూపాయలే మిగిలేవని ఓ మాజీ ప్రధాని చెప్పారు. కానీ ఈ రోజు, ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళుతోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు అందించిన రూ. 10,000 సాయంతో వ్యాపారంలో రాణించిన మహిళలకు భవిష్యత్తులో రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, కోటికి పైగా 'జీవికా దీదీ'లతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవితాలను మార్చామని నితీశ్ కుమార్ వివరించారు. ఇదే సమయంలో ఆయన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. 2005కు ముందు రాష్ట్రాన్ని పాలించిన వారు, పదవి పోగానే తమ భార్యను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. మొత్తం 3.06 కోట్ల దరఖాస్తులు రాగా, తొలి దశలో 75 లక్షల మందిని ఎంపిక చేసినట్లు ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తెలిపారు. 2025లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఈ భారీ పథకాన్ని ప్రారంభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

### రాహుల్ అమెరికా ప్రసంగ వివాదం
## కాంగ్రెస్ అగ్రనేతకు హైకోర్టులో చుక్కెదురు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అలహాబాద్ హైకోర్టులో చుక్కెదురైంది. తన వ్యాఖ్యలపై దర్యాప్తుకు వారణాసి ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో రాహుల్ వ్యాఖ్యలపై విచారణకు మార్గం సుగమమయింది. గతేడాది అమెరికా పర్యటనలో ఓ వర్గాన్ని ఉద్దేశించి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై వారణాసి ప్రత్యేక కోర్టు రివిజన్‌పిటిషన్‌ను స్వీకరించింది. దీనిని సవాల్‌చేస్తూ రాహుల్ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం దానిని తోసిపుచ్చింది. అమెరికా పర్యటనలో భాగంగా గతేడాది వర్జీనియాలో భారతీయ సంతతి ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్‌గాంధీ కొన్ని వర్గాలు,భాషలు, మతాలను ఆర్ఎస్ఎస్ అభద్రతాభావానికి గురిచేస్తుందని ఆరోపించారు. ఇలా భారత్‌లో మత స్వేచ్ఛపైనే పోరాటం జరుగుతుందని, రాజకీయ గురించి కాదన్నారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు బదులిస్తూముందు కూర్చొన్న వారిలో తలపాగాతో ఉన్న వ్యక్తిని ఉద్దేశిస్తూ సిక్కులు తలపాగాలు, కడియాలు ధరించవచ్చా? వారు గురుద్వారాకు వెళ్లగలుగుతున్నారా?అనే వాటిపైనే భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. అన్ని మతాలకు ఇదే పరిస్థితి తప్పడం లేదన్నారు. ఈ వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా తప్పుపట్టింది.

## టాయిలెట్‌లో 40 మంది బాలికల నిర్బంధం
### యుపిలోని ఓ మదర్సాలో ఘటన వెలుగులోకి

**బహ్రైచ్, సెప్టెంబరు 26:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బహ్రైచ్‌లో అనుమతిలేని ఓ మదర్సాలో టాయిలెట్‌లో 40 బాలికలను నిర్బంధించిన ఘటన వెలుగుచూసింది. బాధితులంతా 9-14 ఏళ్ల లోపు వారే. మదర్సాపై నిత్యం ఫిర్యాదులు వస్తుండడంతో పయాగ్‌పూర్ సబ్‌డివిజనల్ మెజిస్ట్రేట్ (ఎస్‌డీఎం) అశ్విని కుమార్ పాండే పోలీసుల బందోబస్తు మధ్య తనిఖీలు నిర్వహించారు. పయాగ్‌పూర్ మండలంలోని పహల్వారా గ్రామంలో మూడంతస్థుల భవనంలో నిర్వహిస్తున్న మదర్సాకు ఎలాంటి అనుమతి లేవని గుర్తించారు.

టాయిలెట్లకు తాళాలు వేసి ఉండటాన్ని గమనించిన మహిళా పోలీసులు బలవంతంగా వాటిని తెరిచిచూడగా, బాలికలను బంధించిన విషయం వెలుగు చూసింది. ఆ మదర్సాపై ఎస్‌డీఎం ఆరా తీయగా, మూడేళ్ల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా నిర్వహిస్తున్నట్లు తేలింది.

బాలికలను స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు చెందిన పునరావాస కేంద్రానికి తరలించారు. మదర్సాపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు.అటు పోలీసులు మదర్సా నిర్వాహకులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## లాకప్ డెత్ కేసు: నలుగురు పోలీసులకు 11యేళ్లు జైలు

**మరో ఇద్దరు సిఐ, ఎస్‌ఐల సస్పెన్షన్**

**మద్రాసు హైకోర్టు బెంచ్ సంచలన తీర్పు**

**డాక్టర్ల మెడికల్ రిపోర్టులపై మండిపాటు**

**శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**మదురై, సెప్టెంబరు 26:** ఓ లాకప్ డెత్ కేసులో నలుగురు తమిళనాడు పోలీసులకు మదురై హైకోర్టు ధర్మాసనం కోర్టు 11 ఏళ్ల జైలు శిక్ష విధించింది. శిక్ష పడిన వారిలో ఇన్‌స్పెక్టర్ అలెక్స్ రాజ్, కానిస్టేబుళ్లఉ సతీష్, రవి, రవి చంద్రన్‌లకు ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను తుడిచేయడానికి ప్రయత్నించారనే ఆరోపణలపై ఇన్‌స్పెక్టర్ ప్రేమచంద్రన్, సబ్‌ఇన్‌స్పెక్టర్ కన్నన్, మరో ఇన్‌స్పెక్టర్ అరుణాచలంపై కొత్తగా చార్జిషీట్ దాఖలు చేయాలని క్రైమ్ బ్రాంచ్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీబీ సీఐడీ)లను న్యాయస్థానం ఆదేశించింది. ప్రేమచంద్రన్, కన్నన్ రిటైర్డ్ కాగా, ఇప్పటికీ సర్వీసులో ఉన్న ఇన్‌స్పెక్టర్ అరుణాచలంను వెంటనే సస్పెండ్ చేయాలని ఉత్తర్వులిచ్చింది.

అదనంగా కస్టోడియల్ హింసను కప్పిపుచ్చడానికి మెడికల్ రికార్డులను తారుమారు చేశారనే ఆరోపణలతో ప్రభుత్వ వైద్యులను కోర్టు తీవ్రంగా మందలించింది. పోస్టుమార్టం నిర్వహించిన డాక్టర్ జయకుమార్, ఆస్పత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలతపై తమ నివేదికలలో గాయాల వివరాలను దాచినందుకు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇక కేసు విషయానికొస్తే, 2019లో 17ఏళ్ల ముత్తు కార్తీక్ అనే యువకుడిని ఓ క్రిమినల్ కేసులో విచారణ కోసం ఎస్ఎస్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తీసుకెళ్లారు. విచారణ సమయంలో పోలీసులు నిందితుడిపై దారుణంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డాడు. అచేతనంగా పడిపోవడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యు లు ధ్రువీకరించారు. తమ కుమారుడిని పోలీసులే చంపేశారు, తనకు న్యాయం చేయాలని కోరుతూ మృతుడి తల్లి జయ మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సీబీసీఐడీ దర్యాప్తుకు ఆదేశించింది. సీబీసీఐడీ దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేయడం, దానిపై సుదీర్ఘ విచారణ అనంతరం నలుగురు పోలీసులకు 11ఏళ్ల జైలు శిక్ష విధించింది.



## భారత్- అమెరికా మధ్య త్వరలోనే వాణిజ్య ఒప్పందం
### యుఎస్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయెల్ చర్చలు
### సానుకూల స్పందన వచ్చిందని సంకేతాలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 26:** భారత్ - అమెరికా మధ్య సుంకాల ప్రతిష్టంభనకు తెరదించి, సాధ్యమైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం జరిగేలా ఇరుదేశాలు చర్చలు ప్రారంభించాయి. ఇటీవల న్యూఢిల్లీకి వచ్చిన అమెరికా ప్రతినిధి బృందం భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారులతో చర్చలు జరిపారు. తాజాగా కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూఎస్ వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారుల ప్రతినిధి బృందంతో చర్చలు జరిపారు. ద్వైపాక్షిక ఒప్పందంలోని వివిధ అంశాలపై అభిప్రాయా లను మార్పిడి చేసుకున్నాయి. రెండు దేశాలకు ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించడానికి పరస్పరం అంగీకరిం చినట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "ద్వైపాక్షిక సమస్యలపై అమెరికాలో చర్చలు జరిగాయి. వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ అయి, వివిధ అంశాలపై చర్చలు జరిపింది. ఒప్పందంకు సంబంధించి ఇరువైపులా అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నారు. పరస్పర ప్రయోజన కరమైన వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించే లక్ష్యంగా చర్చలు కొనసాగాయి అని పేర్కొంది. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై యూఎస్ వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్, భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియా గోర్‌తో పీయూష్ గోయెల్ సమావేశమయ్యారు. 'ఒప్పందంలోని వివిధ అంశాలపై ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. ఒప్పందం రూపురేఖలపై ఇరుపక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయి. పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించాలని నిర్ణయించాయి' అని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశాల్లో సానుకూల స్పందన లభించిందని పేర్కొంది.

## లడఖ్‌లో ఘర్షణలు.. వాంగ్‌చుక్ అరెస్ట్



**లెహ్, సెప్టెంబరు 26:** లడఖ్‌కు రాష్ట్ర సాధన కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లడఖ్‌కు హోదా ఇవ్వాలనే డిమాండ్‌తో బుధవారం చేపట్టిన నిరసన కార్యక్రమం ఘర్షణలకు దారితీసింది. ఈ ఘర్షణలకు వాంగ్‌చుక్ రెచ్చగొట్టే ప్రకటనలే కారణమని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలోనే వాంగ్‌చుక్‌ను అరెస్టు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. బుధవారం లడఖ్‌లో జరిగిన హింసాకాండలో నలుగురు మృతిచెందగా, భద్రతా సిబ్బందితో సహా 50 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. విదేశీ సహకారం (నియంత్రణ) చట్టం (ఎస్‌సీఆర్‌ఏ) 2010 కింద విదేశాల నుండి స్వీకరించడానికి వాంగ్‌చుక్ లాభాపేక్షలేని స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్ రిజిస్ట్రేషన్‌ను హోంమంత్రిత్వ శాఖ రద్దు చేసిన మరుసటి వాంగ్‌చుక్ అరెస్టు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. వాంగ్‌చుక్ మీడియాతో మాట్లాడుతూ 'తన సంస్థ లాభాపేక్షలేనిది, విదేశీ విరాళాలను స్వీకరించలేదు. యూఎన్, స్విస్, ఇటాలియన్ సంస్థలతో వ్యాపార లావాదేవీలు నిర్వహించింది. అన్ని పన్నులు చెల్లించింది' అని వివరించారు.

## ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో రోహిత్, కోహ్లీకి షాక్

**ఆట**

### స్క్వాడ్‌లో బిగ్ స్టార్స్‌కు ప్లేస్ మిస్
### సెలక్టర్ల ప్లాన్ ఛేంజ్



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కోలుకోలేని షాక్ ఇచ్చింది. ఆస్ట్రేలియాతో ఈ నెల 30 నుండి ప్రారంభం కానున్న వన్డే సిరీస్ కోసం ఇండియా జట్టును ప్రకటించారు. ఈ జట్టు ఎంపికలో బిసిసిఐ సెలక్టర్లు అనూహ్య మార్పులు చేశారు. రోహిత్, కోహ్లీ పేర్లు జట్టులోలేవు. యువఆటగాళ్లకు అవకాశం ఇస్తూ, శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఈ ఆసియా కప్‌లో తన విధ్వంసక ఫామ్‌తో ఆకట్టుకున్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మకూడా ఈ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అతడు రెండో, మూడో వన్డేలలో ఇండియా తరఫున ఆడను న్నాడు. ఈ సిరీస్ అతనికి ఒక కీలకమైన అగ్నిపరీక్షగా నిలవనుంది. కాగా సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు రోహిత్, కోహ్లీ ఇద్దరూ ఇండియా తరఫున ఆడాలని భావిస్తూ అందుకు సిద్ధమవుతున్న తరుణంలో సెలక్టర్లు తీసుకున్న నిర్ణయం పెద్ద షాక్‌కు గురి చేసింది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు తలపడే టీమిండియా స్క్వాడ్‌లో వీరిద్దరికి చోటు కల్పించకుండా అనూహ్యంగా సెలక్టర్లు తమ ప్లాన్‌ను మార్పుచుకున్నట్లు తెలుస్తోంది. దీంతోనే వారిద్దరిని భారత్ జట్టుకు దూరంగా ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది. బిసిసిఐ ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బిసిసిఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్క్వాడ్‌లను ఎంపిక చేసింది. మొదటి వన్డేకు ఇండియా స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభ సిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్ ఉండగా, రెండు, మూడో వన్డేలకు ఇండియా స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్‌కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు.

## మహిళల వన్‌డేలో ఇండియా విక్టరీ
### న్యూజిలాండ్‌పై 4 వికెట్లు తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్ వార్మప్ మ్యాచ్‌లో షఫాలీ వర్మ, మమత మడివాలా అర్ధ సెంచరీల కారణంగా ఇండియా జట్టు న్యూజిలాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్ 2లో జరిగిన మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 273 పరుగులు చేసింది. వర్షం కారణంగా ఇండియా లక్ష్యాన్ని డిఎల్ఎస్ పద్ధతి ప్రకారం 40 ఓవర్లలో 224 పరుగులకు సవరించారు. 2000 తర్వాత తొలిసారిగా వన్డే ప్రపంచ కప్ గెలవాలనే లక్ష్యంతో ఉన్న వైట్ ఫెర్న్స్ జట్టును ఆతిథ్య ఇండియా మూడు బంతుల్లోనే ఓడించి లక్ష్యాన్ని చేరుకుంది. షఫాలి 49 బంతుల్లో 11 బౌండరీలు, ఒక సిక్సర్ తో 70 పరుగులు చేసింది. కానీ వృందా దినేష్, ధారా గుజ్జర్, తేజల్ హసబ్నిస్ తదితరులు త్వరితగతిన వెనుదిరగడంతో, ఇండియా 6 వికెట్లు కోల్పోయి 121 పరుగులతో ప్రమాదకర స్థితిని ఎదుర్కొంది. వికెట్ కీపర్‌బ్యాటర్ మమత 60 బంతుల్లో 56 నాటౌట్ పరుగులు చేసి, ఆరు ఫోర్లు, ఒక సిక్స్‌తో అజేయంగా నిలిచింది. ఆల్ రౌండర్ మిన్ను మణి ఆమెకు మద్దతుగా 53 బంతుల్లో 39 పరుగులు చేసి, మూడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 6 వికెట్లు నష్టానికి 226 పరుగులు చేసి విజయం సాధించింది. ఇక న్యూజిలాండ్ జట్టు సుజీ బేట్, జార్జియా ప్లిమ్మర్ ఔట్ కావడం, కెప్టెన్ సోఫీ డివైన్ (34) మరియు మాడీ గ్రీన్ (30) ప్రతిఘటించినప్పటికీ, భారత బౌలర్ల ధాటికి 5 వికెట్లు కోల్పోయి 85 పరుగుల వద్ద న్యూజిలాండ్ తక్కువ స్కోరుకే అవుట్ అయ్యే పరిస్థితి ఎదురైంది. ఇసాబెల్లా 100 బంతుల్లో 15 ఫోర్లు మరియు ఒక సిక్సర్‌తో 101 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు చేసింది. దీంతో న్యూజిలాండ్ 50 ఓవర్లలో 273/9 స్కోరు చేసింది. ఇండియా తరఫున పేసర్ సయాలి సత్ఘారే 3/45తో అత్యుత్తమ బౌలర్‌గా నిలవగా, మిన్ను, టైటాస్ సాధు, సైమా ఠాకూర్, ప్రియా మిశ్రా, తనూజా కన్వర్, ప్రేమా రావత్ తలా ఒక వికెట్ తీశారు.

### జూనియర్ ప్రపంచ కప్‌లో
## జోనాథన్‌కు స్వర్ణం రష్మికకు రజతం



**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్-2025, భారత్ టీనేజర్ జోనాథన్ స్వర్ణంతో అందరి దృష్టిని ఆకర్షించగా, భారత్‌కే చెందిన రష్మిక సహగల్ రష్మిక రజతం గెలుచుకుంది. జూనియర్ ప్రపంచ కప్‌లో రెండో రోజు శుక్రవారం భారత్‌కు చెందిన 16 ఏళ్ల జోనాథన్ గవిన్ ఆంటోనీపురుషుల 10 మీటర్లఎయిర్ పిస్టల్ టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించాడు. 586-19+తో అర్హతలో అగ్రస్థానంలో నిలిచిన అతడు 10 సెకన్లలో 24 షాట్‌లలో 21 షాట్‌లుషూట్ చేసి 8.5 పాయింట్ల తేడాతో స్వర్ణం సాధించాడు. ఇటలీకి చెందిన లూకా అరిఘి 236.3 (572-21+)తో రజతం, స్పెయిన్‌కు చెందిన లూకాస్ సాంచెజ్ టోమ్ 215.1 (573-11+)తో కాంస్యం గెలుచుకున్నాడు. వ్యక్తిగత తటస్థ అథ్లెట్ వ్లాడిస్లావ్ మకరోవ్ (194.3), ఇగోర్ టుపిట్సిన్ (134.9) వరుసగా నాలుగు మరియు ఏడవ స్థానాల్లో నిలిచారు. కాగా మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్లో వ్యక్తిగత తటస్థ అథ్లెట్ ఎవెలినా షియానా 240.9 పాయింట్లతో స్వర్ణం సాధించింది. 573-17తో ఐదవ అర్హత సాధించిన భారత్‌కు చెందిన రష్మిక సహగల్ తీవ్రంగా పోరాడినప్పటికీ ఓడిపోయింది.

**వాణిజ్యం**

## ప్రైమ్‌సేవలపై ఫిర్యాదులకు దిగివచ్చిన అమెజాన్
### రూ.22,178 కోట్లు చెల్లించేందుకు అంగీకారం

**న్యూయార్క్, సెప్టెంబరు 26:** ప్రపంచంలోనే అతిపెద్ద ఈకామర్స్ సంస్థ. తన ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ సేవలపై అమెరికా ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్టీసీ) ఆరోపణలను పరిష్కరించడానికి ఏకంగా రూ.22,178 కోట్లు చెల్లించడానికి అంగీకరించింది. ఈ సెటిల్‌మెంట్‌లో ఒక బిలియన్ డాలర్లు జరిమానాగా, 1.5 బిలియన్ డాలర్లు కస్టమర్లకు రీఫండ్‌ల రూపంలో చెల్లించబడుతుంది. కస్టమర్లను తప్పుదారి పట్టించే విధంగా ప్రైమ్ సబ్‌స్క్రి ప్షన్‌లలో చేర్చడం, ఆ తర్వాత వాటిని రద్దు చేయడంలో ఇబ్బందులు వస్తున్నాయని అనేక మంది ఎఫ్టీసీకి ఫిర్యాదు చేశారు. ఎఫ్టీసీ యాంటీట్రస్ట్, కన్స్యూమర్ ప్రొటెక్షన్‌ను పర్యవేక్షించే సంస్థ. ఆ క్రమంలో 2023లో అమెజాన్, దాని ముగ్గురు ఎగ్జిక్యూటివ్‌లపై కేసు దాఖలు చేసింది. అమెజాన్ తన కస్టమర్లను 2010లో ఆన్‌లైన్ షాపర్ల రక్షణ కోసం రూపొందించిన చట్టాన్ని ఉల్లంఘించే విధంగా ప్రవర్తించిందని ఎఫ్‌టిసి ఆరోపించింది. ఎఫ్‌టిసి ప్రకారం లక్షలాది కస్టమర్లు తెలియకుండానే ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌లో చేరారు. దీంతోపాటు ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ రద్దు ప్రక్రియ అమె జాన్‌లో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ క్రమంలో కస్టమర్లను రద్దు చేయకుండా నిరోధించేలా, తప్పుదారి పట్టించేలా రూపొందించబడిందని ఎఫ్‌టిసి ఆరో పించింది. ఇది కస్టమర్లను గందరగోళానికి గురిచేస్తుందని తెలిపింది. దీనిపై అమెజాన్ సెటిల్ చేసుకునేందుకు సిద్ధం కాగా, దీనిని ఎఫ్‌టిసి చారిత్రాత్మకంగా అభివర్ణించింది. ఇది 10 సంవత్సరాల పాటు అమల్లో ఉంటుం దని తెలిపింది. దీంతోపాటు అమెజాన్‌కు చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు, నీల్ లిండ్‌సే, మీల్ ఘనీ, ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌లకు సంబంధించి మోసపూరిత పద్ధతుల్లో పాల్గొన కుండా నిషేధించబడ్డారు. మూడో ఎగ్జిక్యూటివ్ రస్సెల్ గ్రాండినెట్టి ఈ కేసు నుంచి తప్పించబడ్డారు. దీనిపై అమెజాన్ ప్రతినిధి మార్క్ బ్లాఫ్కిన్ స్పందించారు. అమెజాన్, మా ఎగ్జి క్యూటివ్‌లు ఎల్లప్పుడూ చట్టాన్ని అనుసరించా రని తెలిపారు. కానీ ఈ సెటిల్‌మెంట్ మేము ముందుకు సాగడానికి, కస్టమర్లకు మరింత సేవలు అందించేందుకు అవకాశం ఇస్తుందని తెలిపింది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ధర అమెరికాలో సంవత్సరానికి 139డాలర్లు లేదా నెలకు 15 డాలర్లు. ఈ సెటిల్‌మెంట్‌లో భాగంగా, అమెజాన్ కస్టమర్లకు గరిష్టంగా 51 డాలర్ల వరకు రీఫండ్‌లు అందించబడతాయి. అమెజాన్ తన ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ రద్దు ప్రక్రియను సులభతరం చేసేందుకు కూడా అంగీకరించింది.

### జీఎస్టీ తగ్గింపు తొలిరోజే
## రూ.11 లక్షలకోట్ల డిజిటల్ లావాదేవీలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కేంద్రం జీఎస్టీ రేట్లను తగ్గించిన కొత్త రేట్లు ఈనెల 22 నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో వినియోగదారుల్లో ఉత్సాహం రెట్టింపైంది. పలు వస్తువుల రేట్లు తగ్గడంతో పాటుగా నవరాత్రుల సందర్భంగా పలు సంస్థలు భారీ ఆఫర్లు ప్రకటించడంతో తొలి రోజు దేశంలో కొనుగోళ్లు భారీగా జరిగాయి. ఫలితంగా మూడున్నర దశాబ్దాల్లోనే లేనంతగా డిజిటల్ చెల్లింపులు ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో పెరిగాయి. జీఎస్టీ రేట్లు తగ్గిన తొలిరోజైన సెప్టెంబరు 22న ఏకంగా రూ.11 లక్షల కోట్ల విలువైన డిజిటల్ లావాదేవీలు నమోదైనట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ లావాదేవీల్లో అధికభాగం ఆర్‌టిజిఎస్ ద్వారా జరిగినవే కావడం గమనార్హం. ఆర్‌టిజిఎస్ ద్వారా రూ. 8.2 లక్షల కోట్లు, నెఫ్ట్ ద్వారా రూ. 1.6 లక్షల కోట్లు, యూపిఐ ద్వారా రూ. 82,477 కోట్ల చెల్లింపులు జరిగినట్లు ఆర్‌బిఐ గణాంకాలు వెల్లడించాయి. అంతేకాదు డెబిట్, క్రెడిట్ కార్డు చెల్లింపులు కూడా పెరిగాయి. క్రెడిట్ కార్డు చెల్లింపులు 6 రెట్లు పెరిగి రూ.10,411 కోట్లకు, డెబిట్ కార్డు చెల్లింపులు 4 రెట్లు అధికమై రూ.814 కోట్లకు చేరాయి. అంతకుముందు రోజు, అంటే సెప్టెంబరు 21న దేశవ్యాప్తంగా నమోదైన డిజిటల్ చెల్లింపుల విలువ కేవలం రూ.1.1 లక్షల కోట్లుగా మాత్రమే ఉంది. అదే జీఎస్టీ రేట్లు తగ్గింపు అమల్లోకి వచ్చిన ఒక్క రోజులోనే డిజిటల్ లావాదేవీలు ఏకంగా 10 రెట్లు పెరగడం విశేషం. జీఎస్టీ రేట్లు తగ్గింపు తొలిరోజు కార్ల అమ్మకాలు భారీగా జరిగినట్లు మారుతీ, టాటా, హ్యుందాయ్ సంస్థలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక సెప్టెంబరు 23న కూడా రూ.11.19 లక్షల కోట్ల విలువైన డిజిటల్ చెల్లింపులు నమోదయ్యాయి.

## వారాంతంలోను తప్పని నష్టాలు
### సెన్సెక్స్, నిఫ్టీల్లో ఫార్మా సుంకాల ఎఫెక్ట్



**ముంబయి, సెప్టెంబరు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లకు శుక్రవారం నష్టాల సునామీ తప్పలేదు. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, అమెరికా కొన్ని ఫార్మా దిగుమతులపై కొత్తగా సుంకాలు విధించడంతో ఇన్వె స్టర్లు అమ్మకాలు పెరిగాయి. ఫలితంగా సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 733.22 పాయింట్లు పతనమై 80,426.46 వద్ద స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ 236.15 పాయింట్లు నష్టపోయి 24,654.70 వద్ద క్లోజ్ అయింది. ఈ వారం చివరి ట్రేడింగ్ సెషన్‌లో మార్కెట్లు బలహీనంగానే ప్రారంభమయ్యాయి. గత సెషన్ ముగింపు 81,159.68తో పోలిస్తే,సెన్సెక్స్ 80,956.01 వద్ద మొదలైంది. ట్రేడింగ్ సాగేకొద్దీ అమ్మకాల ఒత్తిడి తీవ్రం కావడంతో ఒక దశలో 80,332.41 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయింది. అన్ని రంగాల్లోనూ అమ్మకాలు వెల్లువెత్తడంతో మార్కెట్ కోలుకోలేకపోయింది. ముఖ్యంగా అమెరికా నిర్ణయంతో ఫార్మా రంగం షేర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీ ఫార్మా సూచీ ఏకంగా 470 పాయింట్లు (2.14%) కుదేలైంది. దీనితో పాటు ఐటీ రంగం కూడా భారీగా నష్టపోయింది. నిఫ్టీ ఐటీ సూచీ 846 పాయింట్లు పతనమైంది. అలాగే నిఫ్టీ బ్యాంక్ 1.07 శాతం, నిఫ్టీ ఆటో 1.02 శాతం, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 1 శాతం మేర నష్టపోయాయి. ఆసియా మార్కెట్ల పతనాన్ని ప్రతిబింబిస్తూ భారత మార్కెట్లోనూ నష్టాలఊచకోత జరిగిందని విశ్లేషకులు తెలిపారు. ఫార్మా రంగంపై కొత్త టారిఫ్‌ల దెబ్బకు ఇన్వెస్టర్ల సెంటిమెంట్ తీవ్రంగా దెబ్బతింది. దీంతో ఫార్మా స్టాక్స్ భారీనష్టాల్లోకి జారుకున్నాయని వారు వివరించారు. ప్రపంచ అనిశ్చితినేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తు న్నారని వారు పేర్కొన్నారు. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 2.05%, స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.26%చొప్పున భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ స్టాక్స్‌లో ఎల్అండ్ టీ, టాటా మోటార్స్ మినహా మిగిలిన వన్నీ నష్టాల్లోనేముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టాటాస్టీల్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి షేర్లు ప్రధాన నష్టాల్లో ఉన్నాయి.